

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

జింబాబ్వే సంచలనం

ఆస్ట్రేలియాపై 23 పరుగుల తేడాతో గెలుపు



సంపుటి : 14 | సంచిక : 46 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 14-02-2026 | పేజీలు :12 | వెల :03/-

# ప్రజా పాలన ఫలితమే ఈ విజయం

## -సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, పల్లె వెలుగు

తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

# ఎన్నికల్లో ఓడిపోయామని బాధపడకండి

## -గులాబీలకు ధైర్యం చెప్పిన కేటీఆర్



హైదరాబాద్, ఫిబ్రవరి 13 :

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ వేదికగా కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామని వ్యాఖ్యానించారు. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో మనం ఓడిపోయామని బాధపడొద్దని గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్నవాళ్లు చరిత్రలో కలిశారని కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు బాగా పనిచేశారని కేటీఆర్ ప్రశంసించారు. 117 స్థానాల్లో మాకు మంచి ఫలితాలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. పలు జిల్లాల్లో అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని విమర్శించారు. సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోటీ చేశామన్న కేటీఆర్.. గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్నవాళ్లు చరిత్రలో కలిశారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకునేందుకే సీపీఐతో కలిసి పోరాడామని చెప్పుకొచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

# ఈసారైనా పూర్తయ్యేనా?

- ఖడ్గవలసలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న అధికారులు
- ఈనెల 25లోగా పూర్తిచేయాలని ఆదేశం
- క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతో వేగవంతం కాని ప్రక్రియ
- ఉల్లాస్ సర్వేదీ అదే తీరు
- జిల్లా అధికారుల అసంతృప్తి

పల్లె వెలుగు

ప్రభుత్వ పథకాలు పక్కతోవ పట్టకుండా ఉండేందుకు చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే గడువును పొడిగించారు. ఈ నెల 25లోగా పూర్తి చేయాలని శుక్రవారం కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.పూర్తయితే కుటుంబాలకు ఫ్యామిలీ కార్డులను అందించనున్నారు. ప్రభుత్వ పథకాలు ఉండేందుకు సమగ్ర కుటుంబ సర్వే గడువును పొడిగించారు. ఈ నెల 25లోగా పూర్తి చేయాలని శుక్రవారం కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇది పూర్తయితే కుటుంబాలకు ఫ్యామిలీ కార్డులను అందించనున్నారు.

# థాంక్యూ సీఎం సార్



శృంగవరపుకోట, ఫిబ్రవరి 13

ఎన్నో ఏళ్లుగా 108 వాహనం ద్వారా పనిచేస్తున్న తమకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీతాలు పెంచడంపై ఈఎంటీ, పైలేట్‌లు హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం ఎస్.కోటలోని 108 వాహనం ముందు థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

# విలీనంపై సందిగ్ధం



మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో నాలుగు గ్రామీణ మండలాల విలీనంపై సందిగ్ధం నెలకొంది. ప్రస్తుతానికి ఆ అవకాశం లేనట్టేనని అధికార వర్గాలు చెబుతున్నాయి. జీవీఎంసీలో నాలుగు గ్రామీణ మండలాలను కలపాలని ఇటీవల సీఎంను కోరిన ఎమ్మెల్యేలు.మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో నాలుగు గ్రామీణ మండలాల విలీనంపై సందిగ్ధం నెలకొంది. ప్రస్తుతానికి ఆ అవకాశం లేనట్టేనని అధికార వర్గాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్రం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. జనగణన పూర్తయ్యేంత వరకూ స్థానిక సంస్థల మౌలిక స్వరూపంలో మార్పులు ఉండరాదని కేంద్రం పేర్కొనడంతో జీవీఎంసీలో నాలుగు గ్రామీణ మండలాలు విలీనానికి తాత్కాలికంగా బ్రేక్ పడిందనే వాదన వినిపిస్తోంది. జిల్లాలో ప్రస్తుతం 11 మండలాలు ఉండగా, అందులో ఏడు పూర్తిగా జీవీఎంసీ పరిధిలోకి వస్తాయి. ఇక మిగిలిన నాలుగింటిలో ఆనందపురం, నాలుగు గ్రామీణ మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలని కూటమి ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. పెందుర్తి, భీమిలి నియోజకవర్గాల్లో సగం జీవీఎంసీలో, మరో సగం గ్రామీణ ప్రాంతంగా ఉండడంతో పాలనాపరమైన ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. ఈ ఏడాది మార్చి 18వ తేదీతో జీవీఎంసీ పాలకవర్గం గడువు ముగుస్తుందని, ఆ తరువాత నాలుగు గ్రామీణ మండలాల్లోని 79 పంచాయతీలను విలీనం చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. అందుకు సీఎం కూడా సూత్రప్రాయంగా అంగీకరించారు.

# రష్యాలో వాట్సాప్‌పై నిషేధం



పల్లె వెలుగు

తమ దేశ చట్టాలను పాటించనందుకు మెటాకు చెందిన వాట్సాప్ సేవలను తమ దేశంలో బ్లాక్ చేసినట్టు రష్యా ప్రభుత్వ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ గురువారం వెల్లడించారు. అంతకుముందు తమ యాప్‌ను నియంత్రించేందుకు రష్యా ప్రభుత్వ అధికారులు ప్రయత్నించారని వాట్సాప్ వెల్లడించింది.రష్యా ప్రభుత్వ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ గురువారం వెల్లడించారు. అంతకుముందు తమ యాప్‌ను నియంత్రించేందుకు రష్యా ప్రభుత్వ అధికారులు ప్రయత్నించారని వాట్సాప్ వెల్లడించింది. తమ మెసేజింగ్ యాప్‌ను అరికట్టడానికి రష్యా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ ప్రకటించిన వెంటనే వాట్సాప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం.

# శంషాబాద్ సైబరాబాద్‌లోనే ఉండాలి

పల్లె వెలుగు

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శంషాబాద్‌ను సైబరాబాద్ పరిధిలోనే ఉండనివ్వాలని ఆ ప్రాంత బీఆర్ఎస్ నాయకలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం శంషాబాద్‌ను హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ.. జీవో నం. 55 తేవడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు శంషాబాద్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుమన్‌రావును కలిసి శంషాబాద్‌ను సైబరాబాద్‌లోనే ఉండనివ్వలని వినతి పత్రం అందజేశారు.

# అమ్మకాల ఒత్తిడిలో ఐటి షేర్లు

**సెన్సెక్స్ 558 పాయింట్ల పతనం**

పల్లె వెలుగు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ నష్టాలతో ముగిశాయి. ముఖ్యంగా ఐటి షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. అమెరికాలో జనవరి నెలకు సంబంధించి అంచనాల కంటే మెరుగైన జాబ్స్ డేటా రావడం భారత మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. ఇప్పట్లో ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించకపోవచ్చన్న అంచనాలు ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. దీనికితోడు ఐటి షేర్లను ఎఐ భయాలు వెంటాడాయి. ఈ నేపథ్యంలో నేడు ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ వంటి షేర్లు భారీ నష్టాలను చవి చూశాయి. నిఫ్టీ ఐటి ఇండెక్స్ దాదాపు 5 శాతం మేర పతనమైంది. బిఎస్‌ఇ సెన్సెక్స్ 558.72 పాయింట్లు నష్టంతో 83,674.92కు పరిమితమయ్యింది. నిఫ్టీ 146.65 పాయింట్ల నష్టంతో 25,807 వద్ద ముగిసింది. ఎస్‌బిఐ షేర్లు లాభపడ్డాయి.

# ఆర్కే బీచ్‌లో మహా శివరాత్రి వేడుకలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 13 పల్లె వెలుగు

జిల్లాలోని 79 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటర్ల జాబితాల తయారీకి అధికారులు సన్నద్ధమయ్యారు. ఏటా మాదిరిగానే ఈ నెల 15న మహా శివరాత్రిని పురస్కరించుకుని టీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్‌లో మహా కుంభాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్టు కాకినాడ భారత యజ్ఞపీఠం ప్రతినిధి, ఉత్సవ నిర్వాహకులు రత్నాల చంద్రశేఖర్ తెలిపారు. సిరిపురంలోని టీఎస్ఆర్ బంగ్లాలో శుక్రవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం భక్తులతో స్వయంగా పవిత్ర జలాలు, పండ్ల రసాలతో శివలింగానికి అభిషేకాన్ని టీఎస్ఆర్ చేయించనున్నట్టు వెల్లడించారు. టీఎస్ఆర్ ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం నిర్వహణ.

# దేవస్థానం తప్పిదం లేదు



పల్లె వెలుగు

'చినవెంకన్ననూ వదల్లేదు' శీర్షికన గురువారం వచ్చిన కథనానికి ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ రాజా ఎస్వీ సుధాకరరావు స్పందించారు. చినవెంకన్న ఆలయ చైర్మన్ సుధాకరరావు స్పష్టీకరణ.'గతంలో ఆలయంలో ప్రభుత్వ ఆమోదం పొందిన కోఆపరేటివ్ డెయిరీలలో (విజయ, సంగం) నెయ్యి మాత్రమే కోటేషన్ పద్ధతిన వినియోగించేవాళ్లం. 2022, ఏప్రిల్ 25న దేవదాయశాఖ, కమిషనర్ కార్యాలయ మెమో ద్వారా ఉత్తర్వులు ఇచ్చారు.

పల్లె వెలుగు

శనివారం 14-02-2026

# శ్రీశైలం శ్రీశ్రీశ్రీ అఖిలభారత కురువంశ నిత్యాన్నదాన

-సత్రానికి 68 సోనా బియ్యం బస్తాలు అందజేత



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 13
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల క్షేత్రం లోని శ్రీశ్రీశ్రీ అఖిలభారత కురువంశ నిత్యాన్నదాన సత్రంలో అన్నదానం కార్యక్రమం నిర్వహణ కోసం "ఎమ్మిగనూరు శ్రీ భీరలింగేశ్వర వెల్ఫేర్ కమిటీ మరియు కురువ సంఘం"ఆధ్వర్యంలో ఈ రోజు 68 సోనా బియ్యం బస్తాలను భక్తిశ్రద్ధలతో అందజేశారు. భక్తుల సహకారంతో వివిధ గ్రామాల నుండి సేకరించిన బియ్యం వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఎమ్మిగనూరు మండలం. చెన్నాపురం 15 బస్తాలుబనవాసి 12 బస్తాలుఎర్రకోట 12 బస్తాలుగోనేండ్ల మండలం కులుమాల 9 బస్తాలుగాజులదిన్నె 10 బస్తాలునందవరం మండలం పల్లె & చిన్న కోత్తిలి 10 బస్తాలు మొత్తం 68 బియ్యం బస్తాలను ఈరోజు బుల్లెరా వాహనం ద్వారా శ్రీశైలానికి తరలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మహా శివరాత్రి రోజున భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, భక్తుల సహకారం వలన ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురవ సంఘం నాయకులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మంచాల సుధాకర్ రెడ్డిని పరామర్శించిన కాటసాని రామభూపాల్ రెడ్డి





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
పాణ్యం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు, 35వ వార్డు వైఎస్ఆర్ సీపీ నాయకులు మంచాల సుధాకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ఆరా తీశారు.ఐఆసుపత్రిలో పరామర్శ: ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ (మెదడు సంబంధిత సమస్య)కు గురైన సుధాకర్ రెడ్డి ప్రస్తుతం కర్నూలు నగరంలోని మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాటసాని రామభూపాల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం: అనంతరం సుధాకర్ రెడ్డికి అందుతున్న వైద్య సేవల గురించి అక్కడి వైద్యులతో కాటసాని చర్చించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, రోగి త్వరగా కోలుకునేలా అత్యాధునికమైన మరియు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. పార్టీ శ్రేణులు మరియు అభిమానులు సుధాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.?

# పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బందితో డి ఎల్ డి ఓ,సమావేశం

దొర్నిపాడు ఫిబ్రవరి 13 పల్లె వెలుగున్యూస్



మండల కేంద్రమైన దొర్నిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపీడీవో సావిత్రి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి అధ్యక్షతన నంద్యాల జిల్లా స్వర్ణ సచివాలయం స్వర్ణ వార్డు అధికారి డి ఎల్ డి వో టి,శివారెడ్డి పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తో రివ్యూ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కుటుంబ సమగ్ర సర్వే,అదే విధంగా ఈ కేవైసీ ,ఎం,బీ,వి, జి,ఎస్ డబ్ల్యూ ఎస్, టాక్స్ నాన్ టాక్స్ పెండింగ్ బిల్లులను ఈ నెల ఆఖరిలోగా పూర్తి చేయాలని వారికి సూచించినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ,డిజిటల్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ప్రజా సమాఖ్య యువజన అధ్యక్షులు ఇస్లావత్ హనుమంతు నాయక్ కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
కూటమి రెండేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు ఘనంగా ప్రకటించినప్పటికీ, అమలులో మాత్రం ఘోర వైఫల్యం కనబడుతోందని విమర్శించారు. ప్రతి సంవత్సరం జనవరి నెల వస్తూ పోతున్నా, సంవత్సరాలు మారుతున్నా, "ఫస్ట్ తారీఖున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం" అని ఇచ్చిన హామీకి మాత్రం దిక్కులేదని ఆక్షేపించారు. రికార్డు చేసి పెట్టుకోండని చెప్పిన మాటకు విలువ లేకుండా పోయిందని అన్నారు. ఉద్యోగాల పేరుతో ఆశ చూపి లక్షలాది నిరుద్యోగుల ఓట్లు సాధించుకుని, రెండో సంవత్సరంలో కూడా జాబ్ క్యాలెండర్ పై మాట మాట్లాడకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడటం సిగ్గుచేటని మండిపడ్డారు. 2025 జనవరి 1 నుంచి క్రమం తప్పని జాబ్ క్యాలెండర్ ఎక్కడ విడుదలైంది? రెండేళ్లలో రెండు జాబ్ క్యాలెండర్లు ఎక్కడ? ఇదిగో అదిగో అంటూ కాలయాపన తప్పా ఉద్యోగాల భర్తీకి సంబంధించి స్పష్టమైన షెడ్యూల్ ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ హామీ జాబ్ క్యాలెండర్ కాదు, అది జోక్ క్యాలెండర్‌గా మారిందని, నిరుద్యోగ యువతను దగా చేసిన దగా క్యాలెండర్‌గా మిగిలిపోయిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగ యువత జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చూస్తున్నారని, ఎంతో మంది తమ ఆస్తులు అమ్ముకుని కోచింగులు తీసుకుంటూ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్నారని తెలిపారు. ఉద్యోగాలు వస్తాయా రావా అనే ఆందోళనలో యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో కలిపి 2 లక్షలకు పైగా ఖాళీలు ఉన్నట్లు అంచనా ఉందని, వెంటనే ఆ 2 లక్షల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన సమగ్ర జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొలువులు ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. రాష్ట్ర నిరుద్యోగుల పక్షాన గిరిజన విద్యార్థి సమాఖ్య (జి వి ఎస్), గిరిజన ప్రజా సమాఖ్య (జి పి ఎస్) తరపున జాబ్ క్యాలెండర్‌ను తక్షణం ప్రకటించాలని



కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# సమన్వయంతో పనిచేసి పార్టీని విజయపథంలో నడిపించాలిఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి

-మాట్లాడుచున్న ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి

పల్లె వెలుగు -ప్యాపిలి
రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో పార్లమెంట్ పార్టీ కమిటీ సభ్యులకు నిర్వహించిన పార్లమెంట్ పార్టీ కమిటీ విధులు-బాధ్యతలు మరియు క్యాడర్ నిర్వహణ నాయకుడి లక్షణాలు అనే అంశాలపై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ



సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బలోపేతానికి బూత్ స్థాయిలో క్రమబద్ధమైన వ్యవస్థ ఉండటం ఎంతో కీలకమని పేర్కొన్నారు. బూత్ మేనేజ్‌మెంట్,ఎన్నికల వ్యూహాల అమలులో కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి




ఇంటికీ చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన గుర్తు చేశారు. నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీకి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు మరియు ఇతర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాజం గుర్తించేలా ఎదగాలి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 13:
సమాజం గుర్తించేలా విద్యార్థులు ఎదగాలని నంద్యాల జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా బిజ్జం వెంకట సుబ్బారెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమాజంలో మనల్ని మనం నిరూపించుకోవాలన్నప్పుడు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నామా లేదా అని ప్రశ్నించుకోవాలన్నారు. తల్లిదండ్రులు గర్వపడే విధంగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. భారతదేశంలో గొప్పగా శక్తివంతమైన నాయకులుగా ఎదిగిన రాజకీయ ప్రముఖులు, అధికారులందరూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారే అని అన్నారు. ఆడపిల్లలు కాలేజీ దశ నుండి వెళ్లిపోయిన తర్వాత, తమకు పెళ్లి చేసి అత్తారింటికి పంపుతారనే భావన చాలా మందిలో ఉంటుందని, దీనితో చాలామంది నిరాశకు గురి అవుతూ



ఉంటారని, మీరు చదువుకున్న చదువు భవిష్యత్తులో మీ పిల్లలకు ఉపయోగపడుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమం కొరకు కోట్ల రూపాయలను ఖర్చు పెడుతూ ఉందని, పాఠశాలలతో పాటు కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారని బిజ్జం చెప్పారు. కళాశాలలో లెక్చరర్లు విద్యార్థులకు విద్యా జ్ఞానాన్ని ప్రసాదిస్తున్నారని, విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి సైతం మంచి గుర్తింపు వచ్చేలా విద్యార్థులు మెలగాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో నంద్యాల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖరప్ప, ఎర్రగుంట్ల ఫిజిక్స్ అధ్యాపకులు బాలచంద్రుడు, సింగవరం,కరిమెద్దల, ఎర్రగుంట్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మధుసూదన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి స్థానిక కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ, మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పలువురు అతిథులను కళాశాల యాజమాన్యం శాలువాలతో సన్మానించారు.

# మహిళల పై జరిగే నేరాలు, నూతన చట్టాల పై అవగాహన





-మహిళల భద్రతే లక్ష్యం

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :
కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా పోలీసుస్టేషన్ ల పరిధులలోని గ్రామాలను సందర్శించారు. మహిళల భద్రత , రక్షణ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థినులకు సైబర్ నేరాలు, శక్తి యాప్, నూతన చట్టాల పై అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లుకు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని వివరించారు.పోలీస్ సేవల గురించి వివరించారు. వాటికి ఏ విధంగా స్పందించాలో తెలియజేశారు.

పల్లె వెలుగు



# దామోదరం సంజీవయ్య 105వ జయంతిని విజయవంతం చేయండి: దళిత జేఏసీ పిలుపు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

అపర మేధావి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి వేడుకలను శనివారం కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు దళిత జేఏసీ జిల్లా చైర్మన్ నాయకల్లు సోమ సుందరం మాదిగ తెలిపారు. ఈ వేడుకల్లో ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కలెక్టరేట్ నుండి భారీ ర్యాలీ జయంతి వేడుకల ఏర్పాట్లపై దళిత జేఏసీ నాయకులు జిల్లా అధికారులతో చర్చించారు. అధికారుల నుండి సానుకూల స్పందన రావడంతో,



రేపు ఉదయం కలెక్టరేట్‌లోని సంజీవయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించనున్నారు. అనంతరం కలెక్టరేట్ నుండి నంద్యాల చెక్ పోస్ట్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సోమ సుందరం వెల్లడించారు. ముఖ్య అతిథులు ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. సంజీవయ్య దళిత జాతి గర్వించదగ్గ నాయకుడని, ఆయన ఆశయాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని వారు పేర్కొన్నారు. పాల్గొన్న నాయకులు ఈ సన్నాహక కార్యక్రమంలో దళిత జేఏసీ నేతలు: జయ కుమార్ (విన్సెంట్) మాదిగ ముప్పసాని సుధాకర్ మాదిగ ఎం. రాజు మాదిగ, ప్రసాద్ మాదిగ సిద్దయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, శ్రీరాములు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పోగు కళావతి ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బండారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాపిలి బాలుర పాఠశాల ఫలితాలపై విద్యాశాఖ ఆగ్రహం 55% ఉత్తీర్ణతపై ఉపాధ్యాయులకు హెచ్చరిక.. డీఈవో

పల్లె వెలుగు ప్యాపిలి

స్థానిక ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలు అత్యంత నిరాశాజనకంగా ఉండటంపై విద్యాశాఖ అధికారులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మండలంలోని ఇతర పాఠశాలలతో పోలిస్తే, ఈ పాఠశాలలో కేవలం 55 శాతం మాత్రమే ఉత్తీర్ణత నమోదు కావడంపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు.(ఉపాధ్యాయులపై సీరియస్ ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల పనితీరుపై అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నప్పటికీ, ఫలితాలు ఇంత తక్కువగా రావడంపై ఉపాధ్యాయులను



మందలించారు. విద్యార్థులపై పర్యవేక్షణ కరువవ్వడం వల్లే ఫలితాలు దెబ్బతిన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం ముగిసేలోపు విద్యార్థుల విద్యా ప్రమాణాల్లో మార్పు రావాలి. కఠిన చర్యలు: ఈ ఏడాది కూడా ఉత్తీర్ణత శాతం పెరగకపోతే, బాధ్యులైన ఉపాధ్యాయులపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక నిఘా: ప్యాపిలి బాలుర పాఠశాల ఫలితాల మెరుగుదలకు సంబంధించి ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. “55 శాతం ఉత్తీర్ణత అనేది ఆమోదయోగ్యం కాదు. ఉపాధ్యాయులు తమ బాధ్యతను గుర్తించి, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలి. నిర్లక్ష్యం వహిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లో మహేశ్వర్ రెడ్డి, వెంకటేష్ నాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 15న నంద్యాలలో సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవం


***ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.***

***బంజారా భోగ్ బందారో సాంప్రదాయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్న బంజారాలు.***

***సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు దినం ప్రకటించాలి.***

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతోత్సవ సందర్భంగా బోగ్ బందారో పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. శు క్రవారం నంద్యాల పట్టణంలోని గోర్ బంజారా సంస్కృతి సేవాలాల్ కమిటీ ఆవరణంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ. బంజారా జాతి పురోగతి సాధించాలంటే సాంప్రదాయ పద్ధతులను ఆధునిక జీవన విధానాన్ని కలగలిపి జీవించాలని




బంజారాలకు మార్గోపదేశం చేసిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఆయన 1739 సంవత్సరాల కిందట జన్మించి ఎన్నో మహిమలు చూపారని చరిత్ర చెబుతోంది అన్నారు. సుగాలి జాతి జాగృతి కోసం ఆరాటపడిన మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొంది ప్రతి తండాలో బంజారాలచే పూజలు అందుకుంటున్న సద్గురు సత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాల సందర్భంగా ప్రతి తండాలో ప్రతి ఇంట్లో ఈ మూడు రోజులు పాటు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేయాలన్నారు. అంగరంగ వైభవంగా 287వ జయంతి వారోత్సవాలను నంద్యాల పట్టణంలోని వెంకటాచలం కాలనీ నందు బంజారా స్థల ఆవరణంలో ఈనెల 15వ తేదీన ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు మొట్టమొదటిసారిగా బంజారా సాధులు, సంతుల చేతుల మీదుగా భోగ్ బందారో పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరై జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పిలుపునిచ్చారు. సేవాగాడ్ లో ఈనెల జరిగే సేవాలాల్ మహారాజ్ జయించోత్సవాలను పురస్కరించుకొని సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా ధర్మ రక్ష సమితి జిల్లా అధ్యక్షుడు చందు నాయక్, గౌరవాధ్యక్షుడు హత్తి నాయక్, అడ్వకేట్ విజయ నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి నాయక్, డాక్టర్ కాంతారావు నాయక్, కోశాధికారి మత్రు నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రపల్లిలో అట్టహాసంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ఊరేగింపు

పల్లె వెలుగు -ప్యాపిలి

ప్యాపిలి మండలం చంద్రపల్లి గ్రామ పొలిమేరలో నూతనంగా వెలసిన శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ఊరేగింపు మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. ప్రముఖుల భాగస్వామ్యం.ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా లక్ష్మీనారాయణ యాదవ్ గ్రామ మాజీ సర్పంచ్ జయసుధ పాల్గొన్నారు. వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి ఆశీస్సులు గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కన్నుల పండుగగా ఊరేగింపు. మంగళవాయిద్యాలు, భజన కీర్తనల మధ్య స్వామివారి విగ్రహ ఊరేగింపు గ్రామంలో అట్టహాసంగా సాగింది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పొలిమేర నుండి ఆలయ ప్రాంగణం వరకు సాగిన ఈ శోభాయాత్రలో యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్ఠాపన మరియు ఊరేగింపు అనంతరం భక్తులకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు మరియు కమిటీ సభ్యులు స్వయంగా పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పల్లకి మోస్తున్న టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్.



# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

వివాహానికి హాజరైన కోట్ల సుజాతమ్మ



పల్లె వెలుగు -డోన్

కర్నూలు నగరంలోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ ఆదివారం ఒక వేడుకకు వేదికైంది. ఆకేపోగు ప్రభాకర్ కుమార్తె వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి డోన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆత్మీయ పలకరింపులు?. కార్యక్రమానికి విచ్చేసిన సుజాతమ్మ ఆకేపోగు ప్రభాకర్ మరియు వారి కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# పుణ్యక్షేత్రం లో విధులకు పంచాయతీ కార్యదర్శులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 13:

మహాశివరాత్రి సందర్భంగా పుణ్యక్షేత్రాలలో విధులు నిర్వహించాలని జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కొద్దిరోజుల క్రితం శ్రీశైలంలో శివ భక్తుల తొక్కిసలాటలో జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా రెండు రోజుల క్రితం అధికారులందరికీ ఆదేశాలు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బండి ఆత్మకూరు మండలంలో పనిచేస్తున్న పలువురు కార్యదర్శులను మహానంది పుణ్యక్షేత్రంలో విధులు నిర్వహించాలని నంద్యాల ఆర్డీఓ ఆదేశాల మేరకు పంచాయతీ డి ఎల్ పి ఓ రాంబాబు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. బండి ఆత్మకూరు ఈవో ఆర్ డి పురుషోత్తంతోపాటు బండి ఆత్మకూరు పార్నపల్లె పెద్దదేవలాపురం జిసి పాలెం బండి ఆత్మకూరు టు సచివాలయాలలో కార్యదర్శులుగా పనిచేస్తున్న అక్బర్, ఇర్ఫాన్, బాలకృష్ణ, సురేష్, సిరి లకు మహానంది పుణ్యక్షేత్రంలో విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం నాటి నుండి 18వ తేదీ వరకు కార్యదర్శులు అందరూ మహానంది పుణ్యక్షేత్రంలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా కలెక్టర్ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు ఎంపీడీవో గాయత్రి, ఇ ఓ ఆర్ డి అన్నం పురుషోత్తం, శుక్రవారం ఓంకారం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత దేవాదాయ శాఖ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

# అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి కట్టుబట్టలతో నిలిచిన బాధిత కుటుంబానికి తమ వంతు సహాయంగా టీడీపీ నాయకురాలు శశికళ కొండారెడ్డి అండగా నిలిచారు. శుక్రవారం రమేష్,లక్ష్మీదేవి దంపతులకు తన వంతు సహాయంగా నిత్యవసరకులు పంపిణీ చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటలక్ష్మి, సచివాలయా సిబ్బంది పాల్గొన్నారు.

# మహానంది దేవస్థానానికి రూ.3.50 లక్షల ఆభరణాలు విరాళం

మహానంది, పల్లె వెలుగు



మహానంది దేవస్థానానికి రూ.3.50 లక్షల ఆభరణాలు విరాళంగా అందజేసినట్లు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు చెందిన సుబ్రమణ్యం, సంధ్యారాణి దంపతులు రాగితో చేసిన పాశంకుశాలు-2, అభయ హస్తాలు-2 బంగారు పూతతో చేయించి భక్తితో అందజేశారన్నారు. ఈ ఆభరణాలను దేవస్థానం అర్చకుడు మణికంఠ శర్మ ద్వారా అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499

శనివారం 14-02-2026

# కోటి 28లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ ఆయుష్మాన్ భవన నిర్మాణాలు



దొర్నిపాడు ఫిబ్రవరి 13 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని చాకరాజు వేముల, గుండుపాపల దొర్నిపాడు, గ్రామాలలో హెల్త్ విలేజ్ భవనాలు అదేవిధంగా ఆయుష్మాన్ భవన నిర్మాణాల కొరకు ప్రభుత్వము మంజూరు చేసిన కోటి 28లక్షల రూపాయలతో భవన నిర్మాణ పనులను చేపట్టినట్లు ఏపీ ఎం,ఎస్,ఐ,డి,సి, ఏఈ రాంప్రసాద్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొర్నిపాడు, చాకరాజు వేముల, గుండుపాపల గ్రామాల్లో నిర్మించే విలేజ్ హెల్త్ క్లినిక్ లకు ఒక్కొక్క భవననిర్మాణానికి 36 లక్షలు చొప్పున ఒక కోటి 8 లక్షలరూపాయల తో అదే విధంగా దొర్నిపాడుప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్మించే ఆయుష్మాన్ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలతో నిర్మాణ పనులను గుత్తేదారు కేదాటి బాలస్వామి చేపట్టినట్లు ఆయన తెలిపారు, నాణ్యతతో భవనాలను నిర్మించాలనిగుత్తేదారు కు సూచించినట్లు ఆయన తెలిపారు, అనంతరం కాంట్రాక్టర్ బాలస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఆమె సహకారంతో భవన నిర్మాణ పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు, అధికారులఆదేశాల మేరకు భవన నిర్మాణాలను నాణ్యతగా నిర్మిస్తానని ఆయన తెలిపారు.

# విద్యుత్ సమస్యలు ఉంటే తెలపండి: ఎస్పీడీసీఎల్



మహానంది, పల్లె వెలుగు

విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో "కరెంటోళ్ల జనబాట" కార్యక్రమం మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామస్థులతో మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యలపై, అధికారులు సిబ్బంది స్పందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కరెంటు వల్ల జన పాట కార్యక్రమం ద్వారా రైతులు విద్యుత్ వినోద్ ధరలు లబ్ధి పొందుతున్నారా లేదా అని ఆరా తీశారు.విద్యుత్ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతి కోసం కృషి



రుద్రవరం. పల్లె వెలుగు :

దళితుల అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని మాల సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్, రాయలసీమ అధ్యక్షుడు నేగల యేసు అన్నారు. శుక్రవారం వారు రుద్రవరం ఎస్సై జయప్పను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎస్సైకి వివరించామన్నారు. ఆయన కూడా దళితుల కు ఎటువంటి అన్యాయం జరిగిన వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి సమస్యలు తెలియజేయాలన్నారు. వాటిని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారని వారు తెలిపారు. ప్రభుత్వం దళితులకు అందవలసిన సంక్షేమ పథకాలు వారికే అందేలాగున చర్యలు తీసుకోవాలన్నారు. దళితులపై దాడులు జరిగితే సహించేది లేదన్నారు.

# నంద్యాలలో ఘనంగా మెస్సీయా రాజ్య సువార్త కూడికలు

-ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని వై.ఎస్.ఆర్ నగర్, కరుణామయ స్కూల్ మెయిన్ రోడ్డు వద్ద మూడు రోజుల పాటు నిర్వహించిన మెస్సీయా రాజ్య సువార్త కూడికలు గురువారం రాత్రితో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ సమాజంలో శాంతి, సమానత్వం నెలకొల్పడానికి ఇలాంటి ఆధ్యాత్మిక సభలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలకు తావులేకుండా అందరూ సోదరభావంతో మెలగాలని, దైవచింతన వల్ల మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గత మూడు రోజులుగా (ఫిబ్రవరి 10, 11, 12) జరిగిన ఈ సువార్త కూడికలకు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డ్యాని , పాల్ జోసఫ్, 38వ వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు, శివ నాగిరెడ్డి, మరాఠీ సూరి, మహేష్ బాబు,జైలాన్, ప్రసాద్ రెడ్డి మరియు ఇతర స్థానిక నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ కోర్టులో ప్రశాంతంగా న్యాయవాదుల సంఘం ఎన్నికలు

ఆళ్లగడ్డ  ప్రతినిధి ఫిబ్రవరి 13 పల్లె వెలుగు

ఆళ్లగడ్డ కోర్టులో రాష్ట్ర న్యాయవాదుల సంఘం ఎన్నికలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 163 మంది న్యాయవాదులు ఉండగా 149 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరాంరెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులలో ఇదేవిధంగా ఎన్నికలు నేడు నిర్వహించడం జరిగిందని ప్రాధాన్యత



క్రమంలో ప్రాధాన్యత క్రమంలో 23 మందిని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల నుండి బ్యాలెట్ బాక్సులు డిటిడిసి కొరియర్ ద్వారా తరలించి వారం రోజుల అనంతరం కౌంటింగ్ చేసి ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని ఆయన వివరించారు. సీనియర్ న్యాయవాది బివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 40 వేల మందికి పైగా న్యాయవాదులు నేడు తమ ఓటు హక్కును వినియోగించడం జరిగిందని వివరించారు. మీడియా సమావేశంలో ఎన్నికల పోలింగ్ అధికారి శివరాంరెడ్డి, షాహినా బేగం, సుబ్బయ్య, బాల గురురెడ్డి, అమర్నాథ్ రెడ్డి, గణేష్, బాబా ఫక్రుద్దీన్, సుదర్శన్ రెడ్డి, జయ చంద్రారెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణం పన్నులతోనే పట్టణాభివృద్ధి

-పట్టణ ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించాలి.
-నంద్యాల మున్సిపల్ రెవెన్యూ అధికారి వెంకటరెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజలు పన్నులు సమయానికి చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని నంద్యాల మున్సిపల్ రెవెన్యూ అధికారి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ రెవిన్యూ అధికారి మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, నీటి కుళాయి పన్నులు పట్టణ ప్రజలు సకాలంలో చెల్లించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. నంద్యాల పట్టణంలో మొత్తం 49.768 అసెస్మెంట్లు ఉండగా, వాటికి రూ.31 కోట్ల 48 లక్షల 26 వేల డిమాండ్ ఉందన్నారు. ఫిబ్రవరి 12వ తేదీ నాటికి రూ.17కోట్ల 11 లక్షల 54 వేలు వసూలు కాగా, ఇంకా రూ.14 కోట్ల 36 లక్షల 72 వేలు బకాయిలుగా ఉన్నాయని తెలిపారు. నీటి పన్నుల విషయంలో పట్టణంలో 32,564 కనెక్షన్లు ఉండగా, రూ.8 కోట్ల 93 లక్షల 66 వేల డిమాండ్ ఉందన్నారు. ఇప్పటివరకు రూ.2 కోట్ల 77 లక్షల 88 వేలు వసూలు కాగా, ఇంకా రూ.6 కోట్ల 14లక్షల 79 వేలు బకాయిలుగా ఉన్నాయని వివరించారు.  పట్టణంలో 3094 ఖాళీ స్థలాలు ఉండగా, వాటికి రూ.1 కోటి 86 లక్షల 11 వేల డిమాండ్ ఉందని, ఇప్పటివరకు రూ.55 లక్షల 93 వేలు మాత్రమే వసూలైందని తెలిపారు. ఇంకా రూ.1 కోటి 30లక్షల 18 వేల వసూలు కావాల్సి ఉందన్నారు. ఇటీవల మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లుగా విక్రమ్, శభరిష్ బాధ్యతలు స్వీకరించారని,  వారి కృషితో మరియు సచివాలయ సిబ్బందితో నంద్యాల పట్టణంలో పన్ను వసూలులో వేగం పెరిగిందని తెలిపారు. ప్రతిరోజూ రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు పన్ను వసూళ్లు



జరుగుతున్నాయని చెప్పారు. పట్టణాభివృద్ధికి పన్నులే కీలకమని, నంద్యాల పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పన్నులు చెల్లించాలని నంద్యాల మున్సిపాలిటీ ఆర్ ఓ వెంకటరెడ్డి కోరారు.

# సంతకం సచివాలయంలో- సేవలు కళాశాలలో

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో .

సంతకం చేసేది మాత్రం సచివాలయంలో! కానీ విధులు నిర్వహించేది మాత్రం ఒక ప్రైవేట్ కళాశాలలో! ఇదెక్కడి విడ్డూరం అబ్బా అంటూ తోటి సచివాలయ ఉద్యోగులు చెవులు కొరుక్కుంటున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే.... నంద్యాల పట్టణంలోని ఒక సచివాలయ ఉద్యోగి  ప్రతిరోజు సచివాలయంలో హాజరు పట్టికలో సంతకం చేస్తూ, పద్మావతి నగర్ లోని ఒక ప్రైవేటు కళాశాలలో పార్ట్ టైం లెక్చరర్ గా పనిచేస్తున్నట్లుగా గుసగుసలు బాహాటముగా వినిపిస్తున్నాయి. సచివాలయ ఉద్యోగిగా పేరుకు మాత్రం పని చేస్తూ ప్రతినెలా జీతం మాత్రం తీసుకుంటున్నారని సమాచారం. తీసుకున్న జీతానికి న్యాయం చేయకుండా ప్రభుత్వ విధులు నిర్వహించకుండా ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్ అవతారం ఎత్తుతున్నాడని బోగట్ట! పట్టణ గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులు వివిధ సర్వేలకు వెళుతున్నామని చెబుతున్నారు. కానీ



కార్యాలయంలో ఒకరు కూడా ఉండకపోవడం చర్చకు దారితీస్తూ ఉంది. కార్యాలయంలో విలువైన వస్తువులు గల్లంతు  అయితే దీనికి బాధ్యత ఎవరు వహిస్తారు అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. సచివాలయాలపై జిల్లా అధికారుల సరియైన పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది కొందరు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. సచివాలయాలలో రెవిన్యూ టౌన్





ప్లానింగ్ సంబంధించిన ఫైల్స్ ను అప్లోడ్ చేయాలంటే జేబు నింపందే పనులు చేయడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సచివాలయంలో ఓ ఉద్యోగి ప్రైవేటు కళాశాలలో పనిచేస్తున్న విషయాన్ని కొందరు మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న, తహసిల్దార్ శ్రీనివాసుల చెవిన పడేశారని సమాచారం. సచివాలయ ఉద్యోగులు  విధులకు పంగనామాలు పెట్టి , నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉంటే అధికారులు ఏం చేస్తున్నారని సామాన్య ప్రజలు చర్చించుకుంటూ ఉండటం కొసమెరుపు.

# రసాయన పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం -రియాక్టర్ పేలడంతో ఘటన..!

పల్లె వెలుగు

చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలో రసాయన పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రియాక్టర్ పేలడంలో మంటలు పెద్ద ఎత్తున ఎగిసి పడుతున్నాయి.  చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలోని బృందావన్ రసాయన పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రియాక్టర్ పేలడంలో మంటలు పెద్ద ఎత్తున ఎగిసి పడుతున్నాయి. పేలుడు శబ్దం విని స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా.. రెండు రియాక్టర్లు పేలినట్టు సమాచారం. కార్మికులు లోపల చిక్కుకున్నురా? ప్రమాద సమయంలో ఎంతమంది లోపల ఉన్నారు? ఆస్తి, ప్రాణ నష్టానికి సంబంధించిన విషయాలు తెలియాల్సి ఉంది.





పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



# కాటసాని శివ నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎద్దుల శివారెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమితులైన కాటసాని శివ నరసింహారెడ్డి వారిని కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ఎద్దుల శివారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఎద్దుల శివారెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం పార్టీ బలోపేతానికి కాటసాని శివ నరసింహారెడ్డి చేస్తున్న కృషిని గుర్తిస్తూ అధిష్టానం ఆయనకు ఈ కీలక బాధ్యత అప్పగించడంపై ఎద్దుల శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో యువజన



విభాగాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దడంలో శివ నరసింహారెడ్డి అనుభవం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాల్గొన్న పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో ఎద్దుల శివారెడ్డి వారితో పాటు నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ పెసరవాయి శ్రీకాంత్ రెడ్డి, నంద్యాల జిల్లా ట్రెజరర్ మద్దూరు సుమంత్ రెడ్డి మరియు గగ్గుటూరు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా కాటసాని శివ నరసింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# గర్జించే సైలెన్సర్లకు పోలీసుల 'చెక్': 15 మోటార్ బైకులు సీజ్









**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలో కర్కశ శబ్దాలు చేస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్న ద్విచక్ర వాహనాలపై కర్నూలు పోలీసులు కొరడా ఝుళిపించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ విభాగం శుక్రవారం నగరంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. వెంకటరమణ కాలనీలో స్పెషల్ డ్రైవ్ కర్నూలు ఎస్డీపీఓ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో, ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీలోని పంప్ హౌస్ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసిన సైలెన్సర్లతో అధిక శబ్దం చేస్తూ వెళ్తున్న వాహనాలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. 15 మందిపై ఎంవీఐ చలాన్లు ఈ తనిఖీల్లో భాగంగా సుమారు 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులకు భారీ జరిమానాలు విధిస్తూ ఎంవీఐ చలాన్లు జారీ చేశారు. ముఖ్యంగా యువత బైక్ సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. అధికారుల హెచ్చరిక: "రోడ్లపై వెళ్లే పాదచారులకు, ముఖ్యంగా వృద్ధులు మరియు రోగులకు ఇబ్బంది కలిగించేలా మోడిఫైడ్ సైలెన్సర్లను ఉపయోగిస్తే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, లైసెన్స్లు రద్దు చేసే దిశగా చర్యలు తీసుకుంటాం" అని పోలీసులు స్పష్టం చేశారు.

# చట్టాలపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి: విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏ.ఎండి. ఇంతియాజ్







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

సామాన్యులకు సైతం చట్టాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో 'వక్ఫ్ లాస్' పుస్తకాన్ని రచించినట్లు విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏ.ఎండి. ఇంతియాజ్ తెలిపారు. కర్నూలు ఓల్డ్ సిటీలోని ఉస్మానియా కళాశాలలో నిర్వహించిన 'వక్ఫ్ లాస్' పుస్తక సమీక్షా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ తన గురువు కృష్ణా రెడ్డిని మరియు ప్రముఖ గాంధేయవాది కల్కూర చంద్రశేఖర్ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాను మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్న సమయంలో అనేక కోర్టు కేసులను పరిశీలించాల్సి వచ్చేదని, ఆ అనుభవంతోనే వక్ఫ్ చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా ఈ పుస్తకాన్ని బాధ్యతగా రూపొందించానని పేర్కొన్నారు. పుస్తక విశేషాలు: సరళమైన భాష: సామాన్యులకు సైతం అర్థమయ్యేలా అత్యంత సరళమైన రీతిలో ఈ పుస్తకాన్ని రచించారు. తాజా సవరణలు: కేంద్ర ప్రభుత్వం 2025లో చేసిన చట్ట సవరణలు, వివిధ కోర్టు తీర్పులను ఇందులో క్లుప్తంగా వివరించారు. 16 అధ్యాయాలు: మొత్తం 16 అధ్యాయాలుగా విభజించి, వక్ఫ్ చట్టంలోని అన్ని కీలక అంశాలను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. ఒక విశ్రాంత ఐఏఎస్ అధికారి సమాజ హితం కోరి, ఎంతో కృషి చేసి ఇలాంటి విజ్ఞానదాయకమైన పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమని ప్రశంసించారు.

# మానుకోట వేడెక్కుతోంది-ఊపిరి బిగపట్టిన ఉత్కంఠ

***కుమార్తెకు పట్టం కట్టడం కోసం పట్టుదలగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రయత్నాలు..***

***తమ చైర్మన్ అభ్యర్థి ఓడిపోవడంతో స్వతంత్రుల్లో ఒకరికి చైర్మన్ పదవి అంటూ కాంగ్రెస్ ఆఫర్***

**మహబూబాబాద్, ఫిబ్రవరి 13 పల్లెవెలుగు**



మహబూబాబాద్ మున్సిపాలిటీలో ప్రధాన ప్రత్యర్థులైన కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు స్పష్టమైన ఆధిక్యత రాకపోవడంతో చైర్మన్ ఎంపికలో స్వతంత్రులు కీలకంగా మారారు. మ్యాజిక్ ఫిగర్ 19 36 కౌన్సిలర్ స్థానాలు ఉన్న మహబూబాబాద్ మున్సిపాలిటీలో మ్యాజిక్ ఫిగర్ 19కి అన్ని పార్టీలు దూరంగానే ఉన్నాయి. దీంతో రాజకీయ వ్యూహ ప్రతివ్యూహాలు ప్రారంభమయ్యాయి. ఎవరు ఎటో తేల్చుకునేందుకు ఇరు ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. కాంగ్రెస్ 13 వార్డుల్లో గెలుపొందగా సిపిఎం మూడు చోట్ల గెలుపొందింది సిపిఎం మద్దతుతో కాంగ్రెస్ బలం 16కి చేరింది. బిఆర్ఎస్ 11 స్థానాల్లో గెలుపొందగా సిపిఐ 03 చోట్ల గెలిచింది, వీరి మద్దతుతో బిఆర్ఎస్ బలం 14 స్థానాలకు చేరింది. బిజేపీ మద్దతు కాంగ్రెస్ కు కాకుండా బిఆర్ఎస్ కు లభించే అవకాశం ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో విజేతలుగా నిలిచిన ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. కాంగ్రెస్ నుండి చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న బాలు చౌహాన్ ఓడిపోవడంతో స్వతంత్రుల్లో ఒకరికి చైర్మన్ పదవి ఇస్తామంటూ అధికార పార్టీ ఆఫర్ చేసినట్లు సమాచారం. అదే సమయంలో బిఆర్ఎస్ కూడా తాము అధికారం దక్కించుకునేందుకు స్వతంత్రులతో భారీ స్థాయిలో మంతనాలు కొనసాగిస్తోంది. కూతురు కోసం...!! మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుమార్తె తేజస్విని 20వ వార్డు నుంచి గెలవడంతో ఆమెను చైర్ పర్సన్ కుర్చీలో కూర్చోబెట్టాలన్న పట్టుదలతో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పావులు కదుపుతున్నారు. అసలే మొండిఘటంగా పేరున్న శంకర్ నాయక్ ఎలా అయితే అలా. ఏమార్గంలో అయితే ఆ..మార్గంలో ఎటువంటి రాజీ లేకుండా, ఏ చిన్న అవకాశాన్ని వదులుకోకుండా శతవిధాలా చక్రంతిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఎక్స్ అఫీషియో ఓట్లు కూడా కీలకమే..! మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఎక్స్ అఫీషియో ఓట్లు ఇరు పార్టీలకు కీలకంగా మారనున్నాయి. అధికార కాంగ్రెస్ కి ఎమ్మెల్యే మురళినాయక్, ఎంపీ బలరాంనాయక్ బలం ఉండగా బిఆర్ఎస్ కు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఓట్లు ఉన్నాయి. ఇరు పార్టీలకు చెరి రెండు ఓట్లు ఉండడం, మహబూబాబాద్, కేసముద్రం రెండు మున్సిపాలిటీల్లోను వీరి ఓట్లే కీలకం కావడంతో అంచనాలు మరింత జటిలంగా మారాయి. కేసముద్రంలో 16 స్థానాలకు గాను చెరి ఎనిమిది స్థానాలను కాంగ్రెస్, బిఆర్ఎస్ గెలుచుకుంది. మహబూబాబాద్ లోనూ హోరాహోరీగా పలితాలు వెలువడ్డాయి. దీంతో చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఈ..నలుగురు ఎవరు ఎక్కడ ఓటు వినియోగించుకుంటారోనన్న డైలమా నెలకొంది. ఎక్స్ అఫీషియో ఓట్లు కూడా తుది ఫలితాన్ని నిర్ణయించే అంశంగా మారే పరిస్థితి లేకపోలేదు. ఏది ఏమైనా ఈనెల 16వ వరకు మహబూబాబాద్ నియోజకవర్గంలో రాజకీయం రగులుతున్న జ్వాలగా సెగలు కక్కుతూనే ఉండవచ్చనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# హుండీ పగిలింది ముక్కున వేలు వేసుకోకండి!

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 13:**



హుండీ పగిలింది. ఏమిటా అని ముక్కున వేలు వేసుకోకండి! హుండీ పగులలేదు గురువారం రాత్రి బండి ఆత్మకూరు చౌడేశ్వరి ఆలయంలో తాళాలు వేసిన హుండీ ని శివ భక్తుల సమక్షంలో పగులగొట్టారు. ఈ సంఘటన గురించి పరిశీలిస్తే. బండి ఆత్మకూరు లోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయ నిర్వహణ విషయంలో కమిటీ నిర్వాహకులు ఆలయ పూజారిల మధ్య గత కొద్ది నెలల కాలం నుండి మనస్పర్థలు ఏర్పడ్డాయి. చాలా కాలం నుండి ఆలయ నిర్వహణ విషయంలో ఎవరూ పూనుకోవడం లేదని గుడి పూజారి చౌడయ్య గతంలో పలుమార్లు ఆరోపించడం జరిగింది. ధూప దీప నైవేద్యాలకు ఎలాంటి సొమ్ము ఇవ్వడం లేదని, 7 నెలల కాలం నుండి తనకు జీతాలు ఇవ్వడం లేదని, కూడా ఆరోపించడం జరిగింది దేవాలయ విషయంలో గుడి పూజారి పెత్తనం చెలాయిస్తున్నాడని విమర్శలు రావడంతో జీతాలు తీసుకునేందుకు పూజారి నిరాకరించారు.ఈ నేపథ్యంలో ఆలయంలో భక్తుల సమర్పించే కానుకలు ఉండి విషయంలో కూడా వివాదం చెలరేగింది.కమిటీ నిర్వాహకులు ఒకరు ఉండికి మూడు తాళాలు వేయడంతో పూజారి చౌడయ్య కూడా మరో మూడు తాళాలు వేయడం గుండి విషయం అప్పట్లో చర్చకు దారి తీసింది. అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను పూజారి చౌడయ్య గత ఏడాది డిసెంబర్ 27 వేల రూపాయల ఆదాయం వచ్చింది. అయితే హుండి విషయం మాత్రం ఎలాంటి కొలిక్కి రాలేదు. హుండి సమస్య పోలీసుల దృష్టికి వెళ్లడంతో సమస్యను పలువురు పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోమని యేసయ్య జగన్మోహన్ గతంలో సూచించడం జరిగింది . ఈ విషయంపై కమిటీ నిర్వాహకుల నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో గురువారం రాత్రి శివ భక్తుల సమక్షంలో ఉండి ని పగలగొట్టారు. హుండీలో దాదాపు 9వేల 506 రూపాయలు ఉన్నట్లుగా లెక్క తేలింది.ప్రస్తుతం గుడి నిర్వహణ ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారిందని పలువురు చర్చించుకుంటూ ఉండటం చర్చనీయాంశంగా మారింది.

# ఉద్యోగాల ఎర-లక్షల్లో వసూలు-కిలాడీ మోసగాడు అరెస్ట్


**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**




అవుట్ సోర్సింగ్, ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న అంతర్ జిల్లా మోసగాడిని కర్నూలు టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. చిత్తూరు జిల్లాకు చెందిన ఊటుపల్లి మహేంద్ర బాబు (38) గతంలో పత్రికల ప్రకటనల విభాగంలో పనిచేసిన అనుభవంతో నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకున్నాడు. కోర్టు ఉద్యోగాల పేరుతో టోకరా. కోర్టుల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి ఒక్కొక్కరి నుంచి రూ. 1 లక్ష నుండి 1.50 లక్షల వరకు వసూలు చేసేవాడు. బాధితులకు నమ్మకం కలిగించేందుకు ఏకంగా నకిలీ నియామక ఉత్తర్వులను సృష్టించి ఇచ్చేవాడు. అనంతపురం జిల్లాకు చెందిన బాబయ్య, నంద్యాల జిల్లాకు చెందిన కందుకూరి శంకర్ నారాయణ గుప్తాలను ఈ తరహాలోనే మోసం చేశాడు. పాత నేరాలు.. కోట్లలో వసూళ్లు నిందితుడు మహేంద్ర బాబుపై గతంలోనూ భారీ చీటింగ్ కేసులు ఉన్నాయి. 2024లో తిరుపతిలో సెల్ టవర్ల మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ పేరుతో రూ. 2 కోట్ల వరకు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్లో ఇతనిపై ఇప్పటికే కేసు నమోదై ఉంది. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. నిరుద్యోగులు మధ్యవర్తులను నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని పోలీసులు హెచ్చరించారు.

# మద్యానికి బానిసై అనారోగ్యంతో మృతి చెందిన తెలుగు శివ

**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 13**



గూడూరు పట్టణంలోని తెలుగు వీధికి చెందిన తెలుగు శివ (32)మద్యానికి బానిసై అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది.మృతుడు తెలుగు శివకు. భార్య మమత.. కూతురు. గీత. 7.కుమారుడు. రిషితు.3. సంతానం ఉన్నారు. మద్యానికి బానిస కావడం వలన అనారోగ్యం కారణంగా. మరణించడం జరిగింది. వారి కుటుంబానికి. ప్రభుత్వం తగు సహాయం చేయాలని తెలుగు వీధి ప్రజ లు కుటుంబ సభ్యులు. కోరుచున్నారు. అలాగే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తెలియజేయాలని.. తెలుగు కొండలయ్య. తెలుగు గంగాధర్. తెలుగు మద్దిలేటి. రాముడు. రేవుల వెంకటేష్. కృష్ణ. మద్దిలేటి రంగడు. కోరడమైనది. మృతుడు శివ తల్లిదండ్రులు .ఉమాపతి. మద్దమ్మ. ప్రభుత్వం నకిలీ మద్యాన్ని అరికట్టాలని అరికట్టకపోతే ఇలాంటివి మరణాలు చాలా జరుగుతాయని పిల్లలు అనాధలవుతారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 13**

ప్రతి రెండవ శనివారం సాధారణమరమ్మతుల్లో భాగంగా 33 కె.వీ కోడుమూరు మరియు 33 కె.వీ బురందొడ్డి ఫీడర్లకు లైను మరమ్మతు లు నిర్వహిస్తుండగా శనివారం నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది.అదే సమయంలో గూడూరు,కోడుమూరు మరియు సి.బెళగల్ మండలాల్లో ఉన్న అన్ని 33/11 కె.వి సబ్ స్టేషన్లలలో మరమత్తులు చేపట్టనుండగా ,విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. పై విషయాన్ని గమనించి రైతులు ,వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించవలసిందిగా కోరుచున్నాము మరియు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరుచున్నాము.

## ఒక్క ఓటు తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

**కల్వకుర్తి ఫిబ్రవరి 13 ప్రతినిధి/రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**



కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఉత్కంఠ భరిత పరిణామం చోటు చేసుకుంది. పదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఏజాస్ కేవలం ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థికి 259 ఓట్లు లభించగా, బిఆర్ఎస్ అభ్యర్థి తాహెర్ కు 258 ఓట్లు వచ్చాయి. మొదటిసారి ఓట్ల లెక్కింపులో ఒక కాంగ్రెస్కు రెండు ఓట్ల ఆధిక్యం కనిపించడంతో అధికారులు రీకౌంటింగ్ నిర్వహించారు. రీకౌంటింగ్ అనంతరం ఒక ఓటు తేడాతో కాంగ్రెస్ విజయం ఖరారు అయింది. ఈ ఫలితం ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంత కీలకమో మరోసారి నిరూపితమైంది. ప్రతి ఓటు ప్రాముఖ్యత, ఓటర్ల చైతన్యం ఎంత కీలకమో ఈ సంఘటనను చూపిస్తున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## కేసముద్రం మున్సిపాలిటీలో 8 వార్డుల్లో బిఆర్ఎస్ విజయం




**కేసముద్రం, ఫిబ్రవరి 13 పల్లె వెలుగు :**

నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల ఫలితాల్లో ప్రతిపక్ష బిఆర్ఎస్ 8 స్థానాలను కైవసం చేసుకుంది. 16 వార్డు స్థానాలు ఉన్న కేసముద్రం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ 8 స్థానాలు గెలుచుకోవడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు స్పష్టమైన ఆధిక్యత రాలేదు. క్యాంపు రాజకీయాలు, ఎక్స్ అఫీషియో ఓట్లతో చైర్మన్ గిరిని దక్కించుకునేందుకు ఇరు పార్టీలు ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని బిఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మహానందిలో స్వామి వార్లకు పట్టు వస్త్రాలు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామివార్లకు అలంకరించుటకు పట్టు వస్త్రాలు భక్తితో అందజేశారు.శుక్రవారం హైదరాబాద్కు చెందిన వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతులు పట్టు వస్త్రాలను ఆలయ ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డికి అందజేశారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా స్వామి అమ్మవార్లకు వస్త్రాలను అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా దాతలను వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ గెలుపు పై ఆశ్చర్యం అవసరం లేదు

**-అభివృద్ధి కోసం అధికార పార్టీకి ప్రజలు పట్టం**
**-పట్టణాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం**
**-బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు**
**-అందోజు శ్రీనివాస్ చారి వెల్లడి**

**ఫిబ్రవరి 13 (పల్లె వెలుగు దినపత్రిక):**

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపొందినంత మాత్రాన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని అభివృద్ధి కోసం అధికార పార్టీకి ప్రజలు ఓట్లు వేశారని అధికారంలో ఉన్నందున ఆ పార్టీకి ఓట్లు వేస్తే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావించి ఓట్లు వేశారని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు అందోజు శ్రీనివాస్ చారిఅన్నారు. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ గెలిచినంత మాత్రాన గొప్పగా ప్రచారం చేసుకోవడం ఆర్భాటం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటివరకు రెండు సంవత్సరాలు గడిచినా కూడా ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం అందించలేదని అదేవిధంగా ఆసరా పెన్షన్ ద్వారా పెన్షన్లు రెట్టింపు చేస్తామని చెప్పి అమలు చేయలేదని అన్నారు. అదేవిధంగా ఆడపిల్ల వివాహానికి తులం బంగారం 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఉచిత ఆరోగ్య పథకాలలో ఒక్క పథకం తప్ప మిగతా పథకాలకు పంగనామా పెట్టిందని ఎద్దేవ చేశారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ పుణ్యం వల్ల రాష్ట్రానికి కేంద్రం వేలాది కోట్ల రూపాయల నిధులను వివిధ సంక్షేమ పథకాలకు అభివృద్ధి పనులకు మంజూరు చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నిర్వీర్యం చేస్తూ నిధులను దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. రేషన్ షాపుల ద్వారా బియ్యం ఎవరు ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అంతేకాక గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే అట్టి నిధుల ద్వారా గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆ విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్న విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పట్టణ మున్సిపాలిటీల అభివృద్ధి విషయంలో సిసి రోడ్లు డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, రోడ్డు వెడల్పు పనులు, వంటి అభివృద్ధి పనులకు బిజెపి ప్రభుత్వం నిధులు ఇస్తున్న సంగతి నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన నిధుల వల్లనే నాగర్ కర్నూల్ పట్టణ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనులకు పట్టణాలకు గ్రామాలకు మంజూరు చేయలేదని తీవ్రంగా ఆరోపించారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతుంటే ఈ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చిన ఈ ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచి సంబరాలు చేసుకోవడం సంతోష పడడం బాధాకరమని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఇప్పటికైనా కాంగ్రెస్



ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పట్టణాలలో గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు ప్రజా సమస్యలను రైతు సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు ఎక్కడ కూడా సంక్షేమం సంక్షోభంలో పడిందని ఎక్కడ కూడా అభివృద్ధి ముందుకు సాగడం లేదని ఒక్క రూపాయి కూడా నిధులు ఈ ప్రభుత్వం మంజూరు చేయలేదని కేవలం భూమి పూజలు శంకుస్థాపనలు చేయడం తప్ప ఎక్కడ ఒక పని కూడా చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు అన్న సంగతి గుర్తు పెట్టుకోవాలి అని అందుకే ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు మూడోసారి ముచ్చటగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని చేసిన విషయం గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. తిరిగి 2029 లో జరిగే ఎన్నికల్లో కూడా కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం తధ్యమని అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటం వదిలిపెట్టి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహానంది క్షేత్రంలో వైభవంగా ప్రారంభమైన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు











**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు, ధ్వజారోహణం ఉత్సవాలను వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, ప్రధాన అర్చకులు అర్జున శర్మ వేద మంత్రాలతో ప్రారంభించారు. ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డిచే గణపతి పూజ,పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణ, చండీశ్వర పూజ, శివసంకల్పం, దీక్షాధారణ, అఖండ స్థాపనం, తిరుమంజన పూజలు నిర్వహించారు. ఆలయంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు వేదపండితులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వార్లను కంకణదారులను చేశారు. సాయంత్రం అంకురారోపణం,అగ్ని ప్రతిష్ఠాపన, కలశ స్థాపనం, వాస్తుపూజ, వాస్తుహోమాలు, నిర్వహించారు. ధ్వజ స్తంభం వద్ద ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల మొదటి రోజు శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లను రావణ వాహనంపై మాడవీదుల్లో ఉత్సవం నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను రావణ వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ ఘనంగా ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు.

# గ్రామవార్డు సచివాలయాల పేర్ల మార్పు బాధాకరం

## పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

**సచివాలయ వ్యవస్థను బలహీనపరుస్తున్న కూటమి ప్రభుత్వ చర్యలపై విమర్శలు**

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 13 పల్లె వెలుగు :**



గ్రామ, వార్డు సచివాలయాల పేర్లను మార్చడం ప్రజాపాలన వ్యవస్థను దెబ్బతీసే చర్యగా మారుతోందని మాజీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ సచివాలయాన్ని “స్వర్ణ గ్రామం”, వార్డు సచివాలయాన్ని “స్వర్ణ వార్డు”గా పేరు మార్చడం ద్వారా సచివాలయ వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో అడుగు ముందుకేశారని విమర్శించారు. గత ప్రభుత్వంలో సచివాలయాల ద్వారా ప్రజలకు అన్ని విధాల పరిపాలన అందుబాటులో ఉండేదని తెలిపారు. 11 నుంచి 13 శాఖలకు చెందిన ఉద్యోగులను ఒకే నోటిఫికేషన్ ద్వారా నియమించి దాదాపు ఒక లక్ష 40 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం, రెండు లక్షల 50 వేల వాలంటీర్లను నియమించడం దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయమని అన్నారు.ప్రస్తుతం సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులను తగ్గించి ఇతర శాఖలకు పంపడం జరుగుతోందని, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, డిజిటల్ గ్రంథాలయాలు, పాల కేంద్రాలు కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జగనన్న ప్రవేశపెట్టిన ప్రజలకు ఉపయోగపడే పథకాల పేర్లను తొలగించడం జరుగుతోందని, నాడునేడు, ఆరోగ్యశ్రీ, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, కాపు నేస్తం వంటి సేవలు నిలిపివేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జగనన్న మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే సచివాలయ వ్యవస్థ మరింత వెలుగొందేదని, భవిష్యత్తులో సచివాలయాల ద్వారానే భూముల నమోదు, బస్సు, రైలు, విమాన టికెట్ల వంటి సేవలు గ్రామ స్థాయిలో అందించే వ్యవస్థ అమలయ్యేదని చెప్పారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం.

# పేద విద్యార్థులకు రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల







**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 13**

ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని ఫంక్షన్ హాల్ నుంచి పద్మశ్రీ మాచాని సోమప్ప సర్కిల్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. థాంక్యూ లోకేష్ అన్న అంటూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల మరియు పట్టణ కమిటీ అధ్యక్షులు, గ్రామ మరియు వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజమైన నాయకత్వానికి ప్రతీక పవన్ కళ్యాణ్ -శీలంశెట్టి లక్ష్మయ్య

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 13**

ప్రస్తుత రాజకీయాల్లో దోచుకుందామాదాచుకుందామా అన్న ఉద్దేశంతో పాలన సాగుతున్న సమయంలో, ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ న్యాయం చేస్తున్న నాయకుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని లక్ష్మయ్య అన్నారు. గత ఎన్నికల్లో ఓటమి ఎదురైనా రాజకీయాల నుంచి తప్పుకోకుండా 2024 ఎన్నికల్లో నిలబడి గెలిచి ప్రజలకు న్యాయం చేస్తున్నారని కొనియాడారు. ఒక వ్యక్తికి న్యాయం చేస్తూ ముందుకు సాగుతున్న నిజాయితీగల నాయకుడు




పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు.నెల్లూరు జిల్లాలో స్కూల్ పిల్లలు (మాకు రోడ్లు వేయండి సారు)అన్న వీడియో పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లగానే తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రతి నాయకుడు ఇదే విధంగా ప్రజా సమస్యలపై స్పందిస్తే, రాష్ట్రంలో గుంతలతో నిండిన రహదారులు మాయమవుతాయని అన్నారు. కావున ఓటర్లు ఇప్పటికైనా గ్రహించి నిజమైన నాయకుడిని గుర్తించి మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్రమంతా జనసేన వైపు చూస్తోందని, రాబోయే రోజుల్లో పేద ప్రజలకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# కిమ్స్ వైద్యుల చాకచక్యం: గర్భిణికి కిడ్నీలో రాయి గర్భం తీసేయాలన్న సలహాను కాదని తల్లి-బిడ్డల ప్రాణాలు కాపాడిన డాక్టర్ మనోజ్ కుమార్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వైద్యశాస్త్రంలో సరైన సమయంలో తీసుకునే సరైన నిర్ణయం పునర్జన్మనిస్తుందని కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు మరోసారి నిరూపించారు. గర్భంతో ఉండి, కిడ్నీలో 4 సెంటీమీటర్ల భారీ రాయి ఉన్న మహిళకు అత్యంత సురక్షితంగా ప్రసవం జరిపించడమే కాకుండా, అనంతరం శస్త్రచికిత్స ద్వారా రాయిని తొలగించి తల్లి-బిడ్డలను కాపాడారు. అసలేం జరిగింది? నగరానికి చెందిన ఒక గర్భిణికి సాధారణ అల్ట్రాసౌండ్ పరీక్షలో కిడ్నీలో 4 సెంటీమీటర్ల పెద్ద రాయి ఉన్నట్లు బయటపడింది. ఆమెకు ఎలాంటి నొప్పి లేదా జ్వరం వంటి లక్షణాలు లేవు. అయితే రాయి పరిమాణం పెద్దదిగా ఉండటంతో, ఇతర ఆసుపత్రులలో పరీక్షించగా.. ప్రాణాపాయం పొంచి ఉందని, గర్భాన్ని తీసివేయడమే మార్గమని సలహా ఇచ్చారు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలోని సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ వై. మనోజ్ కుమార్ ను సంప్రదించారు. వైద్యుల




సాహసోపేత నిర్ణయం: కేసును క్షుణ్ణంగా పరిశీలించిన డాక్టర్ మనోజ్ కుమార్, శాస్త్రీయ ఆధారాలతో ధైర్యం చెప్పారు. లక్షణాలు లేనప్పుడు కిడ్నీ రాయి ఉందన్న కారణంతో గర్భధారణను నిలిపివేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నప్పుడు తక్షణ శస్త్రచికిత్స కంటే, నిరంతర పర్యవేక్షణే ఉత్తమమని నిర్ణయించారు. సురక్షిత ప్రసవం.. ఆపై విజయవంతమైన సర్జరీ: వైద్యుల పర్యవేక్షణలో గర్భధారణ కాలం విజయవంతంగా పూర్తయి, ఆమె ఒక ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చింది. ప్రసవం జరిగిన రెండు నెలల తర్వాత, తల్లి ఆరోగ్యం కుదుటపడ్డాక డాక్టర్ మనోజ్ కుమార్ బృందం పిసిఎన్ఎల్ అనే అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ ఎండోస్కోపిక్ పద్ధతిలో శస్త్రచికిత్స నిర్వహించారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా 4 సెంటీమీటర్ల రాయిని పూర్తిగా తొలగించి, రెండు కిడ్నీల పనితీరును కాపాడారు. "ప్రతి వైద్య సమస్యకు తక్షణ శస్త్రచికిత్స ఒక్కటే పరిష్కారం కాదు. కొన్నిసార్లు వేచి చూస్తూ, సరైన సమయంలో నిర్ణయం తీసుకోవడమే రోగికి మేలు చేస్తుంది. ఈ కేసులో తల్లి భద్రత, బిడ్డ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని పనిచేయడం మాకు సంతృప్తినిచ్చింది." డాక్టర్ వై. మనోజ్ కుమార్, సీనియర్ యూరాలజిస్ట్, కిమ్స్ కర్నూలు. సమయోచిత నిర్ణయంతో తల్లికి దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని, బిడ్డకు సురక్షిత భవిష్యత్తును అందించిన కిమ్స్ వైద్య బృందాన్ని పలువురు అభినందిస్తున్నారు.

# విదేశీ స్కాలర్‌షిప్‌లతో సర్కార్ చెలగాటం

**ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)**

ఆలస్యం అమృతం విషం అన్న సూక్తి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు విడుదల చేయడంలో మాత్రం యథార్థం. ముఖ్యంగా విదేశీ విద్యా పథకం కింద దరఖాస్తు చేసుకొని నాటి కేసీఆర్ ప్రభుత్వం నుంచి మంజూరు పత్రాలు పొంది, రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రభుత్వంలో స్కాలర్‌షిప్‌ల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థుల విషయంలో ఇది రూఢీ అయింది. ఆలస్యం అమృతం విషం అన్న సూక్తి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు విడుదల చేయడంలో మాత్రం యథార్థం. ముఖ్యంగా రాజవతీంముం వంబఖ్అశీఅ ఎష్త్రవవవ కింద దరఖాస్తు చేసుకొని నాటి కేసీఆర్ ప్రభుత్వం నుంచి మంజూరు పత్రాలు పొంది, రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రభుత్వంలో స్కాలర్‌షిప్‌ల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థుల విషయంలో ఇది రూఢీ అయింది. అమెరికా తదితర దేశాల్లో ఉన్నత చదువులకు వెళ్లిన విద్యార్థులకు ముఖ్యంగా ట్రంప్ విధానాలు, ఇక్కడ మన ప్రభుత్వం ఉదాసీనతతో అడకత్తెరలో పోకచెక్కల్లా నలిగిపోతున్నారు. గత మూడేండ్లుగా అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసి రెసిషన్ వల్ల ఉద్యోగాలు పొందలేక, మళ్లీ ఇతర కోర్సుల్లో జాయిన్ అవుతూ అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పులు చేస్తున్నారు విదేశీ విద్యాపథకం కింద వెళ్లిన విద్యార్థులు. అక్కడ తిప్పలు పడుతూ నిరాశ నిస్పృహల్లో భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు.



ఉద్యోగాలు లేనందున, నెలవారీ ఖర్చుల కింద ఇక్కడి వారి తల్లిదండ్రులు బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టి, బంధుమిత్రుల వద్ద చేయగలిగినంత అప్పు చేస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. కొండవీటి చాంతాడులా అప్పు పెరిగిపోతుంటే, గత నెల పాలకులు కనికరించి, విద్యార్థులకు మంజూరైన రూ.20 లక్షల్లో పాతిక భాగం అంటే ఐదు నుంచి ఏడు లక్షల వరకు వారి ఖాతాల్లో జమ చేశారు. కానీ ఇవే డబ్బులు రెండేండ్ల కిందటే వేస్తే అప్పు తాలూకు వడ్డీ భారం ఎంతో తగ్గి ఉండేది. రాష్ట్ర సర్కార్ నిధులు జమచేసినా ప్రయోజనం లేకపోయింది. కారణం.. అభ్యర్థులు అమెరికాలో ఉన్నత చదువులకు కేవలం యూనివర్సిటీ ఫీజుకే 40 నుంచి 60 లక్షల వరకు ఆయా బ్యాంకుల నుంచి రుణం తీసుకొన్నారు. రెండేండ్ల ఎంఎస్ కోర్సు అయ్యాక వర్క్ పర్మిట్ పొందినప్పటికీ ఉద్యోగాలు లేక అజ్ఞాతవాసం చేస్తున్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం హెచ్-1 బీ వీసాలను ఏకంగా 2027 మార్చి వరకు ఇవ్వరాదని నిషేధించింది. దాంతో విద్యార్థుల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టయింది. ఆ దేశ నిబంధనల ప్రకారం విదేశీ విద్యార్థులు స్టూడెంట్ వీసా మీద ఉండరాదు. ఆర్థికమాంద్యం వల్ల కంపెనీలు ఉద్యోగ ప్రకటనలే చేయడం లేదు. అమెజాన్ వంటి కంపెనీలే భారీ ఎత్తున ఉద్యోగులను తొలగిస్తుండటంతో సర్వత్రా అభద్రతాభావం నెలకొన్నది. విద్యార్థులు ఉద్యోగాలు రాకపోవడంతో మరో కోర్సుల్లో చేరుతున్నారు. దాంతో అప్పు మరింత అధికమవుతుండడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది. కేసీఆర్ సర్కార్ 2023లో విదేశీ విద్యా పథకం కింద అర్హులైన పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 లక్షలు మంజూరు చేసింది. ఆ తర్వాత వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొదటి విడతగా అక్టోబర్ 2025లో ఒక్కొక్క విద్యార్థికి దాదాపు రూ.7 లక్షల చొప్పున అందించడంతో అవి వేడి పెనం మీద నీళ్లు చల్లినట్లయి, బ్యాంకు వడ్డీ చెల్లింపులకే సరిపోయింది. అసలు రుణం సర్పంలా బుసలు కొడుతున్నది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో మిగతా రూ.13 లక్షలను కూడా రెండవ విడతగా అందించి ఆదుకోవాలని విద్యార్థులు అభ్యర్థిస్తున్నారు. ఈ డబ్బులు సకాలంలో ఇస్తే కనీసం బ్యాంకు రుణాలను తీర్చుకోవాలని విద్యార్థులు భావిస్తున్నారు.

# బాలికల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత రక్త పరీక్షలు

## సురేంద్రనగర్ బాలుర పాఠశాలలో ఆరోగ్య శిబిరం



**బద్వేలు ఫిబ్రవరి 13 (పల్లె వెలుగు)**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో 13/2/26 న సురేంద్రనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, సురేంద్రనగర్ వార్డు సచివాలయం పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాల, బద్వేల్‌లో ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ వై. శ్రీనివాసులు ఆధ్వర్యంలో, బెంగళూరు సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సహకారంతో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వై. శ్రీనివాసులు మాట్లాడుతూ, 14 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల బాలికలు మరియు మహిళలకు ఉచితంగా హీమోఫిలియా, సికిల్ సెల్ అనీమియా వంటి రక్త సంబంధిత వ్యాధుల గుర్తింపునకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడుతున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య ఆరోగ్య విద్యాధికారి బి. వెంకయ్య, ఆరోగ్య సహాయకుడు వి. జనార్ధన రావు, పాఠశాల ఇన్‌చార్జి ఏ. రామయ్య, ఉపాధ్యాయులు, బెంగళూరు నుంచి వచ్చిన వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. బాలికలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై రక్త పరీక్షలు చేయించుకున్నారు.

# దోమల నియంత్రణ ప్రజల అందరి బాధ్యత

## -టి. నరసింహా రెడ్డి సబ్ -యూనిట్ ఆఫీసర్


**బద్వేల్ ఫిబ్రవరి 13 (పల్లె వెలుగు)**

దోమల నియంత్రణ ప్రజల అందరి భాద్యత అని, ప్రతి ఒక్కరు దోమతెరలు వాడటం శ్రేయస్కరమని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలో, కొత్తచెరువు గ్రామంలో శు



క్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఇల్లులు తిరిగి బానలు, ఫ్రిజ్జులు, డ్రమ్ములు, టైర్లను పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. కాచి వడగట్టిన నీటిని త్రాగాలని సూచించారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి, వేల రూపాయలు పోగొట్టుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్యలు మాట్లాడుతూ, దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధులు వస్తాయన్నారు. ఏ జబ్బులు వచ్చిన భయపడవలసిన అవసరం లేదన్నారు. నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో ప్రతి ఒక్కరూ వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ వీణ, ఏఎన్ఎం దీపిక, ఆశాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వర్ణ రథాల ఏర్పాటుకు గుజిరి వ్యాపారుల సహకారం కీలకం ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి



**పోరుమామిళ్ల: ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)**

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్వర్ణ రథాలతో స్వచ్ఛందర సహకారం అవుతుందని ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని గుజిరి వ్యాపారులతో ఆయన సమావేశం నిర్వహించారు. స్వర్ణ రథాల ఏర్పాటుకు చేయూతనిస్తుందని చెప్పారు. ప్రస్తుతము మండలానికి ఒకటి వంతున వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల నుంచి వ్యర్థ పదార్థాలను తీసుకొని వాటికి సమాన విలువలో నిత్యవసరాలను అందజేయడమే ముఖ్య ఉద్దేశంగా వీటిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. వీరికి తమ తరపున ప్రత్యేక సహకారం అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో కలసపాడు ఎంపీడీవో మహబూబ్బి, బి కోడూరు ఏవో వరదరాజులు, రంగసముద్రం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
శనివారం 14-02-2026

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన టెన్త్ బ్యాచ్



**వెల్దండ ఫిబ్రవరి 13 ప్రతినిధి/రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):** వెల్దండ మండల పరిధిలోని ఉబ్బలగట్టు తండా గ్రామపంచాయతీ మల్లయ్య గుండు తండాకు చెందిన చిన్ననాటి మిత్రుడు, క్లాస్మేట్ మాజీ డిప్యూటీ సర్పంచ్ గోపాల్ నాయక్ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా శుక్రవారం తన తోటి మిత్రులు అందరూ జమ చేసిన రూ.30 వేల రూపాయలు, అలాగే రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ తన వ్యక్తిగతంగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గోపాల్ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని, అతని కుమార్తె శోభ, కుమారుడు సందీప్ చదువులు పూర్తయ్యే వరకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మృతుని భార్య శారదకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బాణావత్ శంకర్ నాయక్, రామచందర్ నాయక్, గ్రామ యువకులు , నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి కేరాఫ్ కేసీఆర్

**ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)**




తెలంగాణ రాష్ట్ర సాధన భారత రాజకీయ చరిత్రలో ఒక అపూర్వమైన అధ్యాయం. ఆ అధ్యాయానికి కేంద్రబిందువుగా నిలిచిన వ్యక్తి బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. తెలంగాణ కోసం తన జీవితం మొత్తాన్ని అంకితం చేసిన నాయకుడు. దశాబ్దాల పాటు సాగిన ఆయన. నేతృత్వంలో తెలంగాణ నాయకత్వం ఒక దిశానిర్దేశక శక్తిగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర సాధన భారత రాజకీయ చరిత్రలో ఒక అపూర్వమైన అధ్యాయం. ఆ అధ్యాయానికి కేంద్రబిందువుగా నిలిచిన వ్యక్తి బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. తెలంగాణ కోసం తన జీవితం మొత్తాన్ని అంకితం చేసిన నాయకుడు. దశాబ్దాల పాటు సాగిన ఆయన. నేతృత్వంలో తెలంగాణ నాయకత్వం ఒక దిశానిర్దేశక శక్తిగా నిలిచింది. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, ప్రజల బాధను తన బాధగా మార్చుకునే ఆత్మీయత, లక్ష్యాన్ని సాధించే వరకూ వెనక్కి తగ్గని స్వభావం ఇవన్నీ తెలంగాణ ప్రజల కలను నిజం చేశాయి. ఉద్యమ కాలంలో ఎదురైన అవమానాలు, నిర్బంధాలు, రాజకీయ ఒత్తిళ్లు ఆయన సంకల్పాన్ని మరింత గట్టిపరిచాయి. కేసీఆర్ నాయకత్వాన్ని అర్థం చేసుకోవాలంటే ఆయన రాజకీయ ప్రయాణాన్ని మాత్రమే కాదు, ఆయన ఆలోచనా విధానాన్ని కూడా గమనించాలి. ఆయన రాజకీయాలు అధికారానికి పరిమితం కాలేదు. అవి ఒక భావజాలానికి ప్రతిరూపం. తెలంగాణ అంటే కేవలం ఒక పరిపాలనా యూనిట్ కాదు. అది ప్రత్యేక చరిత్ర, సంస్కృతి, భాష, జీవన విధానం కలిగిన ప్రాంతం. రాష్ట్ర నిర్మాణంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు దీర్ఘకాలిక ప్రభావం కలిగినవే. సాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి, పరిశ్రమల స్థాపన, ఐటీ విస్తరణ తెలంగాణను ఆర్థికంగా నిలబెట్టాయి. రైతుకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం ద్వారా వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఇది దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సామాజిక రంగంలో కూడా కేసీఆర్ పాలన ప్రత్యేక ముద్ర వేసింది. బడుగు, బలహీన వర్గాలకు గౌరవం కల్పించేలా పథకాల రూపకల్పన చేశారు. పెన్షన్ల పెంపు, దళిత బంధు వంటి వినూత్న ఆలోచనలు సామాజిక సమానత్వంపై కేసీఆర్ నిబద్ధతను చూపిస్తాయి. విద్య, వైద్య రంగాల్లో తీసుకున్న చర్యలు, గురుకులాల విస్తరణతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారు. కంటి వెలుగు, ఆరోగ్యశ్రీ విస్తరణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిదర్శనం.రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కేసీఆర్ నాయకత్వం ఉద్యమ స్ఫూర్తినే కొనసాగించింది. రైతుబంధు, రైతు బీమా పథకాలు రైతుకు ఆర్థిక భద్రత కల్పించడమే కాకుండా, రైతేరాజు అనే భావనకు ప్రాణం పోశాయి. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటిని అందించి, నీరు ఒక మానవ హక్కు అని నిరూపించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించి, సాగును బాగు చేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు సమాజంలోని అట్టడుగు వర్గాల జీవితాల్లో గౌరవాన్ని నింపాయి. ఈ పథకాలు కేవలం సంక్షేమమే కాదు, సామాజిక న్యాయానికి ప్రతీకలు. రాష్ట్ర హక్కుల విషయంలో రాజీపడకుండా, తెలంగాణకు రావాల్సిన వాటి కోసం నిలబడిన నాయకత్వం ఆయనది. అధికారానికి లొంగని స్వభావం, ప్రజల తరఫున పోరాడే తత్వం కేసీఆర్‌ది. రాష్ట్ర సాధన నుంచి రాష్ట్ర నిర్మాణం వరకు, ఉద్యమం నుంచి అభివృద్ధి వరకు ప్రతి దశలోనూ కేసీఆర్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. తెలంగాణ చరిత్రలో ఆయన పేరు ఒక వ్యక్తిగా కాదు, ఒక యుగంగా నిలిచిపోతుంది. అందుకే కేసీఆర్ నాయకత్వం ఒక రాజకీయ పదవికి మాత్రమే పరిమితం కాలేదు. కంటి వెలుగు, ఆరోగ్యశ్రీ విస్తరణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిదర్శనం.రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కేసీఆర్ నాయకత్వం ఉద్యమ స్ఫూర్తినే కొనసాగించింది. రైతుబంధు, రైతు బీమా పథకాలు రైతుకు ఆర్థిక భద్రత కల్పించడమే కాకుండా, రైతేరాజు అనే భావనకు ప్రాణం పోశాయి. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటిని అందించి, నీరు ఒక మానవ హక్కు అని నిరూపించారు.ఇది దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సామాజిక రంగంలో కూడా కేసీఆర్ పాలన ప్రత్యేక ముద్ర వేసింది. బడుగు, బలహీన వర్గాలకు గౌరవం కల్పించేలా పథకాల రూపకల్పన చేశారు. అందుకే కేసీఆర్ నాయకత్వం ఒక రాజకీయ పదవికి మాత్రమే పరిమితం కాలేదు. కంటి వెలుగు, ఆరోగ్యశ్రీ విస్తరణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిదర్శనం. అది ఒక కాలాన్ని, ఒక చైతన్యాన్ని, ఒక ఉద్యమాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ భూమిపై తెలంగాణ ఉన్నంతకాలం కేసీఆర్ పేరు చరిత్రలో ఉంటుంది.

# జీహెచ్ఎంసీ విభజన విఫల ప్రయోగమే!

**ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్-జీహెచ్ఎంసీని మూడు భాగాలుగా విభజించాలనే ప్రభుత్వ ప్రతిపాదనను గా ప్రభుత్వం చెప్తున్నది. వంటి పదాలు వినడానికి ఆకర్షణీయంగా ఉంటాయి. కానీ ఆ పదజాలం వెనుక ఉన్న ఆలోచనను జాగ్రత్తగా పరిశీలిస్తే, ఇది నగర స్వరూపాన్ని పూర్తిగా అర్థం చేసుకోకుండానే, సంస్థలను బలోపేతం చేయకుండా బలహీనపరచే దిశలో అడుగు వేయడమే అని స్పష్టమవుతున్నది. జవహర్‌లాల్ నెహ్రూ అన్నట్టు నగరాల్లో చెత్త తొలగింపులో, కాలువల నిర్వహణలో, తాగునీటి సరఫరాలో, రహదారి భద్రతలో ఈ ప్రతిరోజూ కనపడుతున్నది. నగరాన్ని పాలించే సంస్థ బలహీనమైతే ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. నగరం అంటే మ్యాప్ కాదు.. పరస్పర ఆధారిత జీవవ్యవస్థ. నగరాన్ని కేవలం గవర్నమెంట్ ఆర్డర్‌తో మార్చే మ్యాప్‌గా చూడడం మౌలిక పొరపాటు. ఉపాధి కేంద్రాలు, నివాస ప్రాంతాలు, రవాణా మార్గాలు, నీటి సరఫరా, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, పర్యావరణ ప్రవాహాలు పరస్పరం ముడిపడిన సమగ్ర జీవవ్యవస్థే నగరం. జేన్ జేకబ్స్ నగరాలను అని అభివర్ణించారు. సంక్లిష్టత ఉన్నచోట విభజన కాదు, సమగ్రత అవసరం. అని ప్లేటో హెచ్చరించాడు. నగర అధికారాన్ని విభజించడం అంటే ఆ అంతర్గత ఏకత్వాన్ని దెబ్బతీయడమే. 74వ రాజ్యాంగ సవరణతో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు కాకుండా గుర్తింపు పొందాయి. 12వ షెడ్యూల్‌లో పట్టణ ప్రణాళిక, భూవినియోగ నియంత్రణ, తాగునీరు, పారిశుధ్యం, ప్రజారోగ్యం, మురికి వాడల అభివృద్ధి వంటి కీలక బాధ్యతలు వీటికి అప్పగించారు. ప్రజాస్వామ్యాన్ని గ్రామాలు, పట్టణాలకు తీసుకెళ్లడమే 73వ, 74వ సవరణల ఉద్దేశం. ఇదే విషయాన్ని కిషన్‌సింగ్ తోమర్ వర్సెస్ అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (2006) కేసులో సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది. మున్సిపాలిటీలు రాజ్యాంగబద్ధ సంస్థలేనని ధ్రువీకరించింది. జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పోలిక అసంబద్ధం జిల్లాలను విభజిస్తే ఒప్పు.. నగరాలు విభజిస్తే తప్పా? అని కాంగ్రెస్ వర్గాల నుంచి ఓ వాదన వినిపిస్తున్నది. ఈ వాదన రాజ్యాంగపరంగా పూర్తిగా తప్పు. జిల్లా అనేది రాష్ట్ర పరిపాలనా విభాగం. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి. జిల్లాకు రాజ్యాంగంలో స్వయం పాలనా హోదా లేదు. కానీ గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు రాజ్యాంగబద్ధ స్వయం పాలనా ప్రభుత్వాలు. వీటి ఎన్నికలు, పదవీకాలం, అధికారాలు రాజ్యాంగ రక్షణలో ఉన్నాయి. నగరాల గురించి అరిస్టాటిల్ చెప్పినట్టు నగరాన్ని జిల్లాతో పోల్చడం అంటే నగర స్వరూపాన్నే తగ్గించి చూడటం. ఇషర్‌జడ్జ్ అహ్లూవాలియా కమిటీ హెచ్చరిక 2011లో వచ్చిన ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ నివేదిక ఓ విషయాన్ని స్పష్టంగా చెప్పింది: నగర సమస్య పరిమాణంలో కాదు పాలనా నిర్మాణంలో ఉన్నది. విభజనతో పన్నుల ఆధారం తగ్గుతుంది, వృత్తిపరమైన నైపుణ్యం తగ్గుతుంది, అప్పు తీసుకునే సామర్థ్యం తగ్గుతుంది, రాష్ట్రంపై ఆధారపడే పరిస్థితి పెరుగుతుంది. అలెక్సిస్ డి టోక్విల్లే అన్నట్టు ఇలాంటి స్థానిక సంస్థల పై నిర్ణయం తీసుకునేప్పుడు ఎంతో తర్కంతో కూడిన జాగ్రత్త అవసరమని తత్వవేత్తలు అభిప్రాయపడ్డారు. ఢిల్లీ ప్రయోగం: విభజన- వైఫల్యం-ఏకీకరణ 2012లో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఉత్తర, దక్షిణ, తూర్పు భాగాలుగా విభజించారు. విభజన




అనంతరం దక్షిణ ఢిల్లీకి అధిక ఆదాయ ప్రాంతాలు దక్కా యి. ఉత్తర, తూర్పు ఢిల్లీకి తక్కువ ఆదాయ ప్రాంతాలు దక్కాయి. ఇషర్ జడ్జ్ అహ్లూవాలియా కమిటీ అని చెప్పింది. ఢిల్లీ విషయంలో ఇది నిజమైంది. విభజన ఫలితంగా ఢిల్లీ కార్పొరేషన్ సేవలు పతనమయ్యాయి. మ్యాక్స్ వెబర్ అన్నట్టుగా ఈ మాట ఢిల్లీ విషయంలో అతికినట్టు సరిపోయింది. ఆర్థిక అస్థిరత, సమన్వయ లోపం మొదలగు విషయాల కారణంగా 2022లో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ను మళ్లీ ఏకం చేశారు. మెట్రోపాలిటన్ పాలన రాజ్యాంగం ఆర్టికల్ 243 క్లాజ్ ప్రకారం మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీల అవసరాన్ని రాజ్యాంగమే గుర్తించింది. నగర సమస్యలు సమగ్ర ప్రణాళికతోనే పరిష్కారమవుతాయి. విభజనతో సమన్వయం తగ్గుతుంది, పోటీ పెరుగుతుంది. బాధ్యతలు ఒకరిపై ఒకరు నెట్టివేయడం మొదలవుతుంది. జేమ్స్ మ్యాడిసన్ హెచ్చరించినట్టుగా కాదు పెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆర్థిక, పరిపాలనా శక్తి ఉంటుంది. విభజనతో ఆ శక్తి కరుగుతుంది. అని ఇషర్ జడ్జ్ అహ్లూవాలియా కమిటీ హెచ్చరించింది. కొత్త కార్పొరేషన్లు అప్పులపై లేదా రాష్ట్ర ఆర్థిక వనరులపై ఆధారపడవలసి వచ్చే అవకాశం ఎక్కువ.

# కాంగ్రెస్ పాపాలు -చిత్రగుప్తుడి చిట్టాలోంచి

**ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)**

తెలంగాణ, ఆంధ్ర విలీనాన్ని వర్ణిస్తూ జవహర్‌లాల్ ఒక ప్రకటన చేశారు. ఒక అమాయకపు బాలిక (తెలంగాణ)ను, ఒక తుంటరి బాలుడు (ఆంధ్ర)కు ఇచ్చి పెండ్లి చేస్తున్నాం అని. అసలు ఈ వర్ణనలోనే ఒక పెద్ద తప్పు దాగి ఉన్నది. తెలంగాణను అబ్బాయి అనాల్సింది. అమ్మాయి అయితే,మరి వరుడు ఇల్లరికం వచ్చాడా? ఇల్లరికపుటల్లుడు అణిగి, మణిగి ఉండాలి గానీ, అథారిటీ చెయ్యడమేమిటి? తన చుట్టాలందరినీ తీసుకువచ్చి అత్తారిల్లును ఆగం చేయడమేమిటి? వారి ప్రవర్తన వల్ల ఆ పెండ్లి రెండో రోజే పెటాకులైంది. ఇది అమ్మాయి తరఫు పెద్దలందరికీ అర్థమయ్యింది. తెలంగాణ ప్రాజెక్టులకు అవసరమైన నిధుల పంపిణీలో రీజినల్ కమిటీ జోక్యాన్ని తగ్గించటంతో తెలంగాణ ప్రాజెక్టులన్నీ మూలనపడ్డాయి. సగం పూర్తయిన ప్రాజెక్టులు తుంగభద్ర (ఎల్బీసీ), ఎక్స్‌టెన్షన్, భీమా, ఎగువ కృష్ణా, గోదావరి బహుళార్థక సాధక, ఇచ్చంపల్లి, దేవనూరు తదితర ప్రాజెక్టుల సంగతిని వివక్ష పాలన చేసిన కుటిల ఆంధ్రా నాయకులు పట్టించుకోలేదు. ఇది కాంగ్రెస్ చేసిన 16వ తప్పు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం మంజూరైన నిధులన్నీ నాయకుల బ్యాంకు ఖాతాల్లోకి వెళ్లిపోయాయి. తెలంగాణ, ఆంధ్ర మధ్య జరిపించిన పెండ్లి సజావుగా సాగకపోతే విడాకులు తీసుకోవచ్చన్న వెసులుబాటు కూడా ఇచ్చాడు నెహ్రూ. కానీ, జరిగిందేమిటి? ఆ గయ్యాళి మొగుడు నుంచి విడాకులు తీసుకోవటానికి ఆ అమాయకురాలికి 57 ఏండ్ల 7 నెలల 1 రోజు పట్టింది. అతడు వదిలాడు, కానీ అతడి చుట్టాలందరూ ఇంకా ఆ అమాయకపు మహిళను ఏడిపిస్తున్నారు. తిన్నది చాలలేదు వారికి. ఇన్నేండ్లలో వెనుకేసుకున్న సంపదతో సంతృప్తి లేదు వారికి. ఇంకా ఆవిడ ఇంట్లోనే పడి ఉండి మెక్కుతూనే, తమ దాష్టీకం చెల్లాలంటున్నారు. నెహ్రూ చేసిన అసమాన వివాహం మొదటి తప్పు, పొరపాటు! ఇప్పటికీ బాలిక ఇంట్లో బతుకుతూ ఆమె ఇంటికి నిప్పు పెట్టాలనుకునే వారిది రెండో తప్పు. నిజానికి పాపం. ఇక చిట్టాలోని తప్పులు, పాపాలు లెక్కపెడుదాం! నెహ్రూ దాచిన తన భయం మూడో తప్పు. ఐక్యరాజ్య సమితి ఇచ్చిన వెసులుబాటుతో హైదరాబాద్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరణలో లేని అంశమైనా భాషా ప్రాతిపదికపై కన్నడ మాట్లాడే ప్రాంతాలను, మరాఠా మాట్లాడే ప్రాంతాలను హైదరాబాద్ రాష్ట్రం నుంచి విడగొట్టి ఆయా రాష్ట్రాల్లో కలిపారు. దీనికం టే ఘోరం ఏంటంటే ఆంధ్ర ప్రాంతాన్ని తె చ్చి తెలంగాణతో కలిపారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాష అనే అంశమే లేదు. ఒకే సంస్కృతిలో ప్రపంచానికే ఆదర్శంగా, ప్రశాంతంగా బతుకుతున్న సమాజాన్ని విడగొట్టి, పాపం చేసి, సంస్కృతి కలువని ఆంధ్రను కలిపి తెలంగాణకు నెహ్రూ ద్రోహం చేశారు. అది ఐదు దశాబ్దాలు సాగింది. హైదరాబాద్ రాష్ట్రాన్ని, ఆంధ్రను కలిపినప్పుడు ఇచ్చిన రక్షణలు పెద్ద



మనుషుల ఒప్పందం అని రాసుకున్న పత్రాన్ని పార్లమెంటులో పెట్టి అధికారిక ఒప్పందంగా మార్చకపోవడం నెహ్రూ చేసిన ఐదో మహాపాపం. దాంతో అందులో ఉన్న నిబంధనలన్నీ స్వార్థ, అవినీతి ఆంధ్రా రాజకీయ నాయకులు తుంగలో తొక్కారు. 1964 వరకు బతికున్న నెహ్రూ ఇవేవీ పట్టించుకోలేదు. సంతకాల తడి ఆరకముందే ముఖ్యమంత్రి ఆంధ్రావారైతే, తెలంగాణకు ఉపముఖ్యమంత్రి పదవిని స్థానికుడికి ఇవ్వాల్సి వస్తుందని ఆ పోస్టునే రద్దు చేశాడు నీలం సంజీవరెడ్డి. ముందురోజు వరకు తాను ఆంధ్రకు ఉపముఖ్యమంత్రిగా జీతం తీసుకుని, ఆ స్థానాన్ని అవసరం లేని ఆరో వేలుతో పోల్చాడు. దీని గురించి నెహ్రూ పట్టించుకోలేదు. ఇది కాంగ్రెస్ చేసిన ఆరో పాపం. విలీన సమయంలో ఇటు తెలంగాణ ముఖ్యమంత్రి, విద్యావంతుడు బూర్గుల రామకృష్ణారావును, అటు అప్పటి వరకు ఆంధ్ర ముఖ్యమంత్రిగా ఉన్న బెజవాడ గోపాలరెడ్డిని కాకుండా ఉమ్మడి రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం నెహ్రూ చేసిన ఏడో తప్పు. నీలం సంజీవరెడ్డి లాంటి నాయకుడి సంస్కారం గ్రహించలేని తెలివితక్కువ వాడు కాదు నెహ్రూ. ఇది ఆయన చేసిన మహాపాపం! తెలంగాణ మంత్రివర్గంలో సీనియర్ మంత్రి అయిన చెన్నారెడ్డికి.. సమైక్య రాష్ట్రంలో నీలం సంజీవరెడ్డి తన క్యాబినెట్‌లో చోటు కల్పించకుండా, సెటిలర్ అయిన ఆంధ్రా శాసనసభ్యుడు వల్లూరి బసవరాజుకు రెవెన్యూశాఖ మంత్రి పదవి ఇచ్చాడు. తాను చెప్పిన దానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన సంజీవరెడ్డిని కట్టడి చేయడానికి నెహ్రూ ప్రయత్నించలేదు. ఇది కాంగ్రెస్ పార్టీ చేసిన ఎనిమిదో తప్పు. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఇచ్చిన రక్షణలు సక్రమంగా అమలయ్యేటట్టు పరిశీలించటానికి ఏర్పాటు చేసిన తెలంగాణ రీజినల్ కౌన్సిల్‌లో తెలంగాణ పదాన్ని తీసేసి రీజినల్ కమిటీ అని పేరుమార్చి దాని అధికార స్థాయిని తగ్గించారు కుటిల ఆంధ్రా నాయకులు. ఇది కూడా కాంగ్రెస్ కేంద్ర పెద్దలు పట్టించుకోలేదు. ఇది వారి తొమ్మిదో తప్పు. విలీనానికి ముందు ఉమ్మడి రాష్ట్రం పేరు ఆంధ్ర-తెలంగాణ అని ఢిల్లీలో నిర్ణయమైంది. ఒప్పందం మీద సంతకం చేసిన ఆం ధ్రా మోసకారి నాయకులు, హైదరాబాద్‌లో విమానం దిగేటప్పటికి దానిని ఆంధ్రప్రదేశ్ అని మార్చేశారు. ఇంత మోసాన్ని కూడా నె హ్రూ పట్టించుకోలేదు. అది ఆయన, కాం గ్రెస్ పార్టీ చేసిన 10వ తప్పు. పైగా మారిన పేరునే పార్లమెంటులో ఖరారు చేశారు. తెలంగాణ వ్యక్తి ముఖ్యమంత్రి కాని పక్షంలో, తెలంగాణ నేతకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలంటూ చేసుకున్న ఒప్పందాన్ని పార్లమెంటులో ప్రకటించిన రక్షణలో, రాష్ట్రపతి ఉత్తర్వుల్లో చేర్చలేదు. ఇలా నిర్లక్ష్యం చేయటం నెహ్రూ, కాంగ్రెస్ చేసిన 11వ పాపం. దీనిని తనకు అనుకూలంగా మార్చుకోగలిగాడు కుటిల మనస్కుడు నీలం సంజీవరెడ్డి. రీజినల్ కమిటీ ఒప్పందంలో పేర్కొన్నట్టు తెలంగాణ శాసనసభ్యులే కాకుండా మిగతా శాసనసభ్యులెవరైనా ఉండవచ్చని ఆర్డర్‌లో పేర్కొనటంతో తెలంగాణలోని విశాలాంధ్ర సమర్థకులను, తన అనుచరగణాన్ని సంజీవరెడ్డి ముఠాగా మార్చి రీజినల్ కమిటీ సభ్యులను చేశాడు. తెలంగాణకు మద్దతు పలుకకుండా ఆ కమిటీని నిర్వీర్యం చేశాడు. ఇది కూడా నెహ్రూ, కేంద్రం పట్టించుకోలేదు. ఇది వారి 12వ తప్పు. అంత బాహాటంగా, విశృంఖలంగా ఆంధ్రా నాయకులు ప్రవర్తిస్తుంటే, తెలంగాణకు తీరని అన్యాయం చేస్తుంటే, నెహ్రూ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించటం క్షమించరాని పాపం! తెలంగాణ భూములు ఇతర ప్రాంతాలవారు కొనాలంటే రీజినల్ కమిటీ అనుమతి కావాలాన్న ఒప్పందాన్ని ఎన్నడూ పాటించలేదు. ఇక ఆంధ్రావారు విచ్చలవిడిగా ఇక్కడి భూములు చౌకగా కొట్టేయటం ప్రారంభించారు. ముఖ్యమంత్రి, కమిటీలోని ఆయన శిష్యులు దానికి చక్కగా సహకరించారు. ఇది కాంగ్రెస్ పార్టీ 13వ పాపం. ప్రాంతీయ ఉద్యోగాలను తెలంగాణ వారికే ఇవ్వాలన్న పెద్ద మనుషుల ఒప్పందంలోని నిబంధనను పార్లమెంటు రక్షణల్లో చేర్చకుం డా ఆంధ్రానాయకులు జాగ్రత్త పడ్డారు. ఇక ప్రభుత్వ ఉద్యోగాలన్నీ ఆంధ్రా నాయకుల ఆధీనంలోకి వెళ్లిపోయి, ఆంధ్రా నుంచి దిగుమతి చేసిన వారితో ఖాళీలన్నీ నిండాయి. ఇది కాంగ్రెస్ పార్టీ చేసిన 14వ మోసం. పెద్ద మనుషుల ఒప్పందంలో తెలంగాణలో నీటిపారుదల అంశం ముఖ్యమైనది. దానిని పార్లమెంటు ఇచ్చిన రక్షణల్లో లేకుండా కూ డా ఆంధ్రా నాయకులు జాగ్రత్త పడ్డారు. అందుకే సగం పూర్తయిన ప్రాజెక్టులను వా రు నిర్లక్ష్యం చేస్తున్నారని జే చొక్కారావు వం టి నిబద్ధత కలిగిన తెలంగాణ నాయకులు పదేపదే అడిగినా, వారిది అరణ్య రోదనే అ య్యింది. ఇది కాంగ్రెస్ చేసిన 15వ తప్పు. తెలంగాణ ప్రాజెక్టులకు అవసరమైన నిధుల పంపిణీలో రీజినల్ కమిటీ జోక్యాన్ని తగ్గించటంతో తెలంగాణ ప్రాజెక్టులన్నీ మూలనపడ్డాయి. సగం పూర్తయిన ప్రాజెక్టులు తుంగభద్ర (ఎల్బీసీ), ఎక్స్‌టెన్షన్, భీమా, ఎగువ కృష్ణా, గోదావరి బహుళార్థక సాధక, ఇచ్చంపల్లి, దేవనూరు ప్రాజెక్టుల సంగతిని వివక్ష పాలన సాగించిన ఆంధ్రా కుటిల నేతలు పట్టించుకోలేదు. ఇది కాంగ్రెస్ చేసిన 16వ తప్పు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం మంజూరైన నిధులన్నీ నాయకుల బ్యాంకు ఖాతాల్లోకి వెళ్లిపోయాయి.

RNI-APTEL/2012/46499

# శ్రీశైలంలో కన్నులపండువగా మహాశివరాత్రి









**బ్రహ్మోత్సవాలు పుష్పపల్లకిపై దర్శనమిచ్చిన శ్రీస్వామి అమ్మవార్లు వేలాదిగా తరలివచ్చి దర్శించుకున్న భక్తులు**

**పుష్ప పల్లకిలో పాల్గొన్న దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు మెంబర్లు**

పల్లె వెలుగు శ్రీశైలం

నంద్యాల జిల్లా శ్రీశైల మహక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరాలు అంభరాన్నంటాయి శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి అమ్మవారు బ్రహ్మోత్సవాలు ఆరోవరోజు పుష్పపల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి హారతులిచ్చారు విద్యుత్ దీపకాంతుల నడుమ శ్రీశైల పురవీధులలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవానికి తరలుతుండగా ఉత్సవం ముందు కోలాటాలు డమరక నాధాలు పలు రకాల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి ఆలయం ముందు పలు రకాల పుష్పాలతో దేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా తయారుచేసిన పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంలో భక్తులను కనువిందు చేశారు గంగాధర మండపం వద్ద పుష్పపల్లకిలో ఉన్న శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక హారతులిచ్చి అనంతరం అంకాలమ్మ గుడి,నంది మండపం బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు శ్రీస్వామి అమ్మవార్ల గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది గ్రామోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు పుష్పపల్లకిపై ఉన్న శ్రీస్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు శ్రీశైల క్షేత్రమంత శివనామస్మరణతో మారుమ్రోగింది పుష్పపల్లకిసేవలో ముందు కళాకారుల నృత్యాలు, వాయిద్యాలు,కోలాటాలు చెక్కభజనలు,కేరళ చంటి మేళం, కొమ్ము కోయ నృత్యం, ఆలయ చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు దంపతులు,ట్రస్ట్ బోర్డు మెంబర్లు,అధికారులు అర్చకులు,భక్తులు పాల్గొన్నారు..

# స్వరాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవం సాంస్కృతిక పునరుజ్జీవం

ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీవం జరిగింది. వలస పాలకుల పాలనలో బతుకమ్మ నిమజ్జనాలు కూడా కొన్నిసార్లు కష్టతరమైపోయాయి. కానీ స్వపరిపాలనలో జిల్లాల్లో చెరువుల పునరుద్ధరణ, ట్యాంక్‌బండ్‌లో కూడా నిమజ్జనానికి అనుమతి లభించడంతో బతుకమ్మ పండుగ అత్యద్భుతంగా జరిగింది. సాంస్కృతిక పునరుజ్జీవం: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీవం జరిగింది. వలస పాలకుల పాలనలో బతుకమ్మ నిమజ్జనాలు కూడా కొన్నిసార్లు కష్టతరమైపోయాయి. కానీ స్వపరిపాలనలో జిల్లాల్లో చెరువుల పునరుద్ధరణ, ట్యాంక్‌బండ్‌లో కూడా నిమజ్జనానికి అనుమతి లభించడంతో బతుకమ్మ పండుగ అత్యద్భుతంగా జరిగింది. బతుకమ్మ పండుగ, సమ్మక్క-సారలమ్మ జాతరకు ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేయడంతో తెలంగాణ పండుగలు 1956 కంటే ముందు ఉన్నట్టుగా జరుపుకొన్నారు ప్రజలు.ఈ పండుగలకు ఊర్లకు వెళ్లే ప్రజలకు బస్సు టికెట్ రేట్లు పెంచడం తప్ప, ఏమీ చేయలేదు వలస పాలకులు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా వారి పండుగలు నిర్వహించుకున్నారు. మరి విభజన తర్వాత చంద్రబాబు తన మొదటి టర్మ్‌లో కూచిపూడికి ఇస్తానన్న రూ.100 కోట్ల రూపాయలు ఇచ్చారా? ఆ పల్లెటూరికి ఏమైనా మంచి జరిగిందా? ఈ పదేండ్లల్లో తమిళనాడు ప్రభుత్వం లాగా కనీసం వృద్ధులైన కూచిపూడి నాట్యాచార్యులకైనా కనీస పెన్షన్ ఇచ్చారా? వివిధ వర్గాలకు ధన సహాయం: తెలంగాణలో కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగింది. కేసీఆర్ సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జిల్లాలో కంటిచూపు తగ్గిపోయి బాధ పడుతున్న పెద్ద మనుషులను చూసి చలించిపోయారు. తన నియోజకవర్గానికి వచ్చిన నిధులతో ఒక పథకాన్ని రచించి, జిల్లా వాసులందరికీ కంటి పరీక్షలు జరిపించి, అవసరం ఉన్న వాళ్లకు కండ్లజోళ్లు అందించి, శస్త్ర చికిత్సలు కావాల్సిన వారికి చేయించారు. ఆ పథకం మొత్తం జిల్లా వాసులందరికీ ఉచితంగానే లభించింది. ముఖ్యమంత్రి అయ్యాక కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని రాష్ట్రమంతటా విస్తరించారు. దాంతో పేదవారికి చాలా మేలు జరిగింది. ఇటువంటి పథకాన్ని ఏ రాష్ట్రమూ అమలు చేయలేదు. ఢిల్లీని అద్భుతంగా అభివృద్ధి చేసిన కేజ్రీవాల్.. కంటి వెలుగు కార్యక్రమాన్ని మెచ్చుకున్నారు. అలాగే 60 ఏండ్లు దాటిన వారికి 2000 రూపాయల పెన్షన్, రిటైరైన బీడీ కార్మికులకు, భర్తలను కోల్పోయిన ఒంటరి మహిళలకు పెన్షన్లు అందించారు. పేదవారి ఇంట్లో ఆడ పిల్ల పెండ్లికి లక్ష రూపాయల నగదు అందించారు. అది వారిని అప్పుల్లో మునగకుండా కాపాడింది. అంతేకాదు, ఆ పెండ్లి కూతుళ్లు పదో తరగతి చేసి ఉండాలన్న నిబంధన పెట్టడంతో బాల్య వివాహాలు చాలావరకు తగ్గిపోయాయి. ఇటువంటివే కాక హైదరాబాద్‌లో రోడ్ల మీద తిరుగుతూ యాచించుకునే వారి కోసం షెల్టర్లు కట్టి భోజనాలు అందించారు. సిటీల్లో అన్నపూర్ణ క్యాంటీన్లు పెట్టి సామాన్యులకు రూ.5 లకే భోజనం పెట్టారు. అతి సామాన్యుల కోసం అందించే ఇటువంటి పథకాలు ఏ ఇతర రాష్ట్రంలోనూ అమలు కాలేదు. మరి 2014లో తన ఏపీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన ప్రపంచ విజనరీ చంద్రబాబు ఏం చేశారు? వాతావరణ రక్షణ: ఈ రోజున సాంకేతిక, రవాణా సౌలభ్యం పేరుతో నగరాల్లో వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్నది. అవసరానికి మించిన వాహనాలు, నగరాల మధ్యలో పరిశ్రమలు, పెరుగుతున్న జనాభా



అవసరాల కోసం ఇండ్లు, బహుళ అంతస్తుల భవనాలు- నగరాల్ని పూర్తి కాంక్రీటుతో నింపేస్తున్నాయి. వీటి కోసం చెట్లను నిరాటంకంగా కొట్టివేయడంతో గాలి, నీరు కలుషితమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేసీఆర్ హయాంలో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ వంటి బృహత్తర పథకం తీసుకొచ్చారు. అలాగే హరితహారం పథకంలో కోట్లాది మొక్కలు నాటారు. చెట్లు గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను తీసుకొని, ప్రాణవాయువు (ఆక్సిజన్) ను గాలిలోకి విడుదల చేస్తాయని అందరికీ తెలుసు. వాహనాలు, ఇతర పరిశ్రమలు వెలువరించే చెడు గాలిని చెట్లు వెలువరించే ప్రాణవాయువు సంతులన పరుస్తుంది. గాలిలో ప్రాణవాయువు ఎంత ఎక్కువగా ఉంటే మనుషులకు అంత స్వచ్ఛమైన గాలి దొరికి కొన్ని రుగ్మతలను అరికట్టవచ్చు. హరితహారం ఫలితంగా నగరాల్లో వాయు కాలుష్యం తగ్గడమే కాకుండా, అటవీకరణ కూడా పెరిగింది. నిజానికి హైదరాబాద్ రాష్ట్రాన్నిఒక దేశంగా పాలించిన నిజాంలకు ఈవిషయంలో చాలా శ్రద్ధ ఉండేది. 1400వ సంవత్సరంలో పాలన మొదలుపెట్టిన ముస్లిం పాలకులంతా నగరంలో తోటలు విస్తారంగా పెంచడంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు హైదరాబాద్ నగరంలో వినిపించే కొన్ని పేర్లు బషీర్‌బాగ్, కంచన్‌బాగ్, గండిపేట గార్డెన్, పబ్లిక్ గార్డెన్, కిద్వాయ్ గార్డెన్ వంటివి కంటికి ఆహ్లాదంగా కనిపించే, స్వచ్ఛమైన ప్రాణవాయువును ఇచ్చే ప్రాంతాలుగా ఉండేవి. 53 ఏండ్ల విధ్వంస పాలనలో తెలంగాణను అన్ని విధాలుగా నాశనం చేసిన వలస పాలకుల ఏలుబడిలో చాలా తోటలు ఆంధ్రా ప్రాంత నాయకుల పేర్లు సంతరించుకున్నాయి. వాటి చుట్టుపక్కల కాలనీలు పెరిగాయి. తెలంగాణ ప్రాజెక్టులు ఆపేసి, ఈ ప్రాంతాన్ని ధ్వంసం చేసి, ప్రజలను పీడించిన సంజీవరెడ్డి పేరుతో కాలనీ, తెలంగాణ కోసం గొంతెత్తిన వందలాది మంది యువతను కాల్చి చంపిన కాసు బ్రహ్మానందరెడ్డి పేరుతో పార్క్, తెలంగాణ వేరు పడితే హైదరాబాద్‌ను తగులబెడుతానన్న జలగం వెంగళరావు పేరుతో పార్క్ వంటివి తెలంగాణకు ఇంకా అవసరమా? ప్రజలు ఆలోచించాలి. ఈ చరిత్రను పూర్తిగా ఔపోశన పట్టిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తన పదేండ్ల పాలనలో కోట్లాది మొక్కలు నాటించడంతో దేశంలోని ఇతర నగరాల మాదిరిగా హైదరాబాద్ కాలుష్యంతో నిండలేదు. మిగతా రాష్ట్రాల్లోని చాలా నగరాల కంటే హైదరాబాద్ స్వచ్ఛంగానే ఉన్నది. గతంలో 53 ఏండ్ల వలస పాలకుల విధ్వంస పాలనను, 2023 నుంచి సాగుతున్న తెలంగాణ వ్యతిరేకత గల విధ్వంస పాలనను ఇంకా తట్టుకుని నిలబడే ఉన్నది హమారా షెహర్, హైదరాబాద్, తెలంగాణ సొంత నగరం! మరి పొలాలను ధ్వంసం చేసి, రాజధాని కట్టే తెలివిలేక, ఆహార కొరతను సృష్టించే ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఎట్లా ఉన్నది? ఒలింపిక్స్ ఈతల పోటీలు నిర్వహించేందుకు అనువుగా 2 మీటర్ల వరకు నీరు నిలిచి ఉంటున్నది. నిపుణులు, పర్యావరణవేత్తలు, ఆర్థికవేత్తలు, ముఖ్యంగా శివరామకృష్ణ కమిటీ వద్దని చెప్పిన చోటే రాజధాని అంటూ కలల విజనరీ ఎంపిక చేసిన రాజధాని ఆంధ్ర రాష్ట్రానికి ఎప్పటికి సమకూరుతుంది? 1995 నుంచి సుదూర భవిష్యత్తును ఆశ చూపుతూ చంద్రబాబు ప్రకటిస్తున్న విజన్‌లు (విజన్ 2020, విజన్ 2047) నెరవేరుతాయా? అప్పటికి ఈ విజన్‌ల వల్ల నలిగిపోయిన సామాన్య ప్రజల్లో ఎందరు బతికి ఆ ఫలాలు అనుభవిస్తారు? ఆలోచించండి. ప్రతి వర్షాకాలంలోనూ వరదలతో పోటెత్తే కృష్ణానది, కొండవీటివాగు, కోటేళ్లవాగు, ఎర్రవాగు, పాలవాగు మొదలైన వాటి నీటిని ఆపేందుకు అంటూ అనవసర ఖర్చుతో నిర్మిస్తున్న చెక్‌డ్యామ్‌లు ఎప్పటికి పూర్తవుతాయి ఒక అనువుగాని పథకానికి ఖర్చు పెట్టే బదులుగా, పోలవరం పూర్తి చేసి, వ్యవసాయం అభివృద్ధి చేయవచ్చు కదా ఈ దేశంలోనే సీనియర్ మోస్ట్ రాజకీయ నాయకుడు చంద్రబాబు పాలన (2014-2019)ను గమనించిన నరేంద్రమోదీయే అమరావతి పథకాన్ని చంద్రబాబుకు ఏటీఎంఅని వర్ణించాడు. అంతేకాదు స్కిల్ డెవలప్‌మెంట్ వంటి పథకాల్లో కూడాభారీ ఎత్తున అవినీతి జరిగిందన్నవార్తలు వచ్చాయి. జాతీయ హోదానిచ్చి, కేంద్రమే నిర్మిస్తానన్న పోలవరం ప్రాజెక్టు నుంచి వారిని తప్పించి, తన అక్రమ సంపాదన కోసం తనే చేస్తానని పొంకణాలు కొట్టిన చంద్రబాబు ఈ 18 నెలల కాలంలో ఆ ప్రాజెక్టును ఎంతవరకు పట్టించుకున్నాడు? రూ.23 లక్షల కోట్ల నిధులు ఈ ఏడాదిన్నరలోనే వస్తే మరి పథకాలు ఎందుకు పూర్తి కావడంలేదు? ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు గత అనుభవాల నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయి. కాంగ్రెస్ టికెట్‌తో పోటీ చేసి, ఒడిపోయి, 1983లో తన మామ పెట్టిన తెలుగుదేశం పార్టీలో చేరిన చంద్రబాబు, చాలా త్వరగానే తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఎమ్మెల్యేగా మొట్టమొదటిసారి గెలిచిన సొంత తమ్ముడు రామ్మూర్తినాయుడును ఇంట్లో, అప్పటి దాకా ఎన్టీఆర్‌కు వెన్నుదన్నుగా ఉన్న పెద్దల్లుడు వెంకటేశ్వరరావును పార్టీలో నియంత్రిస్తూ, తెరవెనుక నాటకాలు విజయవంతంగా ఆడాడు. మామ ఎన్టీఆర్ రెండో పెండ్లితో కంగుతిని, ఇంక తాత్సారం చేయకుండా త్వరగానే తన సొంత పథకం అమలు చేసి, మామను పదవీచ్యుతుడిని చేశాడు. సొంత అల్లుడి వెన్నుపోటు అమలయ్యే వరకు దాని గురించి తెలియని రామారావు కంగుతిని, తనకు జరిగిన మోసాన్ని ప్రజలకు తెలియజెప్పాలని విజయవాడలో బహిరంగ సభ పెట్టాలని అనుకున్నాడు. బ్యాంకులోని రూ.76 లక్షల పార్టీ ఫండ్ తీసుకుందామని వెళితే అప్పటికే ఆ మేనేజర్ సహాయంతో చంద్రబాబు ఆ ధనాన్ని తన అకౌంట్‌కు మార్చుకున్నాడని తెలిసింది. రామారావుకు అంగబలం, ఆర్థిక బలం లేకుండా చేసిన చంద్రబాబు మోసపూరిత పథకాలు ఎంత విజయవంతంగా పూర్తి చేయగలడో అర్థం చేసుకోవచ్చు.అదే సామాన్య ప్రజలకు సహాయం చేసే పథకాలలో తన తెలివిని వృథాగా వాడడు. పీపీపీ, బంగారు కుటుంబాల వంటి కొత్త విజన్లు తెస్తాడు. అది ఏ విధమైనా దాని నిధులు ఆయన వ్యక్తిగత ఖాతాలోకి, బాధ్యతంతా ప్రజల మీదికి బదిలీ అయిపోతాయి. లేకపోతే దాదాపు 47 ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో కేవలం చంద్రబాబు ఆ ధనాన్ని తన అకౌంట్‌కు మార్చుకున్నాడని తెలిసింది. పదిహేనున్నర ఏండ్లు మాత్రమే నోరు తెరిస్తే సొంత డబ్బా కొట్టుకోవడం, అబద్ధాలు మాట్లడం ఆయన నైజం. అక్రమాలు, అవినీతి- ఇదే ఆయన చేసే పాలనలో నిజం! దీనిని బట్టి ఒక్క విషయం స్పష్టంగా అర్థమవుతున్నది.

# పంచాయతీ కార్యదర్శులకు ఊరట

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 13



మంత్రి సీతక్క చొరవతో అంతర్ జిల్లా డిప్యూటేషన్‌కు అనుమతులు 223 మంది పంచాయతీ కార్యదర్శులకు ఉపశమనం. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన పంచాయతీ కార్యదర్శుల సంఘాలుతెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వంలో జారీ చేసిన జీవో నెం.317 కారణంగా స్థానికత కోల్పోయి దూర ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న 223 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు సంవత్సరాల పాటు అంతర్ జిల్లా డిప్యూటేషన్‌పై నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం వెనుక పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క కీలక పాత్ర పోషించారు. జీవో 317 వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీరియస్‌గా తీసుకున్న మంత్రి సీతక్క, పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేశారు. జీవో 317 వల్ల జరిగిన నష్టాలను సరిదిద్దేందుకు కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం జీవో 190 జారీ చేసింది. ఆ నిర్ణయానికి అనుగుణంగా అంతర్ జిల్లా డిప్యూటేషన్ ప్రక్రియను ప్రారంభించిన తొలి శాఖగా పంచాయతీ రాజ్ శాఖ నిలవడం మంత్రి సీతక్క కృషికి నిదర్శనం. ఖాళీలున్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా డిప్యూటేషన్లకు అనుమతులిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పరిపాలన బలోపేతం చేయడం, సిబ్బందికి న్యాయం చేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను సరిదిద్దుతూ, పారదర్శకంగా, న్యాయబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ నిర్ణయంతో పంచాయతీ కార్యదర్శులకు గణనీయమైన ఉపశమనం లభించడంతో పాటు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలుకానున్నాయి. మంత్రి సీతక్క నాయకత్వంలో పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది సంక్షేమం మరియు గ్రామీణ పరిపాలన బలోపేతానికి కట్టుబడి ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వం, మంత్రి సీతక్కకు సంఘాల ధన్యవాదాలు. ఈ నిర్ణయంపై రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. తమ సమస్యలను సానుకూలంగా పరిగణించి వేగంగా పరిష్కరించిన తెలంగాణ ప్రభుత్వం, మంత్రి సీతక్కకు సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికత కోల్పోయి కుటుంబాలకు దూరంగా పనిచేస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్న పంచాయతీ కార్యదర్శులకు ఈ నిర్ణయం ఎంతో ఊరట కలిగించిందని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకుని న్యాయం చేసిన మంత్రి సీతక్కకు, శాఖ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ చేశారు.

# 'సెంటిమెంట్లకు లొంగితే అభివృద్ధి నిర్వీర్యం'



ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)

గత పదేళ్లుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాజకీయాలకు అతీతంగా అందరికీ అండగా నిలిచి అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి దక్కుతుందని, ప్రజలు సెంటిమెంట్‌కు లొంగితే వార్డుల్లో అభివృద్ధి నిర్వీర్యం అవుతుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమళ్ల అన్నపూర్ణ అన్నారు. గత పదేళ్లుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాజకీయాలకు అతీతంగా అందరికీ అండగా నిలిచి అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి దక్కుతుందని, ప్రజలు సెంటిమెంట్‌కు లొంగితే వార్డుల్లో అభివృద్ధి నిర్వీర్యం అవుతుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమళ్ల అన్నపూర్ణ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 31వ వార్డులో బీఆర్‌ఎస్ అభ్యర్థి మేక భారతి తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. 30వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి గతంలో కౌన్సిలర్‌గా గెలిచి భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ కూడా వదిలేస్తే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆదరించి అండగా నిలిచిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆమె సెంటిమెంట్‌తో ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నించడం హేయనీయమన్నారు. ఎన్నికల సమయంలో కార్చే కన్నీళ్లకు, సెంటిమెంట్‌లకు లొంగితే ప్రజలు ఐదేళ్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ వార్డు సమస్యలను అవగతం చేసుకుని మీకోసం తానున్నా అంటూ వస్తున్న మేక భారతి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థి గతంలో కౌన్సిలర్‌గా గెలిచి భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ కూడా వదిలేస్తే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆదరించి అండగా నిలిచిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ పాలెం సర్పంచ్ ఉప్పల సైదులు, బీఆర్‌ఎస్ సూర్యాపేట మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బడుగుల సైదులు, బొమ్మగాని శ్రీనివాస్, మద్ది శ్రీనివాస్, మద్ది ఉపేందర్ రెడ్డి, ఈదుల శంకరయ్య, అనంతుల వాసుదేవరెడ్డి, కోటమ్మ, విజిత, రేణుక పాల్గొన్నారు.

## తెలంగాణ మున్సిపల్ ఫలితాలు: కాంగ్రెస్ ఆధిక్యం



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (పల్లె వెలుగు):**
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, ఇప్పటివరకు అత్యధిక మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఫలితాల ధోరణి కాంగ్రెస్‌కు అనుకూలంగా కొనసాగుతోంది. పలు జిల్లాల్లో స్పష్టమైన ఆధిక్యం నమోదు అవుతోంది. సంగారెడ్డి జిల్లాలోని రామాయంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక్కడ ఓ వార్డు నుంచి బెజవాడ నాగరాజు 126 ఓట్ల మెజార్టీతో సమీప అభ్యర్థిపై గెలుపొందగా, మరో వార్డు నుంచి ఆయన భార్య లావణ్య 281 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం విశేషం. భార్యాభర్తలు ఒకేసారి రెండు వార్డుల్లో గెలవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు అందిన సమాచారం ప్రకారం కాంగ్రెస్ పార్టీ 48 మున్సిపాలిటీలను కైవసం చేసుకోగా, భారత రాష్ట్ర సమితి 10, ఇతరులు 14 మున్సిపాలిటీల్లో విజయం సాధించారు. పలు ప్రాంతాల్లో లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. వార్డుల పరంగా చూస్తే కాంగ్రెస్ పార్టీ 1,187 వార్డుల్లో ఆధిక్యం సాధించగా, భారత రాష్ట్ర సమితి 638, భారతీయ జనతా పార్టీ 214, ఇతరులు 212 వార్డుల్లో విజయం సాధించారు. రాష్ట్ర రాజకీయాల్లో ఈ ఫలితాలు కీలక మార్పులకు దారితీసే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఉమ్మడి ఖమ్మంలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

*-7 మున్సిపాలిటీలపై హస్తం పాగా*
*-మధిరలో 18 వార్డులతో స్పష్టమైన ఆధిక్యం*
*-కొత్తగూడెం కార్పొరేషన్‌లో హంగ్.. సీపీఐకి బీఆర్ఎస్ మద్దతు*

**ఖమ్మం, ఫిబ్రవరి 13 (పల్లె వెలుగు):**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. జిల్లాలోని అశ్వారావుపేట, ఇల్లెందు, కల్లూరు, మధిర, సత్తుపల్లి, వైరా, ఎదులాపురం మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. అన్ని మున్సిపాలిటీల్లో స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ సత్తాచాటింది. అశ్వారావుపేటలో 22 వార్డులకు గానూ కాంగ్రెస్ 17 వార్డులు గెలుచుకోగా, భారత రాష్ట్ర సమితి 2, భారతీయ జనతా పార్టీ 1, ఇతరులు 2 స్థానాల్లో విజయం సాధించారు. ఇల్లెందులో 24 వార్డుల్లో కాంగ్రెస్ 19 గెలుచుకుని ఆధిపత్యం చాటింది. కల్లూరులో 20 వార్డుల్లో 12 స్థానాలను కాంగ్రెస్ దక్కించుకోగా, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 1 స్థానాల్లో గెలిచారు. ఉప ముఖ్యమంత్రి మల్లూ భట్టి విక్రమార్క నియోజకవర్గమైన మధిరలో కాంగ్రెస్ ఘన విజయాన్ని నమోదు చేసింది. 22 వార్డుల్లో 18 స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. బీఆర్ఎస్ ఒకటి, ఇతరులు మూడు వార్డులు గెలిచారు. వైరా, మధిర, ఎదులాపురం, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల్లో మొత్తం 117 వార్డులకు గానూ 83 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలిటీల్లో 46 వార్డులకు 36 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ఇక కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఆసక్తికర పరిస్థితి నెలకొంది. 60 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో సీపీఐ 24, కాంగ్రెస్ 20, బీఆర్ఎస్ 9, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 5 చోట్ల విజయం సాధించారు. మేయర్ పీఠం కోసం 31 మంది కార్పొరేటర్ల మద్దతు అవసరముండగా, సీపీఐకి మద్దతు ఇస్తామని కేటీఆర్ ప్రకటించారు. దీంతో మేయర్ పదవి సీపీఐ ఖాతాలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద సంబరాలు నిర్వహించి విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు. జిల్లాలో కాంగ్రెస్ పట్టు మరింత బలపడినట్లు ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

## కరీంనగర్‌లో కమల వికాసం -బీజేపీ ఖాతాలో మేయర్ పీఠం

**కరీంనగర్, ఫిబ్రవరి 13**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగుతున్నప్పటికీ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం కమలం వికసించింది. మొత్తం 66 డివిజన్లలో జరిగిన పోటీలో భారతీయ జనతా పార్టీ 33 స్థానాలు గెలుచుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ 12, భారత రాష్ట్ర సమితి 9, ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 7, ఇతరులు 5 స్థానాలకు పరిమితమయ్యారు. మేయర్ పీఠానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 34 కాగా, బీజేపీ 33 స్థానాలతో మెజారిటీకి ఒక్క అడుగు దూరంలో నిలిచింది. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎక్స్‌ఆఫీషియో ఓటు బీజేపీకి కీలకంగా మారింది. ఆ ఓటుతో బీజేపీ బలం 34కు చేరడంతో ఎటువంటి ఇతర పార్టీల మద్దతు అవసరం లేకుండానే మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోవడం గమనార్హం. కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకున్నప్పటికీ బీజేపీ జోరును అడ్డుకోవడంలో విఫలమైంది.

# రాష్ట్రాల హక్కులపై కేంద్రం కబ్జా -రాష్ట్రాలే వేళ్లు

**ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)**
భారతదేశం అనే మహావృక్షానికి రాష్ట్రాలే వేళ్లు. వేళ్లు బలంగా ఉంటేనే వృక్షం వర్ధిల్లుతుంది. కానీ, నేడు ఆ వేళ్లకు అందాల్సిన పోషకాలను కేంద్రం తన గుప్పిట్లోకి తీసుకుంటూ, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని నీరుగారుస్తున్నది. భారతదేశం అనే మహావృక్షానికి రాష్ట్రాలే వేళ్లు. వేళ్లు బలంగా ఉంటేనే వృక్షం వర్ధిల్లుతుంది. కానీ, నేడు ఆ వేళ్లకు అందాల్సిన పోషకాలను కేంద్రం తన గుప్పిట్లోకి తీసుకుంటూ, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని నీరుగారుస్తున్నది. దేశాభివృద్ధిలో ఇంజిన్లుగా పని చేస్తున్న రాష్ట్రాలకు బాసటగా నిలువాల్సిన కేంద్రం.. కన్నతల్లే దయ్యమైనట్టు రాష్ట్రాల వాటాను కబళించాలని చూడటం రాజ్యాంగబద్ధమైన సమాఖ్య స్ఫూర్తికే గొడ్డలిపెట్టు. ఇది కేవలం నిధుల పంపిణీకి సంబంధించిన సాంకేతిక అంశం కాదు; ప్రగతిని కాంక్షించే ప్రతి పౌరుడి ఆత్మగౌరవానికీ సంబంధించిన సమస్య. కేంద్రంలో అధికారంలో కాంగ్రెస్ బీజేపీ ఉన్నా దక్షిణాది రాష్ట్రాల పట్ల అనుసరిస్తున్న వివక్షాపూరిత వైఖరి మాత్రం ఒక్కటే. గడిచిన ఆరు ఆర్థిక సంఘాల కాలపరిమితిని విశ్లేషిస్తే, నాలుగు పర్యాయాలు బీజేపీ ప్రాతినిధ్యం ఉంటే, మరో మూడు పర్యాయాలు కాంగ్రెస్ భాగస్వామ్యం ఉన్నది. అంటే ఢిల్లీ పీఠంపై ఏ జెండా ఉన్నా, దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక మూలాలను దెబ్బతీసి, నిధులను దారి మళ్లించడంలో మాత్రం ఆ రెండు పార్టీలది ఒకే బాట. పార్టీలు మారినా, రాష్ట్రాల హక్కులను హరించి అధికారాన్ని కేంద్రంలో కుప్పబోసుకోవాలనే వారి ఆలోచనా ధోరణిలో ఏమాత్రం మార్పు లేదు. దక్షిణాది రాష్ట్రాలు గడిచిన నాలుగు దశాబ్దాలుగా మానవాభివృద్ధి సూచికల్లో దేశానికే దిక్సూచిగా నిలిచాయి. జనాభా నియంత్రణ, అక్షరాస్యత, ఆరోగ్య రంగాల్లో ఈ రాష్ట్రాలు సాధించిన అద్భుత ప్రగతి నేడు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నది. దేశ జీడీపీలో దాదాపు 30 శాతానికి పైగా వాటాను అందిస్తూ, కేంద్ర ఖజానాకు సింహభాగం ఆదాయాన్ని సమకూరుస్తున్న ఈ రాష్ట్రాల పట్ల కేంద్రం అమానవీయమైన పద్ధతిలో వ్యవహరిస్తున్నది. 11వ ఆర్థిక సంఘం కాలంలో దక్షిణాది రాష్ట్రాల పన్నుల వాటా 21.1 శాతం. అది 15వ ఆర్థిక సంఘం నాటికి 15.8 శాతానికి పడిపోయింది. ఇటీవల 16వ ఆర్థిక సంఘం స్వల్ప సర్దుబాటు, గత దశాబ్దకాలంగా జరిగిన భారీ నష్టాన్ని ఏమాత్రం పూడ్చలేని నామమాత్రపు ఓదార్పు. రాష్ట్రాలకు ఊతమివ్వకుండా నిధుల్లో కోత కోయడం ప్రగతిశీలతకు వేస్తున్న జరిమానా తప్ప మరొకటి కాదు. కేంద్ర ప్రభుత్వం 'సెస్సులు, సర్‌చార్జీల' పేరుతో రాష్ట్రాల రాజ్యాంగబద్ధమైన వాటాను అత్యంత చాకచక్యంగా తప్పిస్తున్నది. పన్నుల ఆదాయంలో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి కానీ, సెస్సుల రూపంలో వసూలు చేసే నిధులను రాష్ట్రాలతో పంచుకోవాల్సిన అవసరం లేదనే రాజ్యాంగ లొసుగును కేంద్రం అస్త్రంగా వాడుకుంటున్నది. ఫలితంగా, రాష్ట్రాలకు పంచాల్సిన నిధుల రాశి క్రమంగా కుంచించుకుపోతున్నది. 'నానాటికి తీసికట్టు నాగంభొట్లు' అన్న చందంగా రాష్ట్రాల అధికారాలు, నిధులు తగ్గిపోతుంటే.. అవి కేవలం సాధారణ పరిపాలనకు మాత్రమే తప్ప, మరే గొప్ప ప్రజాహిత కార్యక్రమం చేపట్టలేని నిస్సహాయతలోకి జారిపోతున్నాయి. కేంద్రం చేసే ఈ లోపాయికారి దోపిడీ వల్ల నిధులు లేక రాష్ట్రాలు విలవిల్లాడుతుంటే, క్షేత్రస్థాయిలో ప్రజల అసంతృప్తికి మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలే మొదటి లక్ష్యం (టార్గెట్)గా మారుతున్నాయి. సామాన్య ప్రజలకు ఈ




సంక్లిష్ట ఆర్థిక సమీకరణాలు అర్థం కావు కనుక కేంద్రం తెలివిగా బాధ్యత నుంచి తప్పించుకుంటున్నది. జాతీయ స్థాయి ఎన్నికలు వచ్చినప్పుడు అసలైన ఆర్థిక సమస్యలు చర్చకు రాకుండా, భావోద్వేగాలను రెచ్చగొట్టి ప్రజల దృష్టిని మళ్లించి ఓట్లు కొల్లగొడుతున్నది. ప్రజల అవసరాలు తీర్చలేని నేరానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ముందు దోషులుగా నిలబడి బలి అయిపోతుంటే, ఆ నిస్సహాయతకు అసలు కారణమైన కేంద్రం మాత్రం తెరచాటున పబ్బం గడుపుకొంటున్నది. కేంద్రం చేస్తున్న ఈ దాడి.. ఇంద్రజిత్తు మేఘాల చాటున దాగి చేసే యుద్ధంలా ఉన్నది. బాణం విడిచిన వాడు కనపడడు కానీ, ఆ బాణం రాష్ట్రాల గుండెలకు తగిలి ప్రాణం పోతున్నది. ఒక ప్రాంతం కష్టపడి సంపాదించి పెడుతున్నా, తమ న్యాయబద్ధమైన వాటాను కేంద్రం కాలరాస్తున్నదన్న భావన బలపడితే, అది దేశ సమగ్రతకు ఏమాత్రం క్షేమకరం కాదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని ఎవరూ కాదనరు, కానీ అది ప్రగతిశీల రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తూ జరగకూడదు. రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడే యాచకులుగా కాకుండా, దేశ నిర్మాణంలో సమాన భాగస్వాములుగా గుర్తింపు పొందినప్పుడే నిజమైన సమాఖ్య వ్యవస్థ వర్ధిల్లుతుంది.

# మాట్లాడితే మూసేస్తం-నిలదీస్తే నోటీసులిస్తం

**ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)**
ఇచ్చట నోటీసులు ఇవ్వబడును.. మాట్లాడితే మొత్తంగా మూసేయబడునుడ అవును మీరు విన్నది నిజమే. నిక్కచ్చిగా మాట్లాడినా.., నిజాలు జనాలకు తెలియజెప్పినా నిర్దాక్షిణ్యంగా మూసేస్తాం.., కాదు కూడదు అని 'తెగిస్తాం.. జనాలకు ఇంకా ఇంకా మద్దతుగా నిలుస్తాం.. వాళ్ల కోసం అలాగే నిలబడుతాం..' అంటే రాత్రికి రాత్రే మా బలగం వస్తుందిడ నిద్రలో ఉన్న మిమ్మల్ని లేపుకుని మరీ తీసుకెళ్తుంది.. అయినా వినకుండా.. అలాగే ప్రవర్తిస్తామంటే పాత కేసులను, అందునా పసలేని వాటిని కూడా మళ్లీ ముందటేస్తాం.. మా పోలీసులకు మళ్లీమళ్లీ పనికల్పించి మిమ్మల్ని బుక్కడు బువ్వకూడా తృప్తిగా తిననివ్వం.. భార్యాపిల్లలతో కలిసి ఉండనివ్వం.. ఇది మా స్టైల్.. ఇదే మా దందాడ.. సంక్షిప్తంగా సర్కార్ తీరుకు మచ్చుతునక. ఆడలేక మద్దెల ఓడో, ఆడలేక మద్దెల దరువో.. ఆడలేక పందిరి కురుచో.. ఏదో వాళ్లకు జనం కట్టబెట్టిన బాధ్యతను ప్రతిపక్షం నిర్వర్తించే పనిలో కంకణబద్ధులై ఉంటే ఈ పాలకపక్షం ఉన్నదే ఏమీ పాలుపోక, ఏం చేయాలో అర్థం గాక నిలువునా కాలిపోవట్టే. చేద్దామంటే ఏం తెలియడం లేదాయె. మాకు తోచిన దందాలతో నెట్టుకొద్దామంటే ఈ ప్రతి పక్షం వారున్నారే కనీసం ఆ వాటాల్లో తలమునకలైన పరిస్థితులను కూడా నిమ్మలంగా చేసుకోనివ్వడం లేదాయె.. మరేం చేయాలనే ఆత్రుతతలో ఆగమాగం కావట్టే. నిను వీడని నీడను నేనూ అన్నట్టుగా మరీ ముఖ్యంగా ఆ ప్రతిపక్షంలోని ఆ ఇద్దరు పెద్దలున్నారే.. ఈ ప్రభుత్వం పసను, పవరున్నా ఏమీ చేయలేని తుస్సును అర్థం చేసుకోరుగాకా.. చేసుకోవడం లేదాయె.. వాళ్లు నిత్యం ప్రజాక్షేత్రంలో జనాలను చైతన్యపరుస్తూ సీఎం అండ్ టీమ్‌కు కంటిమీద కునుకు లేకుండా, చిక్కుల్లో పెడుతున్న తీరు ఏమన్నా బాగుందా. అలాంటోళ్లను నోళ్లు మూయించాలంటే ఏం చేయాలి.. వాళ్లు చెప్పేవన్నీ నిజాలేనాయె.. జనాలకు ఇస్తున్న సమాచారమంతా నగ్నసత్యాలేనాయె. లెక్కలు పక్కాగా, జనాల మెదళ్లకు ఎక్కేలా వండివార్చి తెరపై వివరిస్తున్న వారిని చూస్తే ప్రభుత్వానికి కడుపు మండకుండా ఉండటం ఎలా! అందునా సర్కార్‌లో మాట్లాడే సత్తా ఉన్నోళ్లు ఎవరో వాళ్లకే తెలియదాయె. మరేంజేయంటారు. దీటుగా ఎదుర్కోవాలంటే సబ్జెక్ట్ కావాల్నాయె. తిప్పికొట్టాలంటే నిజాలు మాట్లాడాల్నాయె. అవే లేకపోయేసరికి అబద్ధాలను వల్లెవేస్తే, పదేపదే పలికిస్తూ అనుకూల మీడియాల్లో ఒకటికి వందసార్లు జనం మెదళ్లలో ఎక్కిస్తూ ఏదో షో చేయబోతే అలాంటివీ ఫ్లాప్ కావట్టే. అందుకే ఇక మాట్లాడితే మూసేస్తం.. నిలదీస్తే నోటీసులిస్తం..అదీ కాదంటే మా వోళ్లను ఉసిగొల్పి అరెస్టులతో ఉన్నవి లేనివి కల్పించి కటకటాల్లో వేసేందుకు యత్నిస్తాం అన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరును జనమే అర్థం చేసుకోవాలె. ఏదన్నా అంటే అన్నారంటారూడ అష్టదిగ్గజాల గురించి చెప్పండయ్యా బాబూ అంటేడ ఈ జ్యేష్ఠ దిగ్గజాల గురించి మాట్లాడుతున్నావేంట్రా.. అనుకుంటున్నట్టుంది కదా. అవును.. ఆ దిగ్గజాలు చరిత్రలో లిఖించిబడితే.., వీళ్లేమో చరిత్రను లిఖిస్తున్నామనే భ్రమలో చరిత్రహీనంగా మారుతున్న తీరు ఇది కదా. ఇవ్వాళ నువ్వు మాట్లాడితే నిన్ను మూసేసుడే, రేపు ఇంకెవరైనా ప్రశ్నిస్తే వాళ్లను పాతాళానికి తొక్కుతాం, నాలుక చీరుతాం.. అన్నట్టుగా భయాందోళనకు గురిచేసుడే. ఇది కదా మా పాలన తీరు. చరిత్ర ఏంటి.. లిఖించడం ఏంటీ అంటే.. లేకుంటే ఏంటి సార్‌డ వాటాలేస్తాం.. మూసేస్తాం.. మాటువేసి తేల్చేస్తాం.. లోపలేస్తాం.. ఇదై? స్టైల్. ఏదైతేనేం రాష్ట్రంలో రేవంత్ సర్కార్‌కు అన్వయించుకోవాల్సిన సందర్భమే. ప్రజాపాలన కోసం సమయం వెచ్చించాల్సిన వారు ప్రతిపక్షాలతో పరాచికాల బాపతు ఆటలతో విలువైన సమయాన్ని టైమ్ పాస్ మాదిరిగా మార్చుకున్న తీరు.. ప్రశ్నిస్తే చాలు ఎదురు దాడికి దిగడం, నిలదీస్తే నిలువునా దహిస్తామనేలా విరుచుకుపడటం, జనం కోసం పోరాడుతున్న వారిని నోటికొచ్చిన బూతులు తిట్టడం, చేయాల్సిన పనుల కంటే క్షణికావేశాలకు వెచ్చిస్తున్న తీరే బాధాకరం. అరవై కాదు కదా.. ఆ ఆరు కూడా చెయ్యం.. ఏం చేస్తారో చేసుకోండి.. రెండేండ్లు గడిచే.. ఇంకెన్నాళ్లకు కార్యరూపం మహాశయా.. అన్నపానానికి అస్త్రశస్త్రాలు ప్రయోగించడం.. అన్ని పవర్స్ ఉపయోగించి అడ్డూఅదుపు లేదన్నట్టుగా చెలరేగడం కేవలం సర్కార్‌కే చెల్లుతున్న తీరే హాస్యాస్పదం. చరిత్రలో నిలిచిపోయేలా పాలన సాగించాల్సిన పాలకులు ఎదుటి పక్షం కోసం పోరాటం చేయడానికే వాడుకుంటూ, జనసమస్యలపై కసరత్తు చేయాల్సిన సమయాన్ని ఆ ఇద్దరు ముగ్గురిని రాచిరంపాన పెట్టడానికే అన్నట్టు సాగిస్తున్న తీరే కడు విచిత్రం. ప్రతిపక్షం అంటేనే ఊగిపోతాం, ఏమైనా చేస్తాం.. ఎంతకైనా తెగిస్తాండ అన్నట్టు ఉక్కిరిబిక్కిరి అవుతున్న తీరు అధికార పక్షానికే చెల్లుతున్నది. పొద్దున లేవగానే పేపర్లు తిరిగేసి మధ్యాహ్నానికి ముఖానికి నవ్వు పౌర అంటించుకుని, సాయంత్రమో, రాత్రో పరకాయ ప్రవేశం చేయడమే. అదేదో సినిమాలో డైలాగ్ చెప్పినట్టు.. 'వేల కోట్లు ఖర్చు చేసి గెలిచిన పార్టీ సర్కార్ ఏర్పాటు చేసి ఇలాంటి సిల్లీ థ్రిల్లింగ్ పనులకు శ్రీకారం చుడుతుందని ఎప్పుడైనా ఊహించామా.' 'ఏదో ఉద్ధరిస్తుందని ఊహించిన నేతలు పీఠమెక్కి పాలనకు బదులు బలుపం ఎత్తుకపోయిండు టీచర్‌డ అనే బాపతు ఆటలతో ఎంటర్ టైన్ చేస్తారని కలగన్నామా' 'గత సర్కార్ పెద్దలపై ఉన్న కోపంతో ఆలోచించకుండా ఓటేసిన పాపానికి గెలిచి నెత్తికెక్కి నాట్యం చేసే పాలకులను కళ్లముందే చూస్తామని అనుకున్నామా.' 'స్వరాష్ట్రంలోనే పరాయి పాలనను, పరాయిలనే మోయాల్సిన దౌర్భాగ్యాన్ని అనుభవిస్తామని ఎన్నడైనా కలగన్నామా అస్సలు..' కానీ కాంగ్రెస్ ప్రభుత్వ విధానంతో ఆ అనుభూతులన్నీ కండ్లముందే



అనుభవంలోకి రావడం ఎంత అదృష్టమో కదా! ఆవాహయామీ, ఆవాహయామీడ పొద్దంతా అదేదో తొడుక్కున తొడుగురాయుడు సాయం త్రం అయిందంటే చాలు పొరలు చీల్చుకుని, పూనకంతో విరుచుకుపడటమే. పరకాయ ప్రవే శం' అనే అనుభూతి గురించి కథల్లో వినేవాళ్లం, పుస్తకాల్లో చదువుకునేటోళ్లం. టెక్నాలజీ నానాటికి డెవలప్ అవుతున్న ప్రస్తుత తరుణంలో దానికింకా అవకాశం లేదులే అనుకుంటున్న తరుణంలో సరిగ్గా ఇన్నాళ్లకు దానిని చూపించడానికి కొలువుదీరిన పాలకులు కండ్ల ముందు సాక్షాత్కరించడం మనం చేసుకున్న అదృష్టమే. ఉన్నమాటంటే ఉలుకెక్కువ, అనేది లోకోక్తి. అవును రాష్ట్రంలో ట్రెండ్‌కు ఇప్పుడు ఇదే ట్రేడ్‌మార్క్. రోజులు కాదు.. వారాలు కాదు.., నెలలు కాదు.. ఏకంగా రెండేండ్లుగా జరుగుతున్న తంతు అత్యద్భుతం. ఎంతసేపూ ప్రతిపక్షాన్ని వేటాడటం., ప్రజలను వెంటాడటం అనే మాదిరిగా., అడిగిన దానికి తప్ప తోచిన వాటికి జవాబులు చెప్పడం, చేయాల్సిన పనులను ఆరా తీస్తే గతాలను ఏకరువు పెట్టడం, అసలు కార్యాన్ని అటకెక్కించటం.. అడ్డూఅదుపు లేదన్నట్టుగా చెలరేగడం కేవలం సర్కార్‌కే చెల్లుతున్న తీరే హాస్యాస్పదం. చరిత్రలో నిలిచిపోయేలా పాలన సాగించాల్సిన పాలకులు ఎదుటి పక్షం కోసం పోరాటం చేయడానికే వాడుకుంటూ, జనసమస్యలపై కసరత్తు చేయాల్సిన సమయాన్ని ఆ ఇద్దరు ముగ్గురిని రాచిరంపాన పెట్టడానికే అన్నట్టు సాగిస్తున్న తీరే కడు విచిత్రం. ఇదీ నడుస్తున్న ట్రెండ్. ఇంతకన్నా ఏం జరగాలి.., జనాలకు ఒరిగేదేముంటది..? నేడు రాష్ట్ర సర్కార్ ప్ర జలకు ప్రత్యక్షంగా విఠాలాచార్య సినిమాలు మళ్లీ చూపుతున్నది. ప్రజలకోసం పోరాడుతున్న ప్రతిపక్షానికి పూటకో నోటీసు, ఆ పార్టీ ప్రధాన లీడర్లకు రోజుకో పిలుపు ఇస్తూడ. మొగుడు కొట్టినందుకు కాద ట.. తోడి కోడలు నవ్వినందుకు బాధ అన్నట్టుంది సర్కార్ పరిస్థితి.వేల కోట్లు ఖర్చు చేసి గెలిచిన పార్టీ సర్కార్ ఏర్పాటు చేసి ఇలాంటి సిల్లీ థ్రిల్లింగ్ పనులకు శ్రీకారం చుడుతుందని ఎప్పుడైనా ఊహించామా. దాగుడుమూతల పిల్లీ వచ్చే ఎలుకా భద్రండ ఎక్కడి దొం గలు అక్కణ్నే గప్‌చుప్ సాంబర్ బుడ్డీ.. ఆట మాదిరి రిహార్సల్ నడుస్తున్నట్టు ఉన్నదిదీ.

# పగ, ప్రతీకారాలే ప్రజా పాలనా- రేవంత్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు

ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)

రేవంత్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు దాటింది. కానీ కొత్తగా చెప్పుకోదగ్గ అభివృద్ధి సంక్షేమ పథకాలేవీ ఆచరణలోకి రాలేదు. ఇప్పటికే రూ.లక్షలకోట్ల అప్పు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే పని ఒక్కటంటే ఒక్కటీ చేయలేదు సరికదా కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను అటకెక్కించి సంక్షేమ పథకాలను సామాన్యులకు అందకుండా చేసింది. రేవంత్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు దాటింది. కానీ కొత్తగా చెప్పుకోదగ్గ అభివృద్ధి సంక్షేమ పథకాలేవీ ఆచరణలోకి రాలేదు. ఇప్పటికే రూ.లక్షలకోట్ల అప్పు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే పని ఒక్కటంటే ఒక్కటీ చేయలేదు సరికదా కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను అటకెక్కించి సంక్షేమ పథకాలను సామాన్యులకు అందకుండా చేసింది. ఆత్మస్తుతి పరనింద తప్ప పరిపాలన చేయలేకపోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాంలో ప్రజల ఆశలు అడుగంటి పోతున్నాయి. అభివృద్ధి, సంక్షేమాలను గాలికొదిలేసిన కాంగ్రెస్ రాజకీయ గ్రహాలు ప్రతీకార'కక్ష' వెంటే పరిభ్రమిస్తున్నాయి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రసంగాల్లో పరిపాలనకు సంబంధించిన ఒక్క ఉదాత్తమైన, నిర్మాణాత్మకమైన అంశం వినిపించలేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల వైఫల్యాలను ఒప్పుకునే సంస్కారం మచ్చుకైనా కనిపించడంలేదు. ఉదయాస్తమానాలు కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని ఆడిపోసుకోవడం, అసత్యాలు, అర్ధసత్యాలు, దుర్భాషలు తప్ప ఇంకేమీ ఉండటంలేదు. గత ప్రభుత్వ జ్ఞాపకాలను తుడిచేయాలన్న దుగ్ధ తప్ప, పాలనపై తమదైన ముద్ర వేసి భవిష్యత్తు తెలంగాణను గొప్పగా తీర్చిదిద్దాలన్న సోయి ప్రభుత్వ పెద్దలకు లేదు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను ఏ కేసులో ఇరికిద్దామా? సిట్, కమిషన్ విచారణల పేరుతో ఎలా వెంటాడుదామా? అనే లక్ష్యంతోనే పరిపాలన సాగిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఇందుకేనా కాంగ్రెస్ గెలిచింది అని ప్రజల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతున్నది. తెలంగాణ సకలార్థ ప్రదాయిని కాళేశ్వరం అంటేనే కాంగ్రెస్‌కు కండ్ల మంట. అందుకే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిగడ్డ బరాజ్‌లోని రెండు పియర్స్‌కు పగుళ్లు ఏర్పడితే కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని, రూ.లక్ష కోట్లు గంగలో కలిసిపోయాయని హస్తం పార్టీ నేతలు ప్రచారం చేశారు. వాస్తవానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కాళేశ్వరం నిర్మాణాలు చెక్కుచెదరలేదు. సుప్రసిద్ధ అంతర్జాతీయస్థాయి డిస్కవరీ చానెల్, అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్ట్ పత్రిక, వాటర్‌మాన్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి చెందిన రాజేంద్రసింగ్, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం ప్రాజెక్టును ప్రశంసించాయి. కానీ కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని పదవిలోకి వచ్చిన తొలినాళ్లలోనే శపథం చేసిన రేవంత్‌రెడ్డి ఆ ప్రాజెక్టు వల్ల ఎలాంటి లాభం లేదని, అది కూలిపోతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీళ్లు రావని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రెండేండ్ల నుంచి అదే గాయి మాటలు మాట్లాడుతున్నారు. పోయిన వానకాలంలో తెలంగాణ ఒక జలప్రళయం చూసింది. అయినా మేడిగడ్డ చెక్కుచెదరలేదు. కేసీఆర్‌ను మాత్రం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు నిలబెట్టి కాంగ్రెస్ పాలకులు పైశాచిక ఆనందం పొందారు. ఒకవైపు కాళేశ్వరం నీరు అన్నిరకాలుగా ఉపయోగపడుతుంటే, అనుబంధ నిర్మాణాలకు కొబ్బరికాయలు కొడుతూ పూలు చల్లుతూ మరోవైపు కాళేశ్వరంపై బురదజల్లడం సీఎం రేవంత్ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఎట్టకేలకు బీఆర్ఎస్ సహా జలవనరుల నిపుణులు, ప్రజల ఒత్తిడితోప్రభుత్వంలో కదలిక వచ్చింది. కాళేశ్వరం విలువ తెలియ



వచ్చింది. ప్రపంచ సుందరీమణుల పోటీలకు, మెస్సీ ఫుట్‌బాల్ ఆటకు చేసిన ఖర్చుతో కాళేశ్వరం మరమ్మత్తు ఎప్పుడో పూర్తయ్యేది. రైతులు బాగుపడేవారు. కక్షపూరిత రాజకీయాలు ఎంత దుర్మార్గంగా ఉంటాయో చెప్పేందుకు కాళేశ్వరం పునరుద్ధరణలో రెండేండ్ల జాప్యం ఒక మచ్చుతునక. మూడేండ్ల క్రితం కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేస్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అంతర్జాతీయ రేసర్లు ఈ-మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్‌లో కొలువుదీరారు. సాధారణంగా నిబంధనలు సంతృప్తికరంగా పాటిస్తే తప్ప, ఎక్కడపడితే అక్కడ ఈ-కార్ రేస్ పోటీలకు అంతర్జాతీయ సంస్థలు అంగీకరించవు. అప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి, ఐటీ శాఖల మంత్రిగా ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చుకున్న కేటీఆర్ పట్టుదలతో ఈ-కార్ రేస్‌ను హైదరాబాద్‌కు రప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఈవెంట్‌ను కొనసాగించి ఉంటే రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠతోపాటు ఎంతో లబ్ధి చేకూరేది. కానీ ఈ-కార్ రేస్ కొనసాగించడం సంగతి అటుంచితే, ఏదో కుంభకోణం జరిగిందన్న ఆరోపణలతో ప్రభుత్వ పెద్దలు ఆ వ్యవహారాన్ని ఏసీబీకి అప్పగించారు. వాస్తవానికి డబ్బు లావాదేవీలన్నీ పారదర్శకంగా బ్యాంకుల ద్వారానే జరిగాయి. అయినా రేవంత్ ప్రభుత్వం ఏసీబీ కేసు బనాయించి కేటీఆర్‌ను విచారణ అధికారుల ఎదుట నిలబెట్టింది. ఫార్ములా ఈ-కార్ రేస్ కొనసాగిస్తే దాన్ని ప్రారంభించిన కేటీఆర్ పేరు పునరావృతం అవుతుందన్న దుగ్ధతోనే తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడింపజేసే ఒక అంతర్జాతీయ కార్యక్రమానికి రేవంత్ ప్రభుత్వం మంగళం పాడింది. రేవంత్ ప్రభుత్వం అంతటితో ఆగలేదు. నిన్నగాక మొన్న ఫోన్ ట్యాపింగ్ కేసు అంటూ హరీశ్‌రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందుకు రప్పించింది. ఫార్ములా ఈ-కార్ కేస్‌లో కేటీఆర్‌ను ఏడు గంటలపాటు విచారించినట్టే హరీశ్‌రావును కూడా ఏడున్నర గంటలు సిట్ విచారించింది. హరీశ్‌రావు మాజీ మంత్రి, రెండు దశాబ్దాలకు పైగా శాసనసభ్యునిగా అజేయంగా కొనసాగుతున్న ప్రజాప్రతినిధి. ఆయన ఎక్కడికీ పారిపోరు. అయినా ఆగమేఘాల మీద రాత్రి పొద్దుపోయాక హైదరాబాద్‌లోని ఆయన ఇంటికి నోటీస్ పంపించారు. అప్పుడు హరీశ్‌రావు సిద్దిపేటలో ఉన్నారు. కనీసం వచ్చే వరకైనా ఆగాలి కదా. సిబ్బంది చేతికిచ్చి తెల్లారి 11 గంటలకే సిట్ ముందు హాజరుకావాలని హుకుం జారీ చేయడం ఎంత దుర్మార్గం! కొన్నాళ్ల కిందట ఇదే హరీశ్‌రావుపై సిద్దిపేటకు చెందిన ఓ కాంగ్రెస్ నేత ఫోన్ ట్యాపింగ్ అభియోగాలతో ముందుగా హైకోర్టును, తదుపరి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రెండు కోర్టులు హరీశ్‌రావుపై మోపిన అభియోగాన్ని కొట్టివేశాయి. సంబంధం లేకపోయినా రేవంత్ ప్రభుత్వం ఈ కేసులో తలదూర్చి అత్యంత ఖరీదైన న్యాయవాదులను నియమించి, చివరికి అభాసుపాలయింది.. ప్రజాధనం వృథా అయిం ది. ఆ అక్కసుతో మరో ఫోన్ ట్యాపింగ్ అభియోగంలో సిట్‌ను ప్రయోగించింది. తాజాగా కేటీఆర్‌కు కూడా ఫోన్‌ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇవ్వడం ఆ కక్షల పరంపరలో భాగమే. ఈ మూడు ఉదంతాలలో ప్రభుత్వం కొండను తవ్వి ఎలుకను కాదు కదా కనీసం ఎలుక తోకను కూడా పట్టుకోలేకపోయింది. ఈ కేసులలో పసలేదన్న విషయం రేవంత్ ప్రభుత్వానికి తెలియనిది కాదు. ఒక్క దెబ్బకు రెండు పిట్టల సిద్ధాంతం ఈ చర్యల వెనుక దాగి ఉన్నది. ఒకటి.. నానాటికి తీవ్రమవుతున్న ప్రజావ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించడం. రెండు, కేసీఆర్ కుటుంబంపై కక్ష తీర్చుకోవడం. మొదట్లో మైకు ముందుకొచ్చిన ప్రతి సందర్భంలో ఇదిగో జైలు.. అదిగో జైలు అంటూ బెదరగొట్టడానికి ప్రయత్నించి భంగపడ్డ కాంగ్రెస్ నేతలు.. ఏ విచారణకైనా సిద్ధమేనని, న్యాయపోరాటం చేస్తామని, ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కేసులు, జైళ్లు కొత్త కాదని, ఉద్యమంలో చూసినవేనని మొక్కవోని ధైర్యంతో ప్రకటిస్తూ ఉండటంతో రేవంత్ ప్రభుత్వం ఎటూ పాలుపోని స్థితికి చేరుకున్నది. ఇటీవలి బొగ్గు కుంభకోణం సహా సినిమా టికెట్ల ధరల పెంపు వివాదం, మద్యం సీసాల లేబుళ్ల పంచాయితీ, వివిధ లావాదేవీల్లో తుపాకులు చూపించి బెదిరిస్తున్నారని ఓ మంత్రి కూతురు చేసిన ప్రకటన, కాంట్రాక్టులు, కమీషన్ల పంపకాలలో మంత్రుల మధ్య రచ్చకెక్కిన తగాదాలు, రైతుల ఆత్మహత్యలు, గురుకులాల్లో పిల్లల మరణాలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల ఘోషలు, నేరాలు ఘోరాలు ఇలా వీటన్నింటిపై కూడా విచారణ కమిషన్లు, సిట్లు ఏర్పాటు చేయాలి. కాంగ్రెస్ నేతలు అధికారంలోకి రాగానే వేరే పనిలేనట్టు ప్రతీకార రాజకీయాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అధికార ముద్రలో కాకతీయ శిలాతోర ణం, చార్మినార్ లేకుండా చేయాలని యత్నించా రు. తెలంగాణవాదులు, బీఆర్ఎస్ నేతల ప్రతిఘటనలతో సర్కార్‌కు అది సాధ్యం కాలేదు. ఇక టీఎస్‌ను టీజీగా మార్చారు. ఎవరికోసమో ఎందుకోసమో దానివల్ల లాభమేంటో ఎవరికీ తెలియదు. అంతేకాకుండా హస్తం పార్టీ నేతలకు కేసీఆర్ మీద ఉన్న కోపాన్ని ప్రజలపై, ప్రజల ఆరాధ్య దైవాలపైనా చూపించారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఉద్దేశించిన స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తెచ్చిపెట్టారు. తెలంగాణ కిరీటాన్ని తీసేశారు. తల్లి చేతిలో బతుకమ్మను లేకుండా చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కూడా లేకుండా చేస్తున్నారు. పేదింటి ఆడబిడ్డకు ప్రసూతి సమయంలో ఇచ్చే అత్యంత ఆవశ్యకమైన కేసీఆర్ కిట్ పథకాన్ని రద్దుచేశారు. కేసీఆర్ మీద కోపాన్ని బాలింతలు, శిశువులపై కూడా చూపిస్తున్నారంటే కాంగ్రెస్ నేతల పగ, ప్రతీకారం ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలా కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తూ ప్రజలను బలి పశువులను చేస్తున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొన్న కేసీఆర్, ఆయన ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీని యథాతథంగా కొనసాగించారు. తెలంగాణలో స్థిరపడ్డ ఇతర రాష్ట్రాల ప్రజల మనోభావాలను గౌరవించారు. సంస్కారం అంటే అది. ఇటీవలి బొగ్గు కుంభకోణం సహా సినిమా టికెట్ల ధరల పెంపు వివాదం, మద్యం సీసాల లేబుళ్ల పంచాయితీ, వివిధ లావాదేవీల్లో తుపాకులు చూపించి బెదిరిస్తున్నారన్న ఓ క్యాబినెట్ మంత్రి కూతురు ప్రకటన, కాంట్రాక్టులు, కమీషన్ల పంపకాలలో మంత్రుల మధ్య రచ్చకెక్కిన తగాదాలు, రైతుల ఆత్మహత్యలు, గురుకులాల్లో పిల్లల మరణాలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల ఘోషలు, నేరాలు ఘోరాలు ఇలా వీటన్నింటిపైనా కమిషన్లు, సిట్లు ఏర్పాటు చేయాలి. కానీ అవన్నీ వదిలేసి ప్రశ్నించే ప్రధాన ప్రతిపక్షంపై కక్ష తీర్చుకోవడం తగని పని. ముఖం బాగాలేదని అద్దాన్ని పగలగొడితే ప్రయోజనం ఏమిటి?

# స్లోగన్స్ కాదు-యాక్షన్స్ కావాలి

ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)



2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ఆకాంక్షిస్తూ 'రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్' (సంస్కరించు, ఆచరించు, పరివర్తన చెందు) అంటూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అయితే, స్లోగన్ (నినాదం)ను ఇవ్వడం వేరు. వాటిని ఆచరణాత్మకంగా యాక్షన్‌లోకి తీసుకురావడం వేరు. 'లక్షల స్టార్టప్‌లను ప్రారంభించాం' అంటూ రాజకీయ నాయకులు ప్రచారం చేసుకొంటున్నారు. అయితే, అందులో 90 శాతం స్టార్టప్ కంపెనీలు ఫెయిలవుతున్నాయి. వీటన్నింటిపై సమగ్ర చర్చ జరగాలని ప్రఖ్యాత ఆర్థికవేత్త మోంటెక్‌సింగ్ అహ్లువాలియా సూచిస్తున్నారు. హైదరాబాద్‌లో గత నెల 31న జరిగిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారక సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు. ఆయన ప్రసంగం ఆయన మాటల్లోనే.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేండ్లు నిండే నాటికి అంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని పాలకులు లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఇది జరుగాలంటే జీడీపీ వృద్ధిరేటు ప్రతీ ఏడాది కనీసం 8 శాతంగా నమోదవ్వాలని కొందరు చెప్తున్నారు. ప్రస్తుతం మనం 2025-26లో ఉన్నాం. రానున్న 22 ఏండ్లపాటు ప్రతీ ఏడాది వృద్ధిరేటు 8 శాతంగా నమోదు అవుతుందని చెప్పలేం. దేశ ఆర్థిక పరిస్థితి ఎప్పుడూ ఒకేలా ఉంటుందని ఊహించవద్దు. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధి రేటుపై అగ్రరాజ్యాల్లో జరిగే రాజకీయ పరిణామాలు, దౌత్య సంబంధాలు ఎక్కువ ప్రభావం చూపిస్తాయి. కాబట్టి వచ్చే ఐదారేండ్లలో దేశ వృద్ధి రేటు 9 శాతం ఆపైన నమోదైతే.. ఆ తర్వాత కొన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురై వృద్ధి రేటు 7 శాతానికి పడిపోయినప్పటికీ, లక్ష్యాన్ని చేరే ప్రయాణంలో పెద్దగా సమస్యలు ఎదురవ్వవు. ఆ దిశగా మనం కార్యాచరణను సిద్ధం చేసుకోవాలి. అప్పటి పరిస్థితులు లేవు 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ఆకాంక్షిస్తూ 'రీఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్' (స్ంకరించు, ఆచరించు, పరివర్తన చెందు) అంటూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అయితే, ఇక్కడ ఒక విషయాన్ని గుర్తించాలి. స్లోగన్స్‌ను ఇవ్వడం వేరు. వాటిని ఆచరణాత్మకంగా యాక్షన్‌లోకి తీసుకురావడం వేరు. ఈ విషయంపై చర్చ జరుగాలని నేను గట్టిగా కోరుకొంటాను. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తు చేసుకొందాం. 1991లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన సంస్కరణలు దేశ ఆర్థిక స్థితిగతులను గొప్ప మలుపు తిప్పాయి. అయితే, అప్పుడు మన దేశ వృద్ధి రేటు ఒకటి లేదా ఒకటిన్నర శాతమే. ఇప్పుడు వృద్ధి రేటు 8 శాతంగా ఉన్నది. అయినప్పటికీ, దేశంలో పరిస్థితులు అంత గొప్పగా లేవు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అందరం గమనించాలి. 1991లో ప్రపంచ పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులు వేరు. 1991లో ప్రపంచ ఆర్థిక విపణి తలుపులు తెరుచుకొని ఉన్నాయి. ఇప్పటిలాగా 'మా దేశమే ఫస్ట్' అన్న భావనను ఏ దేశమూ వ్యక్తం చేయలేదు. దీంతో గ్లోబల్ మార్కెట్‌లో ప్రవేశించాలనుకొన్న ఏ దేశానికీ సమస్యలు ఎదురుకాలేదు. దీంతో సంస్కరణ ఫలాలు దక్కాయి. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికా ఆధిపత్య ధోరణితో వ్యవహరిస్తున్నది. ఇలాంటి సమయంలో మనం ఆచితూచి వ్యవహరించాలి. చైనాలా మనం సవాల్ చేయలేం. భవిష్యత్తులో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మొదటిది.. ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను మరింత మెరుగుపరుచుకోవాలి. ముఖ్యంగా అమెరికా వంటి దేశాలతో మనకు మంచి సంబంధాలు ఉండటం ఎంతో అవసరం. అమెరికాను సవాల్ చేస్తూ చైనా దూసుకుపోతున్నది. ఆర్థికంగా, సైనిక పరంగా, సాంకేతికపరంగా ఆ దేశం ఎంతో ముందున్నది. ఒక విధంగా ఆ దేశం స్వయంసమృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నది. అందుకే, అమెరికా సహా ఏ దేశాన్నీ చైనా లెక్క చేయట్లేదు. అయితే, చైనా మాదిరిగా మనం కూడా అమెరికాను బెదిరించే స్థితిలో ఇప్పుడు లేము. అంతటి శక్తి కూడా మనకు ఇప్పుడు లేదు. ఈ క్రమంలోనే అమెరికాతో మనం చర్చలతోనే పరిష్కార మార్గాలను వెదకాల్సి ఉంటుంది. నేను చెప్తున్న సలహాలు కొందరికి సరైనవిగా అనిపించకపోవచ్చు. 'అమెరికా వంటి అవకాశవాద దేశాలతో చర్చలేంటి?' అని కొందరు ప్రశ్నించవచ్చు. అయితే, దేశ ప్రయోజనాల కోసం చర్చలు చేయాల్సిందే. 'అమెరికన్లు సరైన పనే చేస్తారు. అయితే, అన్ని అవకాశాలను ప్రయత్నించి విఫలమైన తర్వాతే చివరకు ఆ సరైన పని చేస్తారు' అంటూ యూకే మాజీ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ ఒక సందర్భంలో అన్నారు. ఇప్పుడు అమెరికా అదే చేస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో మనకు ఆసియా-పసిఫిక్ దేశాల నుంచి సహకారం ఎంతో అవసరం. అందుకే కాంప్రహెన్సివ్ అండ్ ప్రోగ్రెసివ్ అగ్రిమెంట్ ఫర్ ట్రాన్స్-పసిఫిక్ పార్ట్‌నర్‌షిప్ (సీపీటీపీపీ)లో భారత్ భాగస్వామిగా చేరడం మంచిది. సాంకేతికతే సాధనం భవిష్యత్తులో అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారడానికి సాంకేతిక విప్లవం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. 1991 నుంచి సాంకేతిక రంగంలో పెనుమార్పులు చోటు చేసుకొంటున్నాయి. ఉదాహరణకు.. 10 కోట్ల మంది కస్టమర్లను చేరుకోవడానికి ఆటోమొబైల్ సెక్టార్‌కు 20 ఏండ్లు పట్టింది. టీవీల విషయంలో పదేండ్లు మాత్రమే పట్టింది. ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీకి ఇది కేవలం మూడు రోజు ల్లో సాధ్యమైంది. ఇక, ఏఐ విప్లవంతో సాధారణ కోడింగ్, నైపుణ్యం అంతగా అవసరపడని రంగాల్లోని ఉద్యోగాలపై ప్రభావం ఉంటుందనే చెప్పాలి. దీంతో కొందరు ఉద్యోగాలు కోల్పోతారు. అయితే, కొత్త సాంకేతికతతో ఉద్యోగాలు పోతాయని.. దాన్ని అందిపుచ్చుకోవడం మానేస్తే, మిగతా దేశాలు మనల్ని దాటుకొని ముందుకు వెళ్లిపోవచ్చు. దీంతో గ్లోబల్ మార్కెట్‌లో వెనుకబడిపోతాం. కాబట్టి, కొత్త ఉద్యోగాల సృష్టిని ఎప్పటికప్పుడూ చేపడుతూ.. సాంకేతికతను అందిపుచ్చుకొంటూ ఉండాలి. స్టార్టప్‌లు ఫెయిల్.. యూనివర్సిటీల్లో చదువు పూర్తి చేసుకొన్న ఎంతోమంది యువతీ, యువకులను నేను 'ఏం చేస్తారని' ప్రశ్నించా. స్టార్టప్ కంపెనీ పెడుతామని వాళ్లు సమాధానమిస్తున్నారు. ఇక్కడే ఒక కఠోర వాస్తవం దాగి ఉంది. దేశంలో ప్రారంభమవుతున్న స్టార్టప్ కంపెనీల్లో 90 శాతం ఫెయిలవుతున్నాయి. 2 లక్షల స్టార్టప్ కంపెనీలు మొదలైతే, మూడేండ్లపాటు కార్యకలాపాలు సాగించినవి 40 వేలు కూడా ఉండటం లేదు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. 'లక్షల స్టార్టప్‌లను ప్రారంభించాం' అంటూ రాజకీయ నాయకులు ప్రచారం చేసుకొంటున్నారు. అయితే, అందులో ఎన్ని విజయవంతమయ్యాయి? ఎన్ని కొనసాగుతున్నాయి? స్టార్టప్‌లు ఫెయిల్.. యూనివర్సిటీల్లో చదువు పూర్తి చేసుకొన్న ఎంతోమంది యువతీ, యువకులను నేను 'ఏం చేస్తారని' ప్రశ్నించా. స్టార్టప్ కంపెనీ పెడుతామని వాళ్లు సమాధానమిస్తున్నారు.అనే విషయాన్ని చర్చించాలి. స్టార్టప్‌లు మూసివేసే పరిస్థితులు ఇలాగే కొనసాగితే, యువ పారిశ్రామికవేత్తల కొరతే కాదు నిరుద్యోగం కూడా అంతకంతకూ పెరుగుతూపోతుంది.

# ప్రభుత్వ పాఠశాలల మనుగడకే ముప్పు

ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ సంక్షోభంలో పడింది అనడానికి ప్రభుత్వం ఇటీవల విద్యారంగంలో మార్పులు తీసుకురావడానికి చేపడుతున్న నిర్ణయాలే నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో రాష్ట్రం ర్యాంక్ పడిపోకుండా ఉండటం కోసం, 1,441 బడులను జీరో ఎన్‌రోల్‌మెంట్ కారణంగా మూసివేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలో విద్యాశాఖ దయనీయ స్థితికి అద్దం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నివేదికలో జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న జాబితాలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. దీనితో పీజీఐ ర్యాంక్ పడిపోతుంది. దీనితో ప్రభుత్వం 1,441 పాఠశాలలను మూసి వేసి 2026-27 యూడైస్ లెక్కల నుండి తొలగించాలని నిర్ణయం తీసుకుంది. మరో 640 పాఠశాలల్లో కేవలం ఉపాధ్యాయులు మాత్రమే ఉండి, ఒక్క విద్యార్థి కూడా లేకపోవడంతో అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వేరే పాఠశాలలకు డిప్యుటేషన్‌పై పంపించి వాటిని కూడా త్వరలో మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో ప్రభుత్వ విద్య పట్ల పాలక వర్గాలకు ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో 26 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 2024-25 విద్యా సంవత్సరంలో 2,081 జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు ఉన్నట్టు తేలగా, ప్రస్తుతానికి 1,441 స్కూళ్లను మూసివేయడంతో పాటు, మిగిలిన 640 పాఠశాలలను మూసివేస్తే ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 24 వేల లోపే పరిమితం కానుంది. గ్రామాలలో పాఠశాలలు మూతపడటం వల్ల పేద, దళిత, గిరిజన, వెనుక బడిన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం కంటే వాటిని



పునరుద్ధరించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్య, ఆంగ్ల మాధ్యమాన్ని బలోపేతం చేయాలి. బడుల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. పాఠశాలలను మూసివేయడం సమస్యకు ముగింపు కాదు. వాటికి పూర్వ వైభవం తీసుకు రావడమే ఈ సమస్యకు పరిష్కారం.

పల్లె వెలుగు

శనివారం 14-02-2026

## అవగాహనతోనే హక్కులకు రక్షణ



ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)

వినియోగదారులకు తాము పొందే సేవల పట్ల కొన్ని హక్కులు ఉంటాయి. వాటిని తెలుసుకొని చైతన్యవంతం కావడం పౌరుల విధి. ప్రభుత్వం అందించే విద్యుత్తు సేవలకు అనేక మంది వినియోగదారులు ఉంటారు. వారంతా విద్యుత్తు సంస్థల విధులు, వాటి బాధ్యతలు, అవి ఇచ్చే పరిహారం గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. రాష్ట్రంలోని ప్రతి వినియోగదారుడు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఇచ్చిన 'విద్యుత్ పంపిణీదారుల పనితీరు ప్రమాణాలు' అనే రెగ్యులేషన్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే ఇది సాధ్యం.

వినియోగదారులకు తాము పొందే సేవల పట్ల కొన్ని హక్కులు ఉంటాయి. వాటిని తెలుసుకొని చైతన్యవంతం కావడం పౌరుల విధి. ప్రభుత్వం అందించే విద్యుత్తు సేవలకు అనేక మంది వినియోగదారులు ఉంటారు. వారంతా విద్యుత్తు సంస్థల విధులు, వాటి బాధ్యతలు, అవి ఇచ్చే పరిహారం గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. రాష్ట్రంలోని ప్రతి వినియోగదారుడు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఇచ్చిన 'విద్యుత్ పంపిణీదారుల పనితీరు ప్రమాణాలు' అనే రెగ్యులేషన్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే ఇది సాధ్యం. రెగ్యులేషన్లు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, వాటి ప్రయోజనం వినియోగదారులకు వాస్తవంగా చేరాలనే ఉద్దేశంతో కమిషన్ ఏర్పాటైంది. కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని వినియోగదారులతో ప్రత్యక్ష, పరస్పర సంభాషణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. కమిషన్ జారీ చేసిన రెగ్యులేషన్‌ను తెలుగు భాషలో ముద్రించి, విద్యుత్ వినియోగదారులకు విస్తృతంగా పంపిణీ చేస్తోంది. దీన్ని వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా కమిషన్ నిర్వర్తించిన సానుకూల రెగ్యులేటరీ బాధ్యతగా విశ్లేషించవచ్చు. అమలు పర్యవేక్షణ రెగ్యులేటరీ మానిటరింగ్ వ్యవస్థ: విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారుల ఫిర్యాదులను సకాలంలో పరిష్కరిస్తున్నాయా? పరిహారం చెల్లింపును రెగ్యులేషన్ ప్రకారం అమలు చేస్తున్నాయా? అనే అంశాలను నిరంతరం పర్యవేక్షించేందుకు కమిషన్ తన కార్యాలయంలో ఒక ప్రత్యేక పర్యవేక్షణ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ విభాగం ద్వారా పంపిణీ సంస్థల పనితీరుపై రెగ్యులేటరీ పర్యవేక్షణ, ఉల్లంఘనలపై చట్టపరమైన చర్యలకు దారి తీసే సమాచారం సేకరణ, వినియోగదారుల ప్రయోజనాల రక్షణ అమల్లోకి వస్తున్నాయా అనే అంశాలను ఈ వ్యవస్థ పరిశీలిస్తుంది. న్యాయపరమైన ప్రాముఖ్యత: పంపిణీ సంస్థలు పనితీరు ప్రమాణాలను ఉల్లంఘించడంపై చర్యలు తీసుకోవడంతో పాటు పరిపాలనా వైఫల్యం కాకుండా చర్యలు తీసుకుంటుంది. దీన్ని విద్యుత్ చట్టం2003, కమిషన్ రెగ్యులేషన్ల ఉల్లంఘనగా పరిగణిస్తారు. అందువల్ల జరిమానాలు విధించడం, పరిహారం చెల్లింపునకు ఆదేశాలు జారీ చేయడంతోపాటు బాధ్యులపై శిక్షాపరమైన చర్యలు చట్టబద్ధంగా విధించవచ్చు. విద్యుత్ పంపిణీ సంస్థలు తమ పనితీరు, ప్రమాణాలు సక్రమంగా నిర్దేశించిన కాలపరిమితిలో పరిష్కరించలేనపుడు వినియోగదారులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని విద్యుత్ పంపిణీ సంస్థలు భరించాలి. లేదా బాధ్యులైన అధికారుల వేతనాల నుండి వసూలు చేసుకోవాలి తప్ప దానిని విద్యుత్ వినియోగదారుల నుండి వసూలు చేసుకోవడానికి విద్యుత్ నియంత్రణ మండలి ఎలాంటి పరిస్థితుల్లోనూ అనుమతించదు. విద్యుత్ ప్రమాదాలు జరిగి పౌరులు మరణించినా లేదా పశువులు మరణించినా విద్యుత్ పంపిణీ సంస్థలు సంబంధిత బాధిత కుటుంబ సభ్యులకు విద్యుత్ నియంత్రణ మండలి నిర్దేశించిన ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలి. ఈ ఎక్స్ గ్రేషియా బాధిత కుటుంబాలు సివిల్ కేసు వేసుకుని ఇంకా అదనంగా నష్ట పరిహారం పొందడానికి అడ్డు కాదు. ముగింపు: విద్యుత్ వినియోగదారుల సేవా ప్రమాణాల విషయంలో కమిషన్ వ్యవహరించిన విధానం మూడు సూత్రాలపై పనిచేస్తుంది. అవి నియంత్రణాత్మక, రక్షణాత్మక, బాధ్యతాయుత పని విధానాన్ని ప్రోత్సహించేవిగా ఉంటాయి. ఈ విధానాలు పాటించడం వల్ల విద్యుత్ నియంత్రణ మండలి పనితీరు సుపరిపాలనకు ఒక స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ వ్యవస్థ ద్వారా వినియోగదారులు కేవలం సేవలు పొందేవారు మాత్రమే కాకుండా, చట్టపరంగా రక్షణ పొందే హక్కుదారులుగా మారారు. న్యాయపరమైన ప్రాముఖ్యత: పంపిణీ సంస్థలు పనితీరు ప్రమాణాలను ఉల్లంఘించడంపై చర్యలు తీసుకోవడంతో పాటు పరిపాలనా వైఫల్యం కాకుండా చర్యలు తీసుకుంటుంది. దీన్ని విద్యుత్ చట్టం2003, కమిషన్ రెగ్యులేషన్ల ఉల్లంఘనగా పరిగణిస్తారు. అందువల్ల జరిమానాలు విధించడం, పరిహారం చెల్లింపునకు ఆదేశాలు జారీ చేయడంతోపాటు బాధ్యులపై శిక్షాపరమైన చర్యలు చట్టబద్ధంగా విధించవచ్చు. విద్యుత్ పంపిణీ సంస్థలు తమ పనితీరు, ప్రమాణాలు సక్రమంగా నిర్దేశించిన కాలపరిమితిలో పరిష్కరించలేనపుడు వినియోగదారులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని విద్యుత్ పంపిణీ సంస్థలు భరించాలి. చట్టం పట్ల పూర్తి అవగాహన కల్పించుకుని వినియోగదారులు తమ హక్కులను చట్టబద్ధంగా పొందేందుకు వీలవుతుంది. ఈ విషయంలో ఎవరినీ దేబిరించాల్సిన అవసరం లేదు.రెగ్యులేషన్లు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, వాటి ప్రయోజనం వినియోగదారులకు వాస్తవంగా చేరాలనే ఉద్దేశంతో కమిషన్ ఏర్పాటైంది. కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని వినియోగదారులతో ప్రత్యక్ష, పరస్పర సంభాషణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. కమిషన్ జారీ చేసిన రెగ్యులేషన్‌ను తెలుగు భాషలో ముద్రించి, విద్యుత్ వినియోగదారులకు విస్తృతంగా పంపిణీ చేస్తోంది.పరిహారం చెల్లింపును రెగ్యులేషన్ ప్రకారం అమలు చేస్తున్నాయా? అనే అంశాలను నిరంతరం పర్యవేక్షించేందుకు కమిషన్ తన కార్యాలయంలో ఒక ప్రత్యేక పర్యవేక్షణ విభాగాన్ని ఏర్పాటు చేసింది.బాధిత కుటుంబ సభ్యులకు విద్యుత్ నియంత్రణ మండలి నిర్దేశించిన ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలి.

# ప్రజాపాలన కాదు.. 'పర్సంటేజీల పాలన'

ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)

తెలంగాణలో ప్రస్తుతం సాగుతున్నది ప్రజాపాలన కాదు.. 'పర్సంటేజీల పాలన'. తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆస్తి. వేలాది మంది కార్మికులు రక్తం చిందించిన సింగరేణిని రేవంత్‌రెడ్డి సర్కార్ ఒక 'కమీషన్ల అడ్డా'గా మార్చేసింది. సింగరేణిలో జరుగుతున్న దోపిడీని చూస్తుంటే.. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాదు, ఒక 'డైవర్షన్ అండ్ డెమోలిషన్ ఏజెన్సీ'కి సీఈవోగా పనిచేస్తున్నారనే అనుమానం కలుగుతున్నది. తెలంగాణలో ప్రస్తుతం సాగుతున్నది ప్రజాపాలన కాదు.. 'పర్సంటేజీల పాలన'. తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆస్తి. వేలాది మంది కార్మికులు రక్తం చిందించిన సింగరేణిని రేవంత్‌రెడ్డి సర్కార్ ఒక 'కమీషన్ల అడ్డా'గా మార్చేసింది. సింగరేణిలో జరుగుతున్న దోపిడీని చూస్తుంటే.. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాదు, ఒక 'డైవర్షన్ అండ్ డెమోలిషన్ ఏజెన్సీ'కి సీఈవోగా పనిచేస్తున్నారనే అనుమానం కలుగుతున్నది. సింగరేణి చరిత్రలో, చివరకు కోల్ ఇండియాలో కూడా లేని 'సైట్ విజిట్ సర్టిఫికెట్" అనే సరికొత్త దందాను రేవంత్ సర్కార్ 2024లో తెరపైకి తెచ్చింది. ఎందుకు? ఆన్‌లైన్ టెండర్లు వేసే ధైర్యం ఎవరికీ లేకుండా చేయడానికి! టెండర్ వేసే కాంట్రాక్టర్ సైట్ విజిట్ చేయాలని నిబంధన పెట్టి.. అక్కడికి వచ్చిన వారిని తన 'బంధువుల ముఠా'తో బెదిరించి, భయపెట్టి పంపించేస్తున్నారు. ఆఖరికి ఆ సర్టిఫికెట్ ఇచ్చేది ఎవరికి? ముఖ్యమంత్రి బావమరిదికి, ఆయన సన్నిహితులకు మాత్రమే! ఇది పారదర్శకత కాదు.. పచ్చి దౌర్జన్యం. బీఆర్ఎస్ హయాంలో పోటీతత్వంతో మైనస్ 7 నుంచి 20 శాతం వరకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి.. ఇప్పుడు తన అనుయాయులకు ప్లస్ 7 నుంచి 20 శాతం వరకు కట్టబెడుతున్నారు. అంటే..సంస్థకు రావాల్సిన వేల కోట్ల లాభం.. ఇప్పుడు రేవంత్ అండ్ కో జేబుల్లోకి వెళ్తున్నది. నైనీ బ్లాక్ విషయంలో వాటాల పంచాయితీలో తేడాలొచ్చి ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మరో మంత్రి వీధికెక్కి కొట్టుకోవడం ఈ దౌర్భాగ్య పాలనకు పరాకాష్ట. డీజిల్ దందా కమీషన్ల కోసం సంస్థకు కన్నం! గతంలో ఐవోసీఎల్ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి నేరుగా డీజిల్ సరఫరా అయ్యేది. కానీ, ఇప్పుడు ఆ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్టర్లకు అప్పగించారు. దీని వెనుక ఉన్నది మరెవరో కాదు.. ముఖ్యమంత్రి సన్నిహితులు. కేవలం తమ కమీషన్ల కోసం సంస్థకు 100 శాతం నష్టం వచ్చే నిర్ణయం తీసుకోవడం అంటే.. సింగరేణిని నిలువునా ముంచడమే! మేడారం జాతర పనుల టెండర్లు, ఎక్సైజ్‌శాఖ హోలోగ్రామ్ కాంట్రాక్టులు, సినిమా టికెట్ రేట్ల జీవోలు.. ఇలా ప్రతి దాంట్లోనూ ముఖ్యమంత్రికి, మంత్రులకు మధ్య 'మూటల పంచాయితీ' నడుస్తున్నది. తన సంతకం లేకుండానే జీవోలు వస్తున్నాయని ఒక మంత్రి.. తన శాఖ నుంచి ప్రాజెక్టులను వేరే శాఖకు మార్చుకున్నారని ఇంకో మంత్రి చెప్తున్నారంటే ఇక్కడ పాలన కన్నా వాటాల పంపకాలే ముఖ్యం అన్నమాట! పోలీసుల తీరు చూస్తుంటే జాలేస్తున్నది. ప్రశ్నిస్తున్న జర్నలిస్టులను, అడ్డొస్తున్న ఐఏఎస్ అధికారులను బలిపశువులను చేస్తున్నారు. డీజీపీ.. మీ రూల్ బుక్ ఇప్పుడు ఎక్కడ ఉన్నది? సీఎం సన్నిహితుడు రోహిన్‌రెడ్డి ఒక పారిశ్రామికవేత్తను గన్‌తో బెదిరించి పైసలు వసూలు చేశారని స్వయంగా ఒక మంత్రి కూతురు చెప్తే మీ నిఘా వ్యవస్థ ఎందుకు నిద్రపోతున్నది? జర్నలిస్టుల మీద చూపించే ప్రతాపం.. ఈ 'దండుపాళ్యం ముఠా' మీద ఎందుకు చూపించడం లేదు? రేవంత్‌రెడ్డి.. మీరు విపక్షాలపై కుట్రలు చేసే సమయాన్ని పాలనపై పెడితే బాగుంటుంది. హరీశ్‌రావును నోటీసులతో భయపెట్టాలనుకోవడం.. ఆకాశంపై ఉమ్మి వేయడమే. ఫోన్ ట్యాపింగ్ కేసులో 'పస లేదు' అని సాక్షాత్తూ సుప్రీంకోర్టు తేల్చిచెప్పిన తర్వాత కూడా మళ్లీ అదే పాత రాగాన్ని అందుకోవడం చూస్తుంటే, ఈ ప్రభుత్వానికి దేశ అత్యున్నత న్యాయస్థానం పట్ల ఎంతటి 'గౌరవం' ఉన్నదో తెలుస్తున్నది. సృజన్ రెడ్డి బొగ్గు గనుల కుంభకోణం బయటపడగానే ప్రభుత్వం గజగజ వణికిపోతున్నది. ఆ సెగ నుంచి తప్పించుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికి హరీశ్‌రావుకు నోటీసులు ఇవ్వడం అనేది ఒక 'చీప్



పొలిటికల్ స్టంట్". తమ స్కామ్‌లు బయటపడ్డ ప్రతిసారీ విపక్ష నేతలకు ఒక నోటీసు పంపడం ఈ ప్రభుత్వానికి రివాజుగా మారింది. హరీశ్‌రావుపై దాడి చేయడం అంటే, తెలంగాణ ప్రజల ఆశలపై దాడి చేయడమే. అసెంబ్లీలో ప్రభుత్వ పెద్దలు అబద్ధాలు ఆడుతుంటే, హరీశ్‌రావు వాస్తవాలతో ముఖం పగల కొడుతున్నారనే అక్కసుతోనే కాంగ్రెస్ పాలకులు ఈ నోటీసుల నాటకం ఆడుతున్నారు. కాంగ్రెస్ పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతకాక, అభివృద్ధిని గాలికి వదిలేసి, కేవలం విపక్ష నేతలపై విచారణలు, నోటీసులతోనే 25 నెలలుగా కాలక్షేపం చేస్తున్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించడంలో విఫలమైన రేవంత్.. హరీశ్‌రావును ఇబ్బంది పెడుతున్నాననిని భ్రమపడుతూ మానసిక ఆనందం పొందుతున్నారు. కానీ మీ నోటీసులకు భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరు. మీరు ఎన్ని కుట్రలు చేసినా, హరీశ్‌రావు ప్రజల గొంతుకగా గర్జిస్తూనే ఉంటారు. రాజకీయంగా బీఆర్ఎస్‌ను, హరీశ్‌రావును ఎదుర్కోలేకనే 'సిట్'ను అడ్డు పెట్టుకుని దొడ్డిదారిలో యుద్ధం చేస్తున్నారు. చేతగానివాళ్లే అధికారాన్ని అడ్డం పెట్టుకుని పోరాడతారు. ధైర్యం ఉన్నవాళ్లు నైతిక బలంతో ప్రజల్లోకి వస్తారు. నోటీసులతో నోరు నొక్కాలనుకోవడం మీ మీ అక్రమ కేసుల జైలు గోడలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఆపలేవు. 'మీరు ఎన్ని కుట్రలు చేసినా, సింగరేణిని మీరు మింగాలని చూసినా.. ఈ గడ్డపై ప్రజలు మిమ్మల్ని క్షమించరు'. ఆట మొదలైంది.. మీ దోపిడీ పతనమే అంతం!

# ఆంధ్ర, తెలంగాణ రాజధాని రచ్చ అంత వ్యవసాయ భూమిని పాడు

ఫిబ్రవరి 13.(పల్లె వెలుగు)

ఇతర ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చెయ్యాలి కదా! క్వాంటమ్ వ్యాలీ కంటే పోలవరం ముఖ్యం. 1941లో తమిళ నాయకులు సూచించిన ఆ ప్రాజెక్టు ఆవశ్యకత తెలిసి కూడా ఆంధ్ర రాజకీయ నాయకులు నిర్లక్ష్యం చేశారు. అంత వ్యవసాయ భూమిని పాడు చేశాక, ఇతర ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చెయ్యాలి కదా! క్వాంటమ్ వ్యాలీ కంటే పోలవరం ముఖ్యం. 1941లో తమిళ నాయకులు సూచించిన ఆ ప్రాజెక్టు ఆవశ్యకత తెలిసి కూడా ఆంధ్ర రాజకీయ నాయకులు నిర్లక్ష్యం చేశారు. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి అయిన టి.అంజయ్య 1980లో ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాడు. అప్పుడు దాని వ్యయం రూ.129 కోట్లు మాత్రమే. మరి 1956 నుంచి 2014 దాకా ఉమ్మడి రాష్ట్రానికి 51 1/2 సంవత్సరాల పాటు ఆంధ్రా నాయకులే ముఖ్యమంత్రులుగా పని చేసినా, ఆ ప్రాజెక్టుపై ఎవరూ శ్రద్ధ పెట్టలేదు. తెలంగాణకు చెందాల్సిన నదీ జలాలు ఆంధ్రాకు అక్రమంగా పారించడమే కానీ, ఎవరూ ఆంధ్ర ప్రజల అవసరాలను పట్టించుకోలేదు. అసలు 1953 నుండి ఆంధ్ర రాజకీయ నాయకులు ఏనాడూ వారి ప్రాంతం గురించి పట్టించుకోలేదు పాపం! 1920 నుండీ ఉద్యమం చేసి దాదాపు 33 ఏండ్ల తరువాత రాష్ట్రం ఏర్పడినా, వారి స్వంత ప్రాంత అవసరాలు ఏమిటని వారెవరూ ఆలోచించలేదు. అదే ఆ ప్రజల దురదృష్టం. స్వోత్కర్ష (స్వంత డబ్బా) ఎక్కువగా చేసే చంద్రబాబు హైదరాబాదుని ఉద్ధరించేశాడని.. ఆయన చెప్పిన అబద్ధాలు నమ్మి 2014లో ఆయనకు పట్టం కట్టారు ఆంధ్ర ప్రజలు. అసలు ఒక్క నగరాన్ని ఈ 57 ఏండ్లలో ఆంధ్రాలో అభివృద్ధి చేసినా, వారికి ఒక రాజధాని ఏర్పడేది కదా! లేక 10 ఏండ్ల ఉమ్మడి రాజధానిగా హైదరాబాదులోనే మర్యాదగా ఉండి, మంచి ప్రాంతంలో ప్రభుత్వ భవనాలు నిర్మించుకుని ఉంటే ఎంత హుందాగా ఉండేది! 2004లో వైఎస్ఆర్ మళ్లీ జల యజ్ఞం అని మొదలు పెట్టినా అది ధన యజ్ఞం కింద ముగిసింది. మరి 2014లో రాష్ట్రమూ, కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లో ఉన్నా ఈ ప్రపంచ విజనరీ(చంద్రబాబు నాయుడు) ఎందుకు ఐదేండ్లలో పోలవరం పూర్తి చేయలేదు? తెలంగాణలో ఏ ప్రాజెక్టుకు సహాయం చేయని కేంద్రం, పోలవరానికి జాతీయ హోదా ఇచ్చి సుమారు రూ.19 వేల కోట్ల సహాయం చేసి, ఆ



ప్రాజెక్టును తాము పూర్తి చేస్తామని మాట ఇచ్చినా, చంద్రబాబు దాని గురించి ఎందుకు నిర్లక్ష్యం వహించాడు? తెలంగాణకు చెందిన ఏడు మండలాలు లాక్కున్నాక కూడా, దాన్ని పూర్తి చేసి ఆంధ్ర రైతులకు సాగునీరివ్వాలని ఈ విజనరీకి ఎందుకు అర్థం కావడం లేదు ? ఈ రకంగా అటు అమరావతి పేరుతో పంట భూములు వేల ఎకరాల్లో నాశనం చేసి, ఇటు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకుండా ఇంకా ఈ విజనరీ ముఖ్యమంత్రి పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం ఎట్లా అభివృద్ధి చెందుతుంది? దీని గురించి ఆ రాష్ట్ర ప్రజానీకం ఆలోచించుకోవాలి. తన వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడు ఈయన ఏమంటున్నారో చూడండి 'వరి పండించకండి, తినకండి, చక్కెర వ్యాధి వస్తుంది' అని. వరి తింటే డయాబెటిస్ రాదు, వచ్చాక తినకూడదు అని శాస్త్రజ్ఞులు చెప్తారు. ఈ విజనరీ అపరిచితుడి లాగా పోలవరం కాఫర్ డ్యామ్ కూలిపోయినా పట్టించుకోకుండా, బనకచర్ల–నల్లమల సాగర్ గురించి మాట్లాడుతున్నారు. అవి అలవి కాని ప్రాజెక్టులు. వాటికి ఏ అనుమతులూ లభించవు. ఇదీ ఆంధ్రా వ్యవసాయ రంగం వ్యథ! రాజధాని అంశం: 2009 తెలంగాణ రాష్ట్ర ప్రకటన తర్వాత ఆంధ్రాకు రాజధాని ఏదీ అంటూ చాలా చర్చలు జరిగాయి. ఉమ్మడి రాజధాని అంశం, హైదరాబాద్ నగరాన్ని కేం ద్ర పాలిత ప్రాంతం చేసి, తెలంగాణ నుండి వే రు చేయడం మొదలైన మోసపూరిత ప్రతిపాదనలు చాలానే చేశారు ఆంధ్రా రాజకీయ నాయకులు. జేసీ దివాకర్ రెడ్డి తన అతి తెలివితో 'రాయల తెలంగాణ' ప్రతిపాదన తీసుకొచ్చాడు. అంటే తెలంగాణతో రాయలసీమ 4 జిల్లాలు కలిపి, ఆంధ్రాను విడి చేయమని! ఎం దుకంటే 1937లోనే ఆంధ్ర, రాయలసీమ మ ద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు పెట్టిన 'శ్రీబాగ్ ఒడంబడిక'ను ఆంధ్రా నాయకులు కొంచెం కూడా పట్టించుకోలేదు, అమలు చేయలేదు. వెనుకబడిన రాయలసీమ జిల్లాలు వర్షా భావంతో కరవు జిల్లాలుగా కూడా అల్లాడాయి. కానీ తమ ఆంధ్రా ప్రాంతాన్నే పట్టించుకోని రాజకీయ నాయకులు సీమ కష్టాల్ని కూడా పట్టించుకోలేదు. కానీ రాయల తెలంగాణ అంటే మా లాంటి వాళ్ల గుండెల్లో రాయి పడింది. ఎందుకంటే 27 1/2 ఏండ్లు ముఖ్యమంత్రులుగా ఉన్న సీమ నాయకులు నీలం సంజీవ రెడ్డి నుండి కిరణ్ కుమార్ దాకా తెలంగాణ సంపదను దోచుకున్నారే కాని ఒక్కనాడు ఈ ప్రాంతానికి ఏ న్యాయం చేయలేదు. మరి వారు తెలంగాణతో కలవడమంటే, 'దుంగ వదలి, మొద్దు ఎత్తుకున్నట్టే!' తెలంగాణ అమాయకపు ఆడ పిల్ల ఆంధ్ర మొగుడికి విడాకులిచ్చి, సీమ ఆడబడుచు సంసారం సాకినట్టే' ఉంటుందని భయపడిపోయాం! ఇక మద్రాసుని అడిగినట్టే హైదరాబాద్ నగరాన్ని కూడా తమ హక్కు లాగా శాశ్వత ఉమ్మడి రాజధాని కావాలని బెదిరింపులు మొదలుపెట్టారు ఆంధ్ర రాజకీయ నాయకులు. అసలు పదేండ్లు కూడా అన్యాయం అనిపించింది మాకు. అయిదేండ్లలో కాస్త ప్రభుత్వ స్థలం ఎక్కువగా ఉన్న చోట గట్టి నేలలో రాయలసీమ, ఆంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు అనువుగా ప్రభుత్వ భవనాలు నిర్మించి ఉంటే ఈ 12 సంవత్సరాల్లో అది పెరిగి చాలా అనుకూలంగా ఉండేది. నిష్పాక్షికంగా చూస్తే ముఠా నాయకుడి లాగానే ప్రవర్తించినా, పెద్ద మేధావి కాకపోయినా, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆచరణాత్మక పథకాలు పెట్టి వాటిని పూర్తి చేశాడు. రాజధాని ఉండేది.దీని గురించి ఆ రాష్ట్ర ప్రజానీకం ఆలోచించుకోవాలి. తన వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడు ఈయన ఏమంటున్నారో చూడండి 'వరి పండించకండి, తినకండి, చక్కెర వ్యాధి వస్తుంది' అని. వరి తింటే డయాబెటిస్ రాదు, వచ్చాక తినకూడదు అని శాస్త్రజ్ఞులు చెప్తారు. ఈ విజనరీ అపరిచితుడి లాగా పోలవరం కాఫర్ డ్యామ్ కూలిపోయినా పట్టించుకోకుండా, బనకచర్ల–నల్లమల సాగర్ గురించి మాట్లాడుతున్నారు. అవి అలవి కాని ప్రాజెక్టులు. వాటికి ఏ అనుమతులూ లభించవు.ఈ రకంగా అటు అమరావతి పేరుతో పంట భూములు వేల ఎకరాల్లో నాశనం చేసి, ఇటు పోలవరం ప్రాజెక్టు పూర్తి చర్చలు జరిగాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com